


2లో


మందుబాబులకు అడ్డగా

## సిపిఎం కార్యాలయం

పట్ట పగలు బీర్ బాటిల్స్‌తో మందుబాబులు

నిర్మానుష్య ప్రాంతం కావడంతో తిష్ట

కమ్యూనిస్టు విలువలకు పాతర..?




వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

శుక్రవారం 27, మార్చి 2026 | 16 పేజీలు




# ధర్మనిరతికి నిలువుటద్దం శ్రీరాముడు

- సత్య స్వరూపుడుగా ప్రసిద్ధిగాంచిన శ్రీరామచంద్రుడు
- త్రేతా యుగంలో జన్మించిన శ్రీరాముడు
- రావణుని సంహరించి అయోధ్యలో పట్టాభిషిక్తుడైన రాముడు
- సమిష్టి ప్రయోజనాలకు ప్రాధాన్యత
- శ్రీరామనవమి వేడుకలకు ఆలయాలు ముస్తాబు

2లో



ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త : శ్రీరామనవమి వేడుకలకు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఆలయాలు ముస్తాబయ్యా యి. అత్యంత ఘనంగా భక్తిశ్రద్ధలతో సీతారాముల కళ్యాణాన్ని నిర్వహించేం దుకు ఆలయాల కమిటీ సభ్యులు ఏర్పాట్లు పూర్తి గావించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన ఏర్పాట్లు చేశారు. సీతారా ముల కళ్యాణం సందర్భంగా పలువురు దంపతులు పీటలపై కూర్చోనున్నారు. వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ కళ్యాణం జరగనుంది. భక్తులు కన్నుల విందుగా తిలకించేందుకు సిద్ధమవుతున్నారు. శ్రీ కోదండ రామస్వామి, ఆంజనేయస్వామి తదితర దేవాలయాలలో శ్రీరామనవమి వేడుకలు అంబరాన్ని అంటే ఎలా నిర్వహించేందుకు నిర్వాహకులు సర్వం సిద్ధం చేశారు.

## పలిమెల చేయూతలో అక్రమాల జాతర..

- అర్హుల కళ్ళలో కన్నీరు..
- అనర్హుల జేబుల్లోకి సర్కారు సొమ్ము..!
- ప్రభుత్వ ఆదాయానికి భారీ గండి..
- అర్హుల ఆవేదన.. అంతులేని నిరీక్షణ..
- అధికారుల మోనం..!
- క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టేనా..





12లో

పలిమెల, ప్రభాతవార్త, ప్రభుత్వం పేదరిక నిర్మూలన కోసం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన చేయూత పెన్షన్ల పథకం పలిమెల మండలంలో లక్ష్యం తప్పుతోంది. క్షేత్రస్థాయిలో సాగుతున్న బోగస్ పెన్షన్ల దందా అసలైన అర్హుల నోటికాడ కూడును లాగేస్తోంది. ఒకవైపు అనర్హులు అడ్డదారిలో పెన్షన్లు పొందుతుంటే, మరోవైపు అన్ని అర్హతలు ఉండి కూడా గత పదేళ్ళుగా పెన్షన్ రాక పేదలు కార్యాలయాల చుట్టూ కాళ్లరిగేలా తిరుగుతున్నారు.

## కొట్టేసుకున్నారు..!

- జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో పరస్పరం కొట్టుకున్న అధికారి, కాంట్రాక్టర్
- పేఅకౌంట్ ఆఫీసర్‌పై భూపాలపల్లి పీఎస్‌లో ఫిర్యాధుచేసిన కాంట్రాక్టర్
- జిల్లాలో చర్చనీయం అవుతున్న అధికారి, కాంట్రాక్టర్ వ్యవహారం

2లో



జయశంకర్ భూపాలపల్లి, ప్రభాతవార్త, మార్చి 26: జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఓ ఉన్నతాధికారి, కాంట్రాక్టర్ కార్యాలయం వేదికగా పరస్పరం దాడులకు దిగడం చర్చనీయంగా మారింది. సమీకృత కలెక్టరేట్ సమూదాయంలోని అసిస్టెంట్ పే అండ్ అకౌంట్ కార్యాలయంలో బిల్లుల చెల్లింపులో తలెత్తిన వివాదం వ్యక్తిగత దూషణాలకు దారి తీసి ఒకరిపై ఒకరు దాడిచేసుకొని పోలీస్‌స్టేషన్ వరకు వెళ్లిన వ్యవహారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఆర్థిక సంవత్సరం చివరి నెల కావడంతో పనులు చేసిన కాంట్రాక్టర్‌లు బిల్లుల కోసం నిధులు విడుదలైతే బిల్లుల చెల్లింపులో సంబంధిత అధికారులు పూర్తి బీజీగా ఉన్నారు.

# ధర్మనిరతికి నిలువుటద్దం శ్రీరాముడు

### సత్య స్వరూపుడుగా ప్రసిద్ధిగాంచిన శ్రీరామచంద్రుడు
### త్రేతా యుగంలో జన్మించిన శ్రీరాముడు
### రావణుని సంహరించి అయోధ్యలో పట్టాభిషిక్తుడైన రాముడు
### సమిష్టి ప్రయోజనాలకు ప్రాధాన్యత
### శ్రీరామనవమి వేడుకలకు ఆలయాలు ముస్తాబు

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త :**
శ్రీరామనవమి వేడుకలకు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఆలయాలు ముస్తాబయ్యాయి. అత్యంత ఘనంగా భక్తిశ్రద్ధలతో సీతారాముల కళ్యాణాన్ని నిర్వహించేందుకు ఆలయాల కమిటీ సభ్యులు ఏర్పాట్లు పూర్తి గావించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన ఏర్పాట్లు చేశారు. సీతారా ముల కళ్యాణం సందర్భంగా పలువురు దంపతులు పీటలపై కూర్చోనున్నారు. వేద పండితుల మంత్రోచ్ఛారణల నడుమ కళ్యాణం జరగనుంది. భక్తులు కన్నుల విందుగా తిలకించేందుకు సిద్ధమవుతున్నారు. శ్రీ కోదండ రామస్వామి, ఆంజనేయస్వామి తదితర దేవాలయాలలో శ్రీరామనవమి వేడుకలు అంబరాన్ని అంటే ఎలా నిర్వహించేందుకు నిర్వాహకులు సర్వం సిద్ధం చేశారు. హరే రామ నామ సంకీర్తనతో ఆలయాలు మారుమోగుతాయి. జిల్లాలలోని ప్రధాన ఆలయాలు సైతం శ్రీరామనవమి వేడుకలకు ముస్తాబయ్యాయి. విద్యుత్ దీపాలతో ఆలయాలను ఆకర్షనీయంగా అలంకరించారు. శ్రీరామచంద్రుడు వసంత ఋతువులు చైత్ర శుద్ధ నవమి రోజు జన్మించాడు. కర్కాటక లగ్నంలో అభిజిత్ ముహూర్తంలో మధ్యాహ్నం 12 గంటల సమయంలో కౌసల్య శ్రీరాముడికి జన్మనిచ్చింది. శ్రీరాముడు త్రేతాయుగంలో జన్మించాడు. 14 సంవత్సరాలు అరణ్యవాసం చేసిన అనంతరం రావణ సంహారం అనంతరం శ్రీరాముడు సీతా సమేతంగా అయోధ్యలో పట్టాభిషిక్తుడైనాడు. ఇదంతా చైత్రమాసం శుద్ధ నవమి రోజు జరిగిందని ప్రజల విశ్వాసం. శ్రీ సీతారాముల కళ్యాణం కూడా అదే రోజు జరిగింది. వాల్మీకి రాసిన రామాయణం ప్రకారం అయోధ్యకు రాజైన దశరథుడికి ముగ్గురు భార్యలు. కౌసల్య, సుమిత్ర, కైకేయి. సంతానం లేకపోవడంతో రాజ్యానికి వారసులు ఉండరని దశరథుడు భావించాడు. ఈ నేపథ్యంలో వశిష్ట మహాముని దశరథ రాజుకు పుత్ర కామేష్టి యాగం చేయమని సలహా ఇచ్చాడు. రుశ్యశృంగ మహామునికి యజ్ఞాన్ని చేయమని బాధ్యతలను అప్పగించాడు. వెంటనే దశరథుడు యజ్ఞ యాగాలు చేయించా రు. యజ్ఞానికి తృప్తి చెందిన అగ్నిదేవుడు పాయసంతో నిండిన ఒక పాత్రను దశరథుడికి ఇచ్చాడు. సదరు పాయసం భార్యలకు ఇవ్వమన్నాడు. దశరథుడు అందులో సగభాగం మొదటి భార్య కౌసల్యకు రెండో సగభాగం చిన్న భార్య అయిన కైకేయి కి ఇచ్చాడు. వారిద్దరూ వారి వాటాల్లో సగం మిగిల్చి రెండో భార్య అయిన సుమిత్రకు ఇచ్చారు. కొద్ది కాలానికి వారు గర్భం దాల్చారు. నవమి రోజు మధ్యాహ్నం కౌసల్యకు రాముడు జన్మించాడు. కైకేయికి భరతుడు సుమిత్రకు లక్ష్మణ, శత్రుఘ్నలు జన్మించారు. శ్రీరాముడు ధర్మ సంస్థాపనార్థం అవతరించిన శ్రీ మహావిష్ణువు ఏడవ అవతారం. రావణుని అంతమొందించేందుకు అవతరించాడు. జ్యోతి శాస్త్రం పరిశోధనల ప్రకారం శ్రీరాముడు క్రీస్తుపూర్వం శాలివాహన శకం 5114 సంవత్సరం జనవరి 10వ తేదీన జన్మించి ఉండవచ్చని భావిస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలోని భద్రాచలంలో సీతారాముల కళ్యాణం ఉత్సవాన్ని అత్యంత వైభవోపేతంగా జరుపుతారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి కళ్యాణాన్ని తిలకిస్తారు. ప్రభుత్వం తరఫున పట్టు వస్త్రాలను వారికి కళ్యాణం సందర్భంగా సమర్పిస్తారు. భద్రాచలం శ్రీ కోదండ రామస్వామి ఆలయాన్ని విద్యుత్ దీపాల కాంతులతో అలంకరిస్తారు. రామాయణాన్ని పారాయణం చేస్తారు. శ్రీరాముడితో పాటు సీతాదేవిని, లక్ష్మణుడు, ఆంజనేయ స్వామిని కూడా ఆరాధిస్తారు. శ్రీరామనవమి వేసవికాలంలో వస్తుంది. వేసవికాలంలో సూర్యుడు ఉత్తరార్థ గోళానికి చేరువగా వస్తాడు. సూర్యుడు రాముడు జన్మించిన సూర్యవంశానికి ఆరాధ్యుడుగా చెబుతారు. శ్రీరాముడు మాటమీద నిలబడే వ్యక్తిగా ప్రసిద్ధిగాంచాడు. తండ్రి, పినతల్లి కైకేయికి ఇచ్చిన మాట కోసం 14 సంవత్సరాలు వనవాసం చేశాడు. ఈ నేపథ్యంలోనే రాముడిని రఘు రాముడని, రఘునాథుడని, రఘుపతి, రాఘవేంద్రుడని తదితర పేర్లతో పిలుస్తారు. ముఖ్యంగా రామాయణం రామనవమిలలో సూర్యుని ఆరాధనకు ఎంతో ప్రాముఖ్యత ఉంది. రవి అంటే సూర్యుడు. అత్యున్నత విలువలను పాటించి తనను తాను దైవంగా మలుచుకున్నాడు శ్రీరామచంద్రుడు.

శ్రీరామచంద్రుని అస్తిత్వానికి మూలాధారం ధర్మం. సంఘర్షణ ఏర్పడిన ప్రతిసారి వ్యక్తిగత ప్రయోజనం కంటే సమిష్టి ప్రయోజనానికి ప్రాధాన్యత ఇచ్చి తన గమనాన్ని దైవత్వం వైపు నడిపించాడు శ్రీరాముడు. తన సౌఖ్యం కంటే ప్రజాభిప్రాయానికి విలువనిచ్చి ప్రాణసంమా నురాలైన సీతను పరిత్యధించి రాజ ధర్మాన్ని నిలబెట్టాడు. సమాజంలో ధర్మాన్ని కాపాడి శాంతిని నెలకొల్పటానికి తాటక నుంచి రావణుని వరకు లోకకంఠకులను సంహరించి వీర ధర్మాన్ని రక్షించాడు. అరణ్యవాసంలో భరతునికి చేసిన ఉపదేశంలో రాజ్యాభివృద్ధికి తోడ్పడే ఆర్థిక సూత్రాలని గమనిస్తే రాముని పరిపాలన సామర్థ్యం ఆర్థిక వనరుల నిర్వహణ అర్థం అవుతుంది. పరిపాలకులు ఎలా ఉండాలో రాముడు భరతుడికి వివరించాడు. ధర్మ విరుద్ధమైన సంపద వినాశనానికి దారితీస్తుందని రావణాసురుని సంపద నిరూపించింది. కామాన్ని ధర్మబద్ధంగా ఎలా అనుభవించాలో రాముడి ఆదర్శ జీవితం అందరికీ నేర్పిస్తుంది. సీతా దేవికే అంకితమై ఏకపత్నివ్రతాన్ని పాటించాడు. ధర్మం కోసం ఎంతటి త్యాగానికైనా సిద్ధపడటం, రామరాజ్యం అంటే ఎలా ఉండాలో వివరించిన ఆదర్శవంతుడు శ్రీరాముడు. అందరికీ ఆదర్శం శ్రీరామచంద్రుడి జీవితం.

## మందుబాబులకు అడ్డగా
# సిపిఎం కార్యాలయం

### పట్ట పగలు బీర్ బాటిల్స్‌తో మందుబాబులు
### నిర్మానుష్య ప్రాంతం కావడంతో తిష్ట
### కమ్యూనిస్టు విలువలకు పాతర..?

**వరంగల్ సిటి మార్చి26 ప్రభాతవార్త :** పేదల ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేసినా రామ సురేందర్ కార్యాలయం నాడు విరాజిల్లింది.నేడు రామ సురేందర్ కార్యాలయాన్ని ఎవరు పట్టించుకోక పోవడంతో వెలిసిపోతుందని పలువురు ఆరోపిస్తున్నారు. నాడు ఎందరికో రామ్ సురేందర్ వారసులకు వేదిక గా నిలిచిన కార్యాలయం నేడు మందుబాబులకు అడ్డగా మారిందని అంటున్నారు. నిర్మానుష్య ప్రాంతం కావడం తో సిపిఎం కార్యాలయాన్ని మందుబాబులు తమకు అనుకూలంగా మార్చుకుంటున్నారని అంటున్నారు.పట్ట పగలు బీర్ బాటిల్స్ తో దర్జాగా తిష్ట వేసి విచ్చలవిడిగా సేవిస్తున్నారు.మందు ఒక వ్యసనం అని సమాజాన్ని మేల్కొలిపిన పార్టీ.అలాంటి విలువలు నేర్పిన కార్యాలయం చుట్టూ నేడు ముందు బాటిల్స్ దర్శనం ఇస్తున్నాయి వాపోతున్నారు.రాత్రి పగలు అంటూ తేడా లేకుండా తాగుబోతులు కార్యాలయాన్ని చాటు మార్గంగా చేసుకొని మధ్యం ప్రీయులు గంటలు తరబడి ఉంటున్నారు.రాత్రి వేళ ఆ సాంఘిక కార్యక్రమాలకు మార్చారని గుసగుసలు వినిపిస్తున్నాయి.అంతేకాకుండా ఆ ప్రాంతంలో మధ్యం బాటిల్స్ తో ఎక్కువ యూత్ కనిపించడం తో చూసిన ప్రతి ఒక్కరు విస్మయం చెందుతున్నారు.అక్కడ ఏలాంటి నివాస గృహాలు లేకపోవడం ఏలాంటి వణుకు జెనుకు లేకుండా తిరుగుతున్నారని చెపుతున్నారు.దానితో మందు బాబులు అదే అదునుగా భావించి ఏలాంటి భయభ్రాంతులు లేకుండా కార్యాలయంలో మధ్యం సేవించాడానికి సులభమైన ప్రాంతం గా మార్చుకున్నారని పలువురు వెల్లడిస్తున్నారు.దీనితో యువత సమాజ విలువలను మరిచి చెడు దారిలో వెళుతున్నారని నగర ప్రజలు భావిస్తున్నారు.తల్లి తండ్రుల విలువలు మంట కలిపి పట్ట పగలు తాగుడుకు బానిసలు కావడం సిగ్గు చేటని అంటున్నారు.కమ్యూనిస్టు సిద్ధాంతాలతో కూడిన వ్యవస్థ నిర్మాణం చేసే కార్యాలయాన్ని తాగుబోతులు చేస్తున్న తీరు పై నగర ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు.కాగా ఇప్పుడున్న పరిస్థితుల్లో కమ్యూనిస్టు సిద్ధాంతాలు ఒట్టపట్టని స్థితి లో యూత్ ఉన్నారనే భావన కలుగుతుందని మేధావి వర్గం వ్యక్త పరుస్తున్నారు. దానితో సమాజంలో కమ్యూనిస్టుల పై ఉన్న ఆలోచనల రిత్యా, కమ్యూనిస్టు విలువలను పాతరేస్తున్నారా..? లేక మా జీవనశైలి కి ఏలాంటి వాటితో సంబంధం లేదనే విషయాన్ని వ్యక్త పరుస్తున్నారా..?అనే అనుమానం లేక పోలేదని పలువురు వినిపిస్తున్న వాదన.ఏది ఏమైనా ఒకప్పటి కమ్యూనిస్టు సిద్ధాంతాలు ఇప్పుడు లేవని అందుకే యువత ఆసక్తిగాని విలువలు కాని చూపలేకపోతున్నారని పలువురు మేధావులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# కాంగ్రెస్ పార్టీలోకి భారీ చేరికలు..

### ఎమ్మెల్యే నాగరాజు ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్‌పార్టీ లోకి చేరిన దువ్వ శ్రీకాంత్ నవీన్ లను కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించిన మంత్రి,అడ్లూరి.లక్ష్మణణ

ప్రభాతవార్త, కాజీపేట్, మండల్ కాజీపేట్ మండల్ మడికొండ ప్రాంతానికి చెందిన మెట్టుగుట్ట మాజి చైర్మన్ దువ్వ నవీన్,మాజి దర్గా సొసైటీ డైరెక్టర్ దువ్వ. శ్రీకాంత్ వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి,కే.ఆర్. నాగరాజు ఆధ్వర్యంలో గురువారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని మంత్రి నివాస కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ శాఖల మంత్రి,అడ్లూరు.లక్ష్మణ్ వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ,ప్రజా సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి పనిచేస్తోందని, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజల్లో విశ్వాసాన్ని పెంచుతున్నాయని తెలిపారు.ఈ నేపథ్యంలో మరింత మంది నాయకులు,కార్యకర్తలు స్వచ్ఛందంగా కాంగ్రెస్ పార్టీ వైపు ఆకర్షితులవుతున్నారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో చొప్పదండి ఎమ్మెల్యే, మేడిపల్లి.సత్యం,కాంగ్రెస్ సీనియర్ నాయకులు,కొత్త.కృష్ణారెడ్డి, కర్ర.హరీష్ రెడ్డి, జన్నపురెడ్డి.రుగ్వేదరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# కోట్టేసుకున్నారు..!

### జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో పరస్పరం కొట్టుకున్న అధికారి, కాంట్రాక్టర్
### పేఅకౌంట్ ఆఫీసర్‌పై భూపాలపల్లి పీఎస్‌లో ఫిర్యాధుచేసిన కాంట్రాక్టర్
### జిల్లాలో చర్చనీయం అవుతున్న అధికారి, కాంట్రాక్టర్ వ్యవహారం

**జయశంకర్ భూపాలపల్లి, ప్రభాతవార్త, మార్చి 26ః** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఓ ఉన్నతాధికారి, కాంట్రాక్టర్ కార్యాలయం వేదికగా పరస్పరం దాడులకు దిగడం చర్చనీయంగా మారింది. సమీకృత కలెక్టరేట్ సమూదాయంలోని అసిస్టెంట్ పే అండ్ అకౌంట్ కార్యాలయంలో బిల్లుల చెల్లింపులో తలెత్తిన వివాదం వ్యక్తిగత దూషణాలకు దారి తీసి ఒకరిపై ఒకరు దాడిచేసుకొని పోలీస్‌స్టేషన్ వరకు వెళ్లిన వ్యవహారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఆర్థిక సంవత్సరం చివరి నెల కావడంతో పనులు చేసిన కాంట్రాక్టర్‌లు బిల్లుల కోసం నిధులు విడుదలైతే బిల్లుల చెల్లింపులో సంబంధిత అధికారులు పూర్తి బీజీగా ఉన్నారు. ఇదే సందర్భాంలో జిల్లా అసిస్టెంట్ పే అండ్ అకౌంట్ కార్యాలయం పరిధిలోని పనులు పూర్తి అయిన పనులకు బిల్లుల చెల్లింపుకోసం ప్రభుత్వం బుధవారం రూ. 1.90 కోట్లకు ఎల్ఓసీ(లేటర్ ఆఫ్ క్రెడిట్) జారీ చేసింది. గతంలో ఎల్ఓసీ లేకున్న రూ. 50లక్షల బిల్లులు చేయాలని ప్రభుత్వం సూచించడంతో అధికారులు బిల్లులు చేయడం జరిగింది. బుధవారం విడుదలైన నిధుల్లో రూ.50లక్షలు ముందస్తుగా చేసిన బిల్లులకు చెల్లింపు అయ్యాయి. దీంతో రూ. 1.40 కోట్లు మాత్రమే అసిస్టెంట్ పే అండ్ అకౌంట్ ఖాతాల్లో మిగిలిపోయాయి. మిగిలిన రూ. 1.40కోట్లను 13 వర్కులకు చెల్లించేందుకు అధికారులు బిల్లులు రెడీ చేయడం జరిగింది. జిల్లాలోని గోరికొత్తపల్లి మండలంకు చెందిన కాంట్రాక్టర్ కాంగ్రెస్ నేత వీరేందర్ తన పనులకు సంబంధించిన రూ. 23లక్షల బిల్లులు చెల్లించాలని అసిస్టెంట్ పే అండ్ అకౌంట్ అధికారి ఫణి భూషణ్‌తో మాట్లాడటం జరిగింది. వీరేందర్ సూచించిన పనులకు బిల్లులు చెల్లించేందుకు నిధులులేవని పీఏవో ఫణి భూషణ్ చెప్పడంతో ఇద్దరి మధ్య కాసేపు వాదనలు జరిగాయి. వాదనలు హద్దుదాటి ఇరువురు ఒకరిపై ఒకరు వ్యక్తిగత దూషణాలకు దిగడంతో పాటు దాడిచేసుకునే పరిస్థితి తలెత్తింది. టేబుల్‌పై ఉన్న వస్తువులను ఒకరిపై ఒకరు విసిరేసుకుని దాడి చేసుకున్నారు. కార్యాలయ సిబ్బంది నచ్చజెప్పి వీరేందర్‌ను పంపించడంతో గొడవ సద్దుమణిగింది. అనంతరం భూపాలపల్లి పోలీస్‌స్టేషన్‌లో కాంగ్రెస్ నేత వీరేందర్ తనపై అసిస్టెంట్ పే అండ్ అకౌంట్ అధికారి ఫణి భూషణ్‌పై ఫిర్యాధు చేయడంతో పోలీసులు కేసు నమోదుచేసి విచారణ చేస్తున్నారు.

### గతంలో పీఏఓపై కలెక్టర్‌కు ఫిర్యాధుచేసిన కాంట్రాక్టర్

అసిస్టెంట్ పే అండ్ అకౌంట్ అధికారి ఫణిభూషణ్, కాంగ్రెస్ నేత కాంట్రాక్టర్ వీరేందర్ మధ్య గోడవ ఎప్పటినుంచో ఉన్నట్లు సమాచారం. బిల్లుల చెల్లింపు వ్యవహారంలో ఇద్దరి మధ్య చాలా కాలంగా వివాదం ఉన్నట్లు తెలిసింది. సంబంధిత అధికారిపై సదరు కాంట్రాక్టర్ కలెక్టర్ రాహుల్‌శర్మకు మూడు నెలల క్రితం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు సమక్షంలో ఫిర్యాధు చేసినట్లు సమాచారం. ఫిర్యాధు చేసే సమయంలో కార్యాలయ సిబ్బంది కొంత మంది ఉన్న సమాచారం. ఫిర్యాధుల వరకు వెళ్లిన వివాదం పరస్పరం దాడులు చేసుకునేంత వరకు వెళ్లడం చర్చనీయంగా మారింది.

### విడుదలైన నిధులు... చెల్లించిన బిల్లులు

బిల్లుల కోసం ఒకరిపై ఒకరు దాడులు చేసుకున్న కాంగ్రెస్ నేత వీరేందర్, అసిస్టెంట్ పే అండ్ అకౌంట్ అధికారి ఫణి భూషణ్‌కు చావుకబురు చల్లగా అందింది. ముందుగా విడుదలైన రూ. 1.90 కోట్లల్లో రూ. 50లక్షలు పాత బిల్లులకు కట్ కాగా మిగిలిన రూ. 1.40కోట్ల నిధుల్లో బిల్లుల చెల్లింపులకు సంబంధించి జరిగిన గోడవ చల్లరక ముందే మరో రూ. 50లక్షలను ప్రభుత్వం బుధవారం సాయంత్రం కల్లా విడుదల చేసింది. దీంతో సదరు కాంట్రాక్టర్‌కు సంబంధించిన బిల్లులను అధికారులు చెల్లించారు.



కాంట్రాక్టర్ తీసిన వీడియోలో రికార్డు పీఏఓ ఫణిభూషణ్ దాడిచేస్తున్నట్లు నమోదైన దృష్యం




సమీకృత కలెక్టరేట్ సమూదాయంలోని అసిస్టెంట్ పే అండ్ అకౌంట్ కార్యాలయం

# గురుకుల పాఠశాలకు ఎంపికైన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు

**నల్లబెల్లి, మార్చ్ 26, ప్రభాతవార్త**

ఇటీవల జరిగిన గురుకుల పాఠశాల అర్హత పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ప్రభుత్వ పాఠశాలలకు చెందిన విద్యార్థులు అర్హత సాధించారు. నల్లబెల్లి మండల కేంద్రానికి చెందిన ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న ఆరుగురు నాలుగో తరగతి విద్యార్థులు గురుకుల కామన్ ఎంట్రన్స్ పరీక్షల్లో హాజరై అర్హత సాధించారు. మనస్విత్, గౌతమ్, నంద, లాస్య, అఖిరనందన్, వరుణ్, అభిజ్ఞలు అర్హత సాధించగా వారిని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రవీందర్ ఉపాధ్యాయులు శోభారాణి రాంబాబు బద్రీనాథ్ గోవర్ధన్ మౌనిక రవికుమారులు వారిని అభినందించారు.

**-బోలోనిపల్లిలో...**



మండలంలోని అర్షనపల్లి గ్రామ శివారు బోలోనిపల్లె గ్రామానికి చెందిన ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులు 8మంది ఇటీవల జరిగిన ప్రభుత్వ గురుకుల పాఠశాల ప్రవేశ పరీక్షల్లో పాల్గొని అత్యున్నత ప్రతిభ కనపరిచి అర్హత సాధించారు. హన్విక, హరి చందన, అనుశ్రీ, చిట్టి, జ్వాలాముఖి, తిరుమల, చిరునిధి, జస్వంతు, అను ఎనిమిది మంది అర్హత సాధించగా వారిని స్థానిక సర్పంచ్ సిద్ద సంతోష్, ఉప సర్పంచ్ బోళ్ల సర్వేశం, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వి శారద. అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ప్రవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు అన్ని వసతులతో అనుభవం అంకితభావం అర్హత గల ఉపాధ్యాయులచే నిర్వహించబడుతున్నాయని ఏ ట్యూషన్‌కు వెళ్లకుండా ఏ కోచింగ్ సెంటర్‌కు వెళ్లకుండా నాలుగవ తరగతి విద్యార్థులు గురుకుల అర్హత పరీక్షకు హాజరై ఉత్తీర్ణత సాధించడమే నిదర్శనమని వారు పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవడం మన అందరి బాధ్యత అని ప్రధానోపాధ్యాయులు లడె. రవీందర్, వి. శారదలు పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శేఖర్, అనుష, అనిత, మంజుల, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## తహశీల్దార్‌ను కలిసిన పిఆర్‌టియు సంఘ బాధ్యులు



**దుగ్గొండి, మార్చి 26, ప్రభాతవార్త**

దుగ్గొండి తహశీల్దార్‌గా బాధ్యతలు తీసుకున్న ముస్కు సమ్మక్కను గురువారం పిఆర్‌టియు మండల శాఖ అధ్యక్షుడు పొగాకు అచ్చయ్య మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం శాలువాతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో దుగ్గొండి హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు ఎలుగొండ రామాస్వామి, ప్రధాన కార్యదర్శి వాంకుడోతు వీరన్న, ఉపాధ్యాయులు కిరణ్, సుశీల, రజిని, సంధ్యారాణి, రఘుపతి, సాంబయ్య, రవి పాల్గొన్నారు.

# ఉపాధి హామి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**దుగ్గొండి, మార్చి 26, ప్రభాతవార్త**



జాతీయ ఉపాధి హామీ పథకంను గ్రామీణ ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఇంచార్జీ డిఆర్‌డిఓ జడ్పీసీఓ రాంరెడ్డి అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో 17వ విడత సామాజిక తనిఖీ ప్రజావేదిక గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024-2025 34 గ్రామాల్లో ఉపాధి హామీ పథకంలో 8కోట్ల 49లక్షలు ఖర్చుయిందన్నారు. కూలీలు 5కోట్ల 85లక్షలు పని చేశారన్నారు. మెటర్ వర్కర్‌కు 2కోట్ల 64లక్షలు పనులు చేశారన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలు దూరప్రాంతాలకు వెళ్లి ఇబ్బందులు పడకుండా దగ్గరలో ఉన్న ఉపాధి హామీ పథకంలో కూలీలుగా పనులు చేయాలన్నారు. ఈ వేసవిలో ఉపాధి హామీ పథకంలో జాబ్‌కార్డు ఉన్న ప్రతి ఒక్కరు కూలీలుగా పనులు చేయాలన్నారు. రైతులు వ్యవసాయంలో పారమ్ పంప్స్ ఇంకుడు గుంతలు మొక్కలను పెంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ లెక్కల అరుంధతి, జిల్లా విజిలెన్స్ అధికారి అలువేలు, ఎంపిఓ శ్రీధర్‌రాజ్, మాధవి, సుధాకర్, సురేష్, ఏపిఓ శ్రీనివాస్, ఆర్‌పి రాజు, టీఏలు సమ్మయ్య, రాజు, భద్రునాయక్, పంచాయితీ కార్యదర్శులు వైనాల రాజు, కొండల్‌రెడ్డి, నూనె వేణుప్రసాద్, ఎస్కె యాస్మిన్, వాణి, శశిధర్, యాదలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## పశు సంపదను రక్షించుకోవాలి



**దుగ్గొండి, మార్చి 26, ప్రభాతవార్త**

పశువు సంపదను కాపాడుకోవాలని సర్పంచ్ మోడెం శ్రీలత మల్లేష్ అన్నారు. తిమ్మంపేట గ్రామంలో గురువారం పశువులకు గాలికుంటూ వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా 143 పశువులకు వైద్య పరీక్షలు పశువైద్యాధికారి బాలాజీ చేసి మందులు రైతులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశువులకు వ్యాధులు రాకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. రైతులు పశువులకు గడ్డి పెంచుకోవాలన్నారు. పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పావని, గోపాలమిత్ర ప్రసాద్, రైతులు పాల్గొన్నారు.

# వయోవృద్ధులు ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయకూడదు

**చెన్నారావుపేట, మార్చి 26, ప్రభాతవార్త**



వయసు పైబడిన వారంతా ఎప్పటికైనా తమ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయకూడదని వైద్యాధికారిని డాక్టర్ సరోజ అన్నారు. చెన్నారావుపేట మండల వయోవృద్ధుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గురువారం చెన్నారావుపేట శివాలయ ప్రాంగణంలో వృద్ధులకు మహిళలకు ప్రభుత్వ వైద్యురాలు డాక్టర్ పి. సరోజ ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారిణి మాట్లాడుతూ వృద్ధులు ఆరోగ్యం పట్ల జాగ్రత్తతో మెలగాలని, ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. అలాగే మండలంలోని ప్రైమరీ హెల్త్ సెంటర్లలో సీనియర్ సిటిజన్స్ ఆధ్వర్యంలో ప్రతినెల వైద్య పరీక్షలు చేయుటకు సిబ్బంది అందుబాటులో ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు ఈగ సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి ములుక సాంబయ్య కవి, మాజీ జెడ్పిటిసి జున్నోతుల రామ్ రెడ్డి, వరంగంటి మల్లయ్య, కుమారస్వామిలతో పాటు వైద్య బృందం సి. హెచ్. ఓ. భద్రయ్య, హెచ్. ఇ. వసంత, రామెల్, నామని సురేందర్, సార్యా, పుష్పలత తదితరులు పాల్గొన్నారు.

## అతివేగం ప్రమాదకరం

**చెన్నారావుపేట, మార్చి 26, ప్రభాతవార్త**



వాహనాలు అతి వేగవంతంగా నడపడం వల్ల ప్రమాదం పొంచి ఉంటుందని నెక్కొండ సిఐ శ్రీనివాస్ అన్నారు. చెన్నారావుపేట మండలం ఖాదర్‌పేట గ్రామ శివారులో గురువారం ప్రమాదకరంగా ఉన్న మూలమలుపు వద్ద తరచూ ప్రమాదాలు జరుగుతుండడంతో గుర్తించిన పోలీసులు. ముందు ముందు ఎలాంటి ప్రమాదాలు జరగకుండా సూచిక బోర్డు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ రోజురోజుకు రోడ్డు ప్రమాదాలు పెరుగుతున్నాయన్నారు. ముఖ్యంగా మద్యం సేవించడం అతివేగంగా వెళ్లడం ఎంతో ప్రమాదం అన్నారు. నిదానంగా వెళ్లి విలువైన ప్రాణాలు కాపాడుకోవాలన్నారు అలాగే ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రాజేష్ రెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కారు ద్విచక్రవాహనం డీ వ్యక్తి మృతి



**దుగ్గొండి, మార్చి 26, ప్రభాతవార్త**

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతిచెందిన సంఘటన మండలంలోని వరంగల్ నర్సంపేట ప్రధాన రహదారిపై గిర్నిబావి గ్రామంలో గురువారం జరిగింది. స్థానిక ఎస్ఐ రావుల రణధీర్‌రెడ్డి స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన మహ్మద్ యాకుబ్‌పాషా(60) ఉదయం సెంటర్‌కు తన ద్విచక్ర వాహనంపై వెళ్లి పాలు ఇచ్చి తిరిగి వస్తుండగా వరంగల్ నుండి నర్సంపేట వైపు వేగంగా వస్తున్న కారు ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టిందన్నారు. తలకు తీవ్ర గాయాలు కావడంతో వెంటనే స్థానికులు 108 వాహనానికి సమాచారం అందించారు. బాధితుడిని ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యలో మృతిచెందినట్లు ఎస్ఐ తెలిపారు. కొద్ది క్షణాల్లో ఇంటికి చేరుకునే సమయంలో ప్రమాదం జరగడంతో ద్విచక్ర వాహనాన్ని బలంగా ఢీకొట్టిందన్నారు. తలకు తీవ్ర గాయాలు కావడంతో వెంటనే స్థానికులు 108 వాహనానికి సమాచారం అందించారు. బాధితున్ని ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందినట్లు ఎస్ఐ తెలిపారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మృతుడికి ఇద్దరు కుమారులు ఒక కుమార్తె ఉన్నారన్నారు. ఇంటికి పెద్ద దిక్కు ఉండటంతో కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు.

## మున్సిపల్ చైర్‌పర్సన్‌ను సన్మానించిన జర్నలిస్టులు

**నర్సంపేట, మార్చి 26, ప్రభాతవార్త**

నర్సంపేట మున్సిపాలిటీ చైర్మన్ పెండెం లక్ష్మీ రామానందన్‌ను శుక్రవారం ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియా జర్నలిస్టుల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. మున్సిపల్ చైర్మన్ స్వగృహంలో పూలమాలలతో, శాలువలతో సత్కరించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ పెండెం లక్ష్మీరామానంద్ మాట్లాడుతూ నర్సంపేట ఎమ్మెల్యే, బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి దొంతి మాధవరెడ్డి సహకారంతో నర్సంపేట మున్సిపాలిటీ ని మోడల్ సిటీగా తీర్చిదిద్దుతామని తెలిపారు. చైర్మన్‌గా ఎన్నికైన నెల రోజుల నుంచి క్షణం తీరికలేకుండా మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డుల్లో పర్యటిస్తూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకొని తీరుస్తున్నామని తెలిపారు. ప్రధానమైన సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వెళ్లి వాటి పరిష్కారం కోసం కృషి చేస్తున్నామన్నారు. ఆయా వార్డుల్లో ని కౌన్సిలర్‌ను సమన్వయం చేసుకుంటూ ప్రజా సమస్యలను అడిగి తెలుసుకొని పరిష్కరిస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు రడం శ్రీనివాస్, కుండె సురేష్, పుల్లూరి శ్రీనివాస్



, వడ్లకొండ రాజు కుమార్, వడ్లకొండ పవిత్రన్, మహదేవుని జగదీష్, నల్లా వంశీ, గట్ల అమరేందర్, జెట్టబోయిన సాంబమూర్తి, ఆకారపు మోహన్, మహ్మద్ ఇబ్రహీం, కల్లెపు వెంకట్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.




## నేతకాని సేవ ఫౌండేషన్ కమిటీ ఎన్నిక

కాటారం, మార్చి 26, ప్రభాతవార్త



కాటారం మండల కేంద్రంలో బుధవారం నేతకాని సేవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కీలక సమావేశం జరిగింది. గౌరవ అధ్యక్షులు కొండగొర్ల బాణయ్య నాయకత్వంలో నిర్వహించిన ఈ సమావేశంలో ఫౌండేషన్ భవిష్యత్ కార్యాచరణపై చర్చించి, కొత్త నిర్వహణ కమిటీని ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా అధ్యక్షుడిగా కుమ్మరి అశోక్, ప్రధాన కార్యదర్శిగా గంట దేవదాసు, కోశాధికారిగా దుర్గం సాగర్ బాబు నియమితులయ్యారు. అలాగే ఉపాధ్యక్షులుగా గాలి సదువలి, గోగుల రాజేష్, కార్యదర్శిగా బిరెల్లి రాజయ్య ఎంపికయ్యారు. సలహాదారులుగా గంట సమ్మయ్య, కొండగొర్ల రంనారాయణ, డోంగిరి రవి, పాగే రంజిత్ లను ఎన్నుకున్నారు.సమావేశంలో పాల్గొన్న సభ్యులు మాట్లాడుతూ.. నేతకాని కులబంధువుల సంక్షేమం, సామాజిక అభివృద్ధి లక్ష ్యంగా ఫౌండేషన్ పనిచేయాలని సంకల్పం వ్యక్తం చేశారు. కొత్త కమిటీ సమిష్టిగా పనిచేసి సేవా కార్యక్రమాలను విస్తృతంగా చేపడతామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమానికి మండలంలోని నేతకాని కులబంధువులు, యువత పెద్ద ఎత్తున హాజరై కొత్త కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు.

## కాళేశ్వరం ఆలయ హుండీ ఆదాయం రూ. 22.93 లక్షలు

### 70 రోజుల్లో భక్తుల కానుకల ద్వారా భారీ ఆదాయం

### అమెరికన్ డాలర్లు కూడా సమర్పించిన భక్తులు

మహాదేవపూర్, మార్చి 16, ప్రభాతవార్త

ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దేవస్థానంలో గురువారం హుండీలను విప్పి భక్తులు సమర్పించిన కానుకలను లెక్కించారు. దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఎస్. మహేష్ ఆధ్వర్యంలో, హుండీల పర్యవేక్షణాధికారి యం. అనిల్ కుమార్ పర్యవేక్షణలో ఈ లెక్కింపు ప్రక్రియ అత్యంత పారదర్శకంగా కొనసాగింది.గత 2 నెలల 10 రోజులకు గాను భక్తులు హుండీల్లో వేసిన కానుకల ద్వారా మొత్తం రూ. 22,93,076 నగదు ఆదాయం వచ్చినట్లు ఆలయ అధికారులు వెల్లడించారు. నగదుతో పాటు విదేశీ కరెన్సీ రూపంలో 61 యుఎస్ఏ డాలర్లు కూడా భక్తులు స్వామివారికి సమర్పించారు. ఈ లెక్కింపు కార్యక్రమంలో కాళేశ్వరం సర్పంచ్ వెన్నపురెడ్డి మోహన్ రెడ్డి, యూనియన్ బ్యాంక్ సిబ్బంది, దేవస్థాన అర్చక స్వాములు మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## తుడుందెబ్బ జిల్లా నూతన కమిటీ ఎన్నిక

### జిల్లా అధ్యక్షుడిగా గొరిగే కిరణ్ కుమార్, మహిళా అధ్యక్షురాలిగా గురిసింగ పూర్ణిమ..

### ముఖ్య అతిథులుగా హాజరైన జాతీయ అధ్యక్షులు ఈసం సుధాకర్, రాష్ట్ర అధ్యక్షులు మైపతి అరుణ్ కుమార్...

మహాదేవపూర్, మార్చి 26, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ కేంద్రంలోని ఆదివాసి భవనంలో బుధవారం ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ జిల్లా మహాసభ ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా జిల్లా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నిక చేశారు. ఈ ఎన్నికల ప్రక్రియకు ముఖ్య అతిథులుగా తుడుందెబ్బ జాతీయ అధ్యక్షులు ఈసం సుధాకర్, రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మైపతి అరుణ్ కుమార్ హాజరై పర్యవేక్షి ంచారు. జిల్లా జనరల్ కమిటీ అధ్యక్షుడిగా గొరిగే కిరణ్ కుమార్ ఎన్నికయ్యారు. మిగిలిన బాధ్యులుగాగౌరవ అధ్యక్షులుగా మడే కుమార్,ప్రధాన కార్యదర్శిగా మట్టి కృష్ణ,వర్కింగ్ ప్రెసిడెంట్ గా పొడెం దామోదర్,ఉపాధ్యక్షులు:గా రామినేని అశోక్, గంట శేఖర్, కల్నేని దేవేందర్, కార్యదర్శులుగా కోట అశోక్, పొలం రాజ్ కుమార్,సహాయక కార్యదర్శిగా తైనేని శంకర్,ప్రచార కార్యదర్శిగా బంధం శ్రీనివాస్,కార్యవర్గ సభ్యులు:గా పొలం సురేందర్, బీసుల స్వామి,మహిళా మరియు విద్యార్థి విభాగంజిల్లా మహిళా కమిటీ అధ్యక్షురాలిగా గురిసింగ పూర్ణిమ ఎన్నికయ్యారు. అలాగే, ఆదివాసి విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడిగా మడే సత్యనారాయణను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జాతీయ అధ్యక్షులు ఈసం సుధాకర్ మాట్లాడుతూ.. ఆదివాసుల హక్కుల పరిరక్షణ కోసం, ఏజెన్సీ ప్రాంతాల్లోని సమస్యల పరిష్కారం కోసం తుడుందెబ్బ నిరంతరం పోరాడుతుందని తెలిపారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు ఆదివాసీల ఐక్యత కోసం శ్రమించాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పూర్కా బాపు రావు, కార్యదర్శి సోయం విక్రమ్, కుడిమేత సమ్మయ్య దొర, రామినేని సురేందర్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## పేద కుటుంబానికి అండగా కాంగ్రెస్ నాయకులు

### చిడం కిష్టయ్య దశదిన కర్మలో పాల్గొన్న సర్పంచ్ లావణ్య రాజేష్

మహాదేవపూర్, మార్చి 26, ప్రభాతవార్త



మహాదేవపూర్ మండలం పెద్దంపేట గ్రామానికి చెందిన చిడం కిష్టయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా గురువారం నిర్వహించిన వారి దశదిన కర్మ కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మరియు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీను బాబు ఆదేశాల మేరకు స్థానిక సర్పంచ్ బీసుల లావణ్య రాజేష్ బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.ఈ సందర్భంగా మృతుని కుటుంబానికి మనోధైర్యాన్ని కల్పిస్తూ, వారికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అనంతరం ఆ కుటుంబానికి 25 కిలోల బియ్యం మరియు వంట నూనె క్యాన్‌ను సర్పంచ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గడ్డం రాజు గౌడ్, వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యువజన విభాగం నాయకులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## వాహనదారులు హెల్మెట్ ధరించాలి

గార్ల,మార్చి26,ప్రభాతవార్త:

ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి వాహనాలు నడుపాలని ఎస్సై బి.సాయికుమార్, సర్పంచ్ గంగావత్ రాంసింగ్‌నాయక్‌లు అన్నారు. గురువారం మండలంలోని పెద్దకిష్టాపురం గ్రామ పంచాయతీలో సర్పంచ్ గంగావత్ రాంసింగ్‌నాయక్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన రోడ్డు భద్రతపై ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఎస్సై పాల్గొని రోడ్డు భద్రత నియమాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించి అవగాహన కల్పించారు. అనంతరం సర్పంచ్ సర్పంచ్ తన సొంత ఖర్చుతో 16హెల్మెట్‌లను అందజేయగా ఎస్సై చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ పాలకవర్గ సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



## సకాలంలో రుణాలు చెల్లించి సహకార సంఘాన్ని బలోపేతం చేయాలి

### పీఏసీ చైర్మన్ పగడాల రాజు

మహాముత్తారం, మార్చి 26, ప్రభతవార్త



మహాముత్తారం మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో గురువారం పీఏసీ చైర్మన్ పగడాల రాజు అధ్యక్షతన సర్వసభ్య సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ రాజయ్య, సంఘ సభ్యులు, రైతులు మరియు సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా చైర్మన్ పగడాల రాజు మాట్లాడుతూ.. సహకార సంఘం ద్వారా రుణాలు పొందిన రైతులు నిర్దేశిత గడువులోగా వాటిని తిరిగి చెల్లించాలని కోరారు. రైతులు సకాలంలో బకాయిలు చెల్లించడం ద్వారా సంఘం ఆర్థికంగా బలోపేతం అవుతుందని, తద్వారా భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టే అవకాశం ఉంటుందని ఆయన పేర్కొన్నారు. సంఘం ఇప్పుడు ఎఫ్ పీఓ (ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజషన్) గా ఎంపికైందని, దీనివల్ల రైతులకు అనేక ప్రయోజనాలు చేకూరుతాయని చైర్మన్ వివరించారు. అర్హులైన రైతులందరూ రూ. 2,000 చెల్లించి ఎఫ్ పీఓ లో సభ్యత్వం తీసుకోవాలని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని సంఘాభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. సీఈఓ మార్క శ్రీధర్, పాలక వర్గ సభ్యులు, సంఘం సిబ్బంది మరియు మండల పరిధిలోని రైతులు పాల్గొన్నారు.

## పట్టణంలో విస్తృత తనిఖీలు

### -టౌన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ మహేందర్ రెడ్డి

మహబూబాబాద్ క్రైమ్,మార్చి26,ప్రభాతవార్త:



మహబూబా బాద్ పట్టణంలో విస్తృతస్థాయి తనిఖీలు నిర్వహించినట్లు టౌన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గట్ల మహేందర్‌రెడ్డి తెలిపారు. గురువారం పట్టణంలోని బస్టాండ్ సెంటర్, రైల్వేస్టేషన్ తదితర ప్రాంతాల్లో గంజాయి, మత్తు పదార్థాల వినియోగంపై సోదాలు నిర్వహించినట్లు తెలిపారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. గంజాయి, మత్తు పదార్థాలు వినియోగిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని కఠిన చర్యలు తప్పవన్నారు. గంజాయి వినియోగిస్తున్నట్లు తెలిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు.

# శివనామస్మరణతో సిద్దులగుట్ట గిరిప్రదక్షిణ

**- భక్తుల సందడితో మార్మోగిన సిద్దులగుట్ట**

**బచ్చన్నపేట, మార్చి 26 ప్రభాతవార్త :**

బచ్చన్నపేట మండలం కొడవటూరు గ్రామంలోని శ్రీ సిద్దేశ్వరస్వామి గుట్ట భక్తి సంద్రమైంది. స్వామివారి కృపకోసం భక్తులు భారీగా తరలివచ్చి గిరి ప్రదక్షిణలో పాల్గొన్నారు. సుమారు ఐదు కిలోమీటర్ల మేర గుట్టచుట్టూ కాలినడకన నిర్వహించిన ఈ గిరి ప్రదక్షిణలో భక్తులు భక్తిపారవశ్యంతో నిండిపోయారు. ఓం నమశ్శివాయ నినాదాలతో గుట్ట మారుమోగింది. ప్రతి అడుగులోనూ భక్తి, ప్రతిశ్వాసలోనూ శివనామస్మరణతో భక్తులు గిరిప్రదక్షిణ పూర్తి చేశారు. కుటుంబ సమేతంగా, చిన్నారులు,



వృద్ధులు సైతం ఈ పవిత్ర యాత్రలో పాల్గొని తమభక్తిని చాటుకున్నారు. ఈ కార్యక్రమాన్ని ఆలయ అధికారులు సమర్థంగా నిర్వహించారు. భక్తులకు తాగునీరు, అవసరమైన సదుపాయాలు కల్పించి కార్యక్రమాన్ని సజావుగా సాగించారు. గిరిప్రదక్షిణ విజయవంతం కావడానికి స్థానికులు కూడా సహకరించారు. స్వామివారి ఆశీస్సులతో



గిరిప్రదక్షిణ విజయవంతమైందని, ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు గ్రామంలో భక్తి వాతావరణాన్ని పెంపొందిస్తాయని భక్తులు ఆనందం వ్యక్తంచేశారు. భవిష్యత్తులో మరింత మంది భక్తులు పాల్గొని ఈ పుణ్య కార్యాన్ని మరింత ఘనంగా నిర్వహించాలని నిర్వాహకులు కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధాన అర్చకులు ఓం నమశివాయ, ఈవో చిదం వంశీ, లక్ష్మీకాంత్, గంగం బుచ్చిరెడ్డి, నిమ్మ కరుణాకర్‌రెడ్డి, గంగిశెట్టి శ్రీనివాస్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ ఆకస్మిక పర్యటన..

**- వైద్యులు అందుబాటులో ఉండాలి**

**- ఇండ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలి**

**- జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా**

**బచ్చన్నపేట, మార్చి 26 ప్రభాతవార్త :**

ప్రజలకు మెరుగైన వైద్యం, గృహ సౌకర్యం, విద్య, పిల్లల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అధికారులకు సూచించారు. బచ్చన్నపేట మండలంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని కలెక్టం గురువారం ఆకస్మికంగా సందర్శించి తనిఖీలు నిర్వహించారు. ఈసందర్భంగా వైద్యులు, సిబ్బంది హాజరు రిజిస్టర్, ఓపీ వివరాలు, పిల్లల వార్డు, ఇన్‌పేషెంట్ వార్డులు, మందుల నిల్వలను పరిశీలించారు. ఎంతమంది రోగులు వస్తున్నారు, గర్భిణీ స్త్రీల ప్రసవాల సంఖ్య తదితర వివరాలు తెలుసుకున్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే ఎక్కువగా ప్రసవాలు జరిగేలా వైద్యులు, ఆశా కార్యకర్తలు కృషి చేయాలని సూచించారు. సాల్వాపూర్, మన్సాన్ పల్లి, లింగంపల్లి, కొన్నె, రామచంద్రాపురం, ఇటిక్యాల పల్లి గ్రామాల్లో జరుగుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పరిశీలించారు. పనుల పురోగతిని సమీక్షించి, నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ నిర్ణీత గడువులో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. మన్సాన్ పల్లి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్, చిన్నారుల ఎత్తు, బరువు నమోదు విధానాన్ని పరిశీలించారు. పోషకాహార లోపం ఉన్న పిల్లలను గుర్తించి ప్రత్యేక ఆహారం అందించాలని సిబ్బందికి సూచించారు. పిల్లలకు అందిస్తున్న పౌష్టికాహారం నాణ్యత, వంటశాల పరిశుభ్రత, హాజరు వివరాలను పరిశీలించారు.



గర్భిణీలు, బాలింతలకు అందిస్తున్న సేవలపై వివరాలు తెలుసుకున్నారు. అనంతరం మన్‌సాన్‌పల్లి ప్రాథమిక పాఠశాలను సందర్శించి బోధన విధానం, విద్యార్థుల హాజరు, ఉపాధ్యాయుల పనితీరును సమీక్షించారు. విద్యార్థులతో మాట్లాడి వారి చదువు స్థాయిని పరీక్షించారు. మధ్యాహ్న భోజన పథకంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైనవిద్య అందించడమే లక్ష్యమని కలెక్టర్ స్పష్టం చేశారు. కార్యక్రమంలో హౌసింగ్ పీడీ మాతృనాయక్, అంగన్వాడీ టీచర్లు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# రాములోరి కల్యాణానికి అయోధ్య రామాలయం ముస్తాబుపూర్తి

**రఘునాథపల్లి, మార్చి 26 ప్రభాతవార్త :**

రఘునాథపల్లి మండలకేంద్రంలోని దొడ్డుగుట్ట వద్దగల శ్రీ అయోధ్య రామాలయం వద్ద నేడు(శుక్రవారం) ఉదయం 10గంటలకు జరిగే శ్రీ సీతారాముల కల్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు ఆలయ ధర్మకర్తలైన పాశం నిరంజన్, పాశం దయాకర్ ఆధ్వర్యంలో స్థానిక సర్పంచ్ బొల్లం ఉమారాణి రాజీవ్‌ల సహకారంతో దేవాలయంతో పాటు హనుమాన్ ఆలయం, కల్యాణ మండపాన్ని పూర్తిగా శుద్ధిచేసి రంగులతో అందంగా ముస్తాబు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ బొల్లం ఉమారాణి మాట్లాడుతూ నేడు జరుగబోయే శ్రీ సీతారాముల కల్యాణానికి గ్రామస్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి శ్రీ సీతారాముల కల్యాణాన్ని కనులారా వీక్షించి, తీర్థ ప్రసాదాలు స్వీకరించి స్వామివారి కృపకు పాత్రులు కావాలని, శ్రీ సీతారాముల కల్యాణ అనంతరం గ్రామపెద్దల సహకారంతో ఏర్పాటు చేసిన మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు ఆమె తెలిపారు. కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. శుక్రవారం జరగబోయే శ్రీ సీతారాముల కల్యాణానికి గ్రామపంచాయతీ తరఫున సర్పంచ్ బొల్లం ఉమారాణి రాజీవ్‌లు స్వామి వారికి మేళతాళాలతో పట్టు వస్త్రాలు తలంబ్రాలు తీసుకెళ్లి సమర్పిస్తున్నట్టు ఆలయ ధర్మకర్తలు తెలియజేశారు.

# వరుస దొంగతనాలు..! బెంబేలెత్తుతున్న ప్రజలు..!!

**- జనగామలో భారీ చోరీ**

**- తాళంవేసిన ఇంట్లో బంగారు ఆభరణాలు, నగదు అపహరణ**

**జనగామ టౌన్, మార్చి 26 ప్రభాతవార్త :**

జనగామ జిల్లాకేంద్రంలో వరుస దొంగతనాలతో ప్రజలు బెంబేలెత్తుతున్నారు. రోజుకో దొంగతనం వెలుగుచూస్తుండడంతో ప్రజల్లో కలవరపాటు మొదలైంది. జనగామ పట్టణంలోని కృష్ణబావి కాలనీలో భారీ దొంగతనం జరిగింది. తాళంవేసి ఉన్న ఇంట్లోకి ప్రవేశించిన దుండగుడు సుమారు ఆరు తులాల బంగారం, పది తులాల వెండి, రూ.25వేల



నగదు దోచుకెళ్లారు. ఘటనకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి... స్థానిక కృష్ణబావి కాలనీలో నివసించే గాదె వెంకటస్వామి కుటుంబ సభ్యులు బుధవారం ఉదయం మహబూబాబాద్ జిల్లాలోని మేచరాజుపల్లి గ్రామానికి వెంకటస్వామి బావ సంవత్సరికానికి వెళ్లారని తెలిపారు. ఇంట్లో ఎవరూలేని సమయాన్ని ఆసరా చేసుకున్న దొంగ రాత్రి ఇంటి తలుపు కట్టర్‌తో పగలగొట్టి లోపలికి ప్రవేశించి బీరువాను గడ్డపారతో పగులగొట్టారు. గురువారం ఉదయం ఇంటి తలుపులు తెరిచి ఉండడాన్ని గమనించిన స్థానికులు ఇంటి యజమానికి సమాచారం అందించారని, వెంటనే ఇంటికి చేరుకున్న వెంకటస్వామి దంపతులు బీరువాలోని సామాన్లు చిందరవందరగా పడి ఉండటం, బంగారం, నగదు పోవడం చూసి పోలీసులకు సమాచారం అందించినట్లు తెలిపారు. కాగా, ఈ విషయమై పోలీసులు కేసు నమోదుచేసుకుని విచారణ చేస్తున్నట్లు సమాచారం.

## మృతుల కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే పరామర్శ



**చెన్నారావుపేట, మార్చి 26, ప్రభాతవార్త**

మండలంలోని తోపనగడ్డ తండా గ్రామంలో మృతుల కుటుంబాలను నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి గురువారం పరామర్శించారు. గ్రామానికి చెందిన బిఆర్ఎస్ మాజీ వార్డ్ మెంబర్ మాలోతు శ్రీను, రామోజీ తల్లి మాలోత్ ఆగమ్మ ఇటీవలే మృతి చెందింది. అలాగే ఇదే గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు సభావాత్ భాస్కర్ తల్లి సభావాత్ సుగనమ్మ మృతి చెందింది. ఈ మేరకు విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే గ్రామానికి చేరుకొని మృతుల చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బాల్నే వెంకన్న, మండల ఎన్నికల కన్వీనర్ జక్క అశోక్ యాదవ్, లింగగిరి సర్పంచ్ మెడబోయిన రజిత కుమారస్వామి, మాజీ పరకాల రాజన్న, తోపనగడ్డ గ్రామ పార్టీ అధ్యక్షులు ఈర్య, నాయకులు రమేష్, వార్డ్ మెంబర్లు మాలోత్ బాలు, బాదావత్ ఈర్య, మాలోత్ పవన్, బాలు, సాగర్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన బిఆర్ఎస్ నాయకులు



**నెక్కొండ, మార్చి 26, ప్రభాతవార్త**

నెక్కొండ పట్టణ కేంద్రానికి చెందిన బండారి ఐలయ్య మరణించగా వారి మృతదేహానికి తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ మాజీ ట్రిబ్యునల్ మెంబర్ గటిక అజయ్ కుమార్ పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ పరామర్శలో మాజీ వైస్ ఎంపీపీ ధోనికేనా సారంగపాణి, నాయకులు కారింగుల సురేష్ గౌడ్, పట్టణ మాజీ ఉప సర్పంచ్ దేవానబోయిన విరభద్రయ్య, ఈదునూరి వెంకన్న, మాజీ వార్డు సభ్యులు రమేష్ యాదవ్, గుండ్రపల్లి మాజీ సర్పంచ్ బోళ్ల చంద్రమోళి, దేవానబోయిన వినోద్, విరస్వామి, బోళ్ల నందయ్య, అభి యాదవ్, తదితరులు ఉన్నారు.

## టెక్స్‌టైల్ పార్క్‌కు నిధులు మంజూరుచేయండి

**- ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి**

**కొడకండ్ల, మార్చి 26 ప్రభాతవార్త :**



కొడకండ్ల మండలకేంద్రంలో మిని టెక్స్‌టైల్ పార్క్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి గురువారం అసెంబ్లీలో స్పీకర్ ద్వారా సంబందిత మంత్రిని కోరారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గంలోని కొడకండ్ల, దేవరుప్పుల మండలాల్లో పద్మశాలి కులస్తులు, చేనేత కార్మికులు అధికంగా ఉన్నారని, వారి ఉపాధికోసం కొడకండ్లలో మినీ టెక్స్‌టైల్ పార్క్ నిర్మించాలని అభ్యర్థించారు. దేవరుప్పుల, కొడకండ్ల మండలాల్లో ఉన్న చేనేత కార్మికుల పరిస్థితులను కూడా ఆమె ఈసందర్భంగా సభ దృష్టికి తీసుకువచ్చారు. చేనేత రంగానికి ప్రోత్సాహం, ఉపాధి అవకాశాలపెంపు, స్థానిక ఆర్థిక వ్యవస్థ బలోపేతంకోసం తగిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. అదేవిధంగా పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలోని శ్రీ సోమేశ్వరస్వామి ఆలయ అభివృద్ధికి, భక్తులకు అదనపు సౌకర్యాలు కల్పించడానికి నిధులు మంజూరు చేయాల్సిందిగా సంబందిత మంత్రిని ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి కోరారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మెగా హెల్త్ క్యాంప్

కోరుట్ల, ప్రభాతవార్త :

పట్టణంలోనిఅల్లమయ్య గుట్ట అర్బన్ హెల్త్ సెంటర్ లో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 100 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరాన్ని మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్, వైస్ చైర్మన్ షాషేద్ ఉల్ అహద్ లు ప్రారంభించారు. ఈ సందర్భంగా డిప్యూటీ డీఎంహెచ్ఓ శ్రీనివాస్ వైద్య శిబిరాన్ని సందర్శించి నిర్వహణ, వైద్య సేవలను పరిశీలించారు. శిబిరంలో గైనకాలజీ విభాగానికి డా.మాధవి, పీడియాట్రిక్స్ కు డా. భూమేశ్వర్, నేత్ర వైద్యానికి డా.నేహా తబ్సుమ్, డా. స్వాతి లక్ష్మణ్ వైద్య సేవలు అందించారు. జనరల్ మెడిసిన్ విభాగంలో డా.నివేదిత, దంత వైద్య విభాగం లో డాక్టర్. లక్షీ ్మ రోగులను



పరీక్షి ంచి చికిత్స అందించారు.అర్బన్ హెల్త్ సెంటర్ వైద్యురాలుడా. స్వాతి లక్ష్మణ్ ఆధ్వర్యంలో ఈ వైద్య శిబిరం నిర్వహించగా, స్థానిక ప్రజలు తరలివచ్చి వైద్య సేవలను వినియోగించుకున్నారు. రోగులకు అవసరమైన మందులు పంపిణీ చేయడంతో పాటు, ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్ మాట్లాడుతూ గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష ్యమని తెలిపారు. వైద్య సిబ్బంది సమయపాలన పాటిస్తూ బాధ్యతతో పనిచేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు తిరుమల గంగాధర్, హెల్త్ ఎడ్యుకేటర్లు తులసి రమణ, ధనుంజయ, పీహెచ్ఎం ఎంఏ.మాజీద్, ల్యాబ్ టెక్నీషియన్లు రమ్య, సాజీద్ అలీ, కౌన్సిలర్ మల్లికార్జున్, ఎస్ ఎస్ కే మేనేజర్ సంతోష్, ఎన్జీవో ప్రతినిధులు నాగరాజు, శంకర్,ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, స్థానిక నాయకులు, వైద్య సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.




## గిరిజన భూముల్లో విగ్రహం వివాదం

**చర్యలు తీసుకోవాలన్న రాష్ట్ర అధ్యక్షుడు గొప్ప వీరయ్య**

**కాంగ్రెస్,టిడిపి నేతలపై మన్యసీమ పరిరక్షణ సమితి డోలు దెబ్బ సంఘం ఆగ్రహం**

ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త

గిరిజన పట్టా భూముల్లో ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటు చేయడాన్ని మన్యసీమ పరిరక్షణ సమితి డోలు దెబ్బ సంఘం తీవ్రంగా ఖండించింది. గిరిజన చట్టాలు, జీఓలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న కాంగ్రెస్, టిడిపి పార్టీ జిల్లా అధికార ప్రతినిధిపై వెంటనే చర్యలు తీసుకోవాలని మంగపేట మండల అధ్యక్షుడు తాటి నాగరాజు డిమాండ్ చేశారు.పొద్మూర్ రెవెన్యూ గ్రామం పరిధిలో గిరిజనులైన ముక్తి పొట్టి, ముక్తి బుచ్చయ్య, ముక్తి పాపయ్యలకు చెందిన పట్టా భూముల్లో వారి అనుమతి లేకుండా విగ్రహం ఏర్పాటు చేయడం దౌర్జన్యమని మండిపడ్డారు. గిరిజనులను మోసం చేసి, బెదిరించి ఈ చర్యలు చేపట్టారని ఆరోపించారు.గిరిజన చట్టాలు 1/59, 1/70, పెసా చట్టం లను ఉల్లంఘిస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. రాజకీయ నాయకులు గిరిజనేతరులకు మద్దతు ఇస్తూ, గిరిజన హక్కులను తాకట్టు పెడుతున్నారని విమర్శించారు.అదేవిధంగా, ఆదివాసి గ్రామాల అభివృద్ధిని పట్టించుకోకుండా కేవలం రాజకీయ ప్రయోజనాల కోసం ఇలాంటి చర్యలు తీసుకుంటున్నారని ఆరోపించారు. ఇటీవల కురిసిన వర్షాలతో గిరిజన గ్రామాల్లో ఇళ్లు మునిగిపోయినా, అధికారులు, నాయకులు స్పందించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పంచాయతీ రాజ్ నిధులు కూడా గిరిజన గూడెలకు అందలేదని అన్నారు.గిరిజన హక్కుల విషయంలో ఎవరైనా జోక్యం చేసుకుంటే సహించబోమని, అవసరమైతే తీవ్ర ఉద్యమం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు గొప్ప వీరయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు ఆక తిరుమల్ రావు, ప్రధాన కార్యదర్శి తోలేం సుధాకర్, నాయకులు పున్నెం రాములు, పెద్దల రాంబాబు, ఎట్టి సారయ్య, మహిళా నాయకులు తోలేం సొమ్య, పుసం సావిత్రి, జబ్బ నరేష్, కొమరం రవి తదితరులు పాల్గొన్నారు.

## ప్రయాణికుల సమస్యలకు డయల్ యువర్ డిఎం వేదిక

ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,

వరంగల్-2 డిపోలో గురువారం నిర్వహించిన "డయల్ యువర్ డిఎం" కార్యక్రమంలో ప్రయాణికుల సమస్యలకు స్పందన లభించింది. డిపో మేనేజర్ ఎం. రవిచంద్ర ఆధ్వర్యంలో మధ్యాహ్నం 12 నుంచి 1 గంట వరకు జరిగిన ఈ కార్యక్రమంలో 10 మంది ప్రయాణికులు ఫోన్ ద్వారా తమ సమస్యలను తెలియజేశారు.ములుగు ప్రాంతానికి సాయంత్రం ఎక్స్ప్రెస్ బస్సులు పెంచాలని ఎస్. మురళి కోరగా, పరిశీలిస్తామని అధికారులు తెలిపారు. లక్ష్నపల్లి క్రాస్ రోడ్ వద్ద ఎక్స్ప్రెస్ బస్సులు ఆగడం లేదని పి. ముఖేష్, రమేష్ వినతిపెట్టగా, తగిన సూచనలు జారీ చేస్తామని తెలిపారు.మేడారం-ఎటూరునాగారం మధ్య కనెక్టివిటీ పెంపు, జంగాలపల్లి అంగడి సెంటర్ వద్ద బస్సుల నిలుపుదలపై వచ్చిన అభ్యర్థనలను కూడా అధికారులు పరిశీలించి చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.కార్యక్రమంలో ట్రాఫిక్ ఏఎం భవాని, జేఏడీసీ శ్యాంసుందర్ పాల్గొన్నారు.



## బీడీ టేకదారులకు కమిషన్ రేటు పెంచాలి

కోరుట్ల, ప్రభాతవార్త :



రాష్ట్రంలోని బీడీ పరిశ్రమల్లో పనిచేసే బీడి టేకదారులకు కమిషన్ రేటు పెంచాలని ఏఐటీయూసీ రాష్ట్ర నాయకుడు సుతారి రాములు పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని సి ప్రభాకర్ భవన్లో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ బీడీ పరిశ్రమల యజమానులకు కార్మికులకు మధ్య వారధిగా ఉంటారన్నారు. కార్మికుల నుంచి సేకరించినా బీడీలను తీసుకువచ్చి బీడీ సెంటర్ల లోని కార్ఖానాకు అందించడంలో ప్రధాన పాత్ర బీడీ కేకదారులు పోషిస్తారన్నారు.తెలంగాణ జిల్లాలలోని దేశాయ్ బ్రదర్స్ బీడీ, టెలిఫోన్, శివాజీ, చారు బాయ్, సీజే పటేల్, ఠాగూర్ , హెచ్ పి బీడీ పరిశ్రమల్లో సుమారు 20,000 మంది బీడీ టేకదారులు పనిచేస్తున్నారనీ, వెయ్యి బీడీలకు కమిషన్ రేటు రూ .22 మాత్రమే యజమానులు చెల్లిస్తారని పేర్కొన్నారు. రవాణా భారం ఖర్చు పెరిగిపోవడంతో ఏకదారుల కమిషన్ను పెంచాలని బీడీ పరిశ్రమ యజమానుల సంగం అధ్యక్ష కార్యదర్శులు జితేంద్ర భాయ్ ధర్మేంద్ర గాంధీ లకు సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో బీడీ కార్మిక సంఘం నేతలు ఏఐటీయూసీ, వివిధ జిల్లాల నాయకులు బి గోవర్ధన్, అయ్యావార్ల లక్ష ్మణ్, అనుమల్లా గంగాధర్, ఆరే రంగారెడ్డి, భాను ప్రసాద్, కె.వి అనసూయ, ఎండి ముక్రం, కొక్కుల శాంత, ఎండి మోలానా పాల్గొన్నారు

## కొండగట్టు లిఫ్ట్ ఇరిగేషన్ పనులను వెంటనే చేపట్టాలి

**అసెంబ్లీలో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

మల్యాల, ప్రభాతవార్త



ఉత్తర తెలంగాణ లోనే ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయం కు సరైన నీటి వసతి లేక ఇక్కడికి వచ్చే భక్తులు ఇక్కట్లు పడుతున్నారని, ఆలయంలో నిరంతరం నీటి వసతి అందుబాటులోకి తీసుకురావడానికి లిఫ్ట్ ఇరిగేషన్ పథకం పనులు చేపడాల్సి ఉందని , ఇందుకు సంబంధించిన రివైజ్ ఎస్టిమేషన్లు ప్రభుత్వం వద్ద పెండింగ్ లో ఉన్నాయని వెంటనే కొండగట్టు లిఫ్ట్ ఇరిగేషన్ పనులను ప్రారంభించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని గురువారం అసెంబ్లీలో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చారు, కొండగట్టు లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం పూర్తి అయితే పక్కనే ఉన్న 2 వేల మంది విద్యార్థులు చదువుతున్న నాచుపల్లి జేఎన్టీయూ కళాశాలకు కూడా నీటి వసతి మెరుగుపడుతుందన్నారు, లిఫ్ట్ ఇరిగేషన్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఆయన కోరారు

## రామకృష్ణ విద్యార్థికి ఉత్తమ పరిశోధనపత్రం

కోరుట్ల, ప్రభాతవార్త :




శాతవాహన యూనివర్సిటీ వికసిత్ భారత్2047 జాతీయ సదస్సులో మొదటి రోజు ఇచ్చిన ప్రజెంటేషన్ లో జగిత్యాల రామకృష్ణ డిగ్రీ కళాశాలలో ద్వితీయ సంవత్సరం చదువుతున్న సుహానా కౌసర్ నీ ఉత్తమ ప్రజెంటేషన్ గా ఎంపిక చేసి అట్టి ఉత్తమ ప్రెసెంటేషన్ అవార్డును శాతవాహన విశ్వవిద్యాలయం ఉపకులపతి చేతుల మీదుగా విద్యార్థికి అందించి ప్రత్యేకంగా అభినందించారు.కామర్స్, బిజినెస్ మేనేజ్మెంట్ కళాశాల పరిధిలోని కామర్స్ విభాగం ఆధ్వర్యంలో "వికసిత భారత్ 2047 లక్ష ్య సాధనలో కామర్స్, మేనేజ్మెంట్ యొక్క మార్పు దోహదం" అనే అంశంపై రెండు రోజుల జాతీయ సదస్సు ముగింపులో శాతవాహన విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్ యు. ఉమేష్ కుమార్ దేశ ఆర్థికాభివృద్ధిలో కామర్స్, మేనేజ్మెంట్ రంగాల ప్రాధాన్యతను వివరించారు. ఇట్టి జాతీయ సదస్సులో పాల్గొన్న అధ్యాపకులను, ఉత్తమ ప్రజెంటేషన్ అందించిన రామకృష్ణ డిగ్రీ కళాశాల అధ్యాపకులను కూడా అభినందించారు. ప్రజెంటేషన్ ఇవ్వడం ద్వారా విద్యార్థుల్లో ఉన్నటువంటి నైపుణ్యాలను వెలికితీస్తూ రాబోయే రోజుల్లో గ్లోబలైజేషన్లో వచ్చే సవాళ్లను ఎదుర్కొని దానికి పరిష్కారం చూపే విధంగా తయారవుతారని,ఉత్తమ ప్రజెంటేషన్ అందించిన జగిత్యాల సుహానా కౌసర్ విద్యార్థిని ప్రత్యేకంగా అభినందించారు. ఇలాంటి విద్యార్థులతో పాటు పరిశోధకులు, అకాడమిక్ వర్గాలు కీలక పాత్ర పోషించాలన్నారు. కీనోట్ స్పీకర్గా భారత కామర్స్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ ప్రొఫెసర్ రవి కుమార్ జాస్తి పాల్గొని, ఆధునిక వ్యాపార ధోరణులు, డిజిటల్ మార్పులు, గ్లోబల్ మార్కెట్ సవాళ్లను అధిగమించడంలో మేనేజ్ మెంట్ నైపుణ్యాల అవసరాన్ని వివరించారు.ఈ సదస్సు లో ఉపకులపతి ఆచార్య సోమేశ్ కుమార్, రిజిస్టర్ పి సతీష్ కుమార్, కామర్స్ విభాగ డీన్ ఏ. రవి, సెమినార్ డైరెక్టర్ డాక్టర్ డి.హరికాంత్ పాల్గొన్నారు.

## శ్రీ సాయిరామ ఆలయంలో హుండీ లెక్కింపు

కోరుట్ల, ప్రభాతవార్త :

కోరుట్ల పట్టణంలోని శ్రీ సాయిరామ దేవాలయంలో హుండీ లెక్కింపు గురువారం జరిగింది. హుండీ లెక్కింపులో రూ. 92వేల 530 ఆలయానికి ఆదాయాన్ని సమకూరింది. దేవాదాయశాఖ పరిశీలకులు రాజమోళి, కార్యనిర్వహణాధికారి, ఆలయ రీన్వేషణ్ కమిటీ చైర్మన్, కమిటీ సభ్యులు, అర్చకులు సిబ్బంది పాల్గొన్నారు.



## గ్యాస్ కొరకు ఆందోళన వద్దు

**జిల్లాలో సరిపడా నిల్వలు**

**కలెక్టర్ దివాకర టి.ఎస్**

ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,

జిల్లాలో ఇంధన, ఎల్పీజీ గ్యాస్ నిల్వలు సమృద్ధిగా ఉన్నాయని, ప్రజలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ తెలిపారు. పెట్రోల్, డీజిల్, ఎల్పీజీ గ్యాస్ సరఫరా నిరంతరాయంగా కొనసాగుతోందని, పెట్రోల్ బంకులు, గ్యాస్ ఏజెన్సీల వద్ద తగిన స్టాక్ అందుబాటులో ఉందని వెల్లడించారు. ముందస్తు బుకింగ్స్ కూడా పూర్తయ్యాయని చెప్పారు. ఇంధన సరఫరాలో ఎటువంటి అంతరాయం రాకుండా సంబంధిత శాఖలతో సమన్వయం కొనసాగుతోందని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా కూడా సరఫరాలో సమస్యలు లేవని స్పష్టం చేశారు. సోషల్ మీడియాలో వస్తున్న వదంతులను నమ్మవద్దని ప్రజలను కోరారు. ఇంధనాన్ని అక్రమంగా నిల్వ చేయడం, కృత్రిమ కొరత సృష్టించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## గిరిజన గురుకులాల్లో ఇంటర్ ప్రవేశాలు ప్రారంభం

**ఎస్టి విద్యార్థులకు ఉచిత దరఖాస్తులకు అవకాశం**

ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త



తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల ప్రతిభ కళాశాలల్లో 2026-27 విద్యా సంవత్సరానికి ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం (ఎంపీసీ ,బైపిసి) ప్రవేశాల కోసం ఆన్‌లైన్ దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ఐలపాక ఝాన్సీ తెలిపారు. ఎస్టి విద్యార్థులు ఎటువంటి దరఖాస్తు రుసుము లేకుండా 12 మార్చి నుంచి 7 ఏప్రిల్ వరకు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. గిరిజన విద్యార్థుల అభ్యున్నతికి ఈ అవకాశం ఉపయోగించుకోవాలని సూచించారు. వివరాలకు అధికారిక వెబ్‌సైట్‌ను సందర్శించాలని తెలిపారు.

## రైతులకు ఉచిత వెజిటబుల్ మిని కిట్లు

**కూరగాయల సాగుకు ప్రోత్సాహం**

**అదనపు ఆదాయం లక్ష్యమన్న**

**జిల్లా ఉద్యాన అధికారి సంజీవరావు**

ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,

జిల్లాలో కూరగాయల సాగును విస్తరించేందుకు ప్రభుత్వం రైతులకు ఉచితంగా వెజిటబుల్ మిని కిట్లు పంపిణీ చేయనుంది. రూ.500 విలువ గల ఈ కిట్లలో టమోటా, మిర్చి, బెండ, గోరుచిక్కుడు, పాలకూర విత్తనాలు ఉంటాయి. ఒక్క కిట్ 20 గుంటల సాగుకు సరిపడేలా రూపొందించబడింది. మొత్తం 1250 కిట్లను 625 ఎకరాల్లో సాగు కోసం మంజూరు చేశారు. తక్కువ పెట్టుబడితో రైతులకు అదనపు ఆదాయం అందించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారు. స్థానిక అవసరాలకు అనుగుణంగా కూరగాయల సాగు పెంపొందించేందుకు ఇది దోహదం చేస్తుందని అధికారులు తెలిపారు. ఆసక్తి గల రైతులు పట్టాదారు పాస్‌బుక్, ఆధార్, ఫోటోలతో సమీప ఉద్యాన శాఖ కార్యాలయాల్లో దరఖాస్తు చేసుకోవాలని, మరిన్ని వివరాలకు ఉద్యాన అధికారి ములుగు సెల్ 7780132284, ఉద్యాన అధికారి ఏటూరునాగారం క్లస్టర్ సెల్ 7702383263 సంప్రదించాలని జిల్లా ఉద్యాన అధికారి డి.సంజీవరావుసూచించారు.




## నిర్భయ నిధులతో మహిళల భద్రతకు పెద్దపేట

**ములుగులో ప్రత్యేక ప్రాజెక్ట్ అమలు**

**కలెక్టర్ దివాకర టి.ఎస్.**

ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,



మహిళలు, బాలికల భద్రత కోసం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నిర్భయ నిధి పథకాన్ని ములుగు జిల్లాలో సమర్థంగా అమలు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ తెలిపారు. ఇన్‌క్లూజివ్ సిటీస్ ఫర్ ఉమెన్ అండ్ గర్ల్స్ పైలట్ ప్రాజెక్ట్ అమలుపై జిల్లా స్థాయి కమిటీ సమావేశాన్ని గురువారం నిర్వహించారు. మహిళా భద్రతా ప్రమాణాలను పెంచేందుకు చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. పింక్ ఆటోలు, కీలక కూడళ్లలో సీసీటీవీ కెమెరాలు, పని ప్రదేశాల్లో క్రెష్, డే కేర్ సెంటర్ల ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. మేడారం, లక్నవరం, రామప్ప, బోగత వంటి పర్యాటక కేంద్రాల్లో మహిళలకు ప్రత్యేక సదుపాయాలు కల్పించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. సమగ్ర ప్రాజెక్ట్ నివేదికను కేంద్రానికి త్వరలో పంపనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సంపత్ రావు, ఇతర అధికారులు పాల్గొన్నారు

## ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలి

**మేడుదూల వెంకన్న ఉద్యమకారుల సంఘం మండల అధ్యక్షులు**

గోవిందరావుపేట ప్రభాతవార్త.



తెలంగాణ ఉద్యమకారులకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలుపరచాలని ఉద్యమకారుల సంఘం మండల అధ్యక్షులు మేడుదుల వెంకన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలో!! మండల ఉద్యమకారుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు వెంకన్న మాట్లాడుతూ!! ఈ అసెంబ్లీ సమావేశాలలో ఉద్యమకారులు ఇచ్చిన హామీలను చర్చించాలని వెంకన్న డిమాండ్ చేశారు ఉద్యమకారులను గుర్తించడానికి నెల రోజుల్లో కమిటీ వేస్తామని రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్!! చెప్పి రెండు నెలలు అవుతున్న ఆ ఊసే లేదన్నారు. ఉద్యమకారుల కష్టార్జితంతో అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం వారిని మర్చిపోయింది అన్నారు. ఈ అసెంబ్లీ సమావేశంలో నిర్ణయం తీసుకోకుంటే పెద్ద ఎత్తున ముట్టడి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు ఈ సమావేశంలో ఉద్యమకారులు జిల్లా మహిళా అధ్యక్షురాలు బత్తుల రాణి ,పెండెం హేమాద్రి, అజ్మీర సురేష్, రేండ్ల శ్రీనివాస్, దేవి రెడ్డి మధుసూదన్ రెడ్డి, కడారి తిరుపతి, దండుగల సింహాద్రి తదితరులు పాల్గొన్నారు.

## క్రీడా పాఠశాలల్లో 4వ తరగతి ప్రవేశాలకు ఎంపికలు

ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త



తెలంగాణ రాష్ట్ర క్రీడా పాఠశాలల్లో 2026-27 విద్యా సంవత్సరానికి 4వ తరగతి ప్రవేశాల కోసం జిల్లా స్థాయి ఎంపిక పోటీలు మార్చి 31న నిర్వహించనున్నట్లు జిల్లా యువజన క్రీడల అధికారి బి. రామ్ మోహన్ తెలిపారు. హకీంపేట, ఆదిలాబాద్, కరీంనగర్ క్రీడా పాఠశాలల్లో ప్రవేశాలకు ఈ ఎంపికలు నిర్వహించనున్నారు. ఎత్తు, బరువు, 30 మీటర్ల పరుగులు, బ్రాడ్ జంప్, మెడిసిన్ బాల్ త్రో, 800 మీటర్ల పరుగులు వంటి పరీక్షల ఆధారంగా ప్రతిభావంతులను రాష్ట్ర స్థాయి ఎంపికలకు పంపిస్తారు. సెప్టెంబర్01,2017 నుండి ఆగస్టు 31,2018 మధ్య జన్మించిన విద్యార్థులు అర్హులు. ఆన్లైన్ నమోదు చేసిన అభ్యర్థులు అవసరమైన పత్రాలతో ములుగు జాకారం సోషల్ వెల్ఫేర్ హాస్టల్ గ్రౌండ్‌లో జరిగే ఎంపికల్లో పాల్గొనాలని సూచించారు. మరిన్ని వివరాలకు సెల్: 7330326241, dysomlg@gmail.com ను సంప్రదించవచ్చు.

# ఏటూరునాగారం వార్త

## మృతుని కుటుంబానికి మూడు వేల ఆర్థిక సహాయం

గోవిందరావుపేట ప్రభాతవార్త.



మండల కేంద్రంలో గత కొన్ని రోజుల క్రితం చనిపోయిన కొత్త చంద్రయ్య కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందించినట్లు గ్రామ కమిటీ అధ్యక్షుడు రామచంద్రపురం వెంకటేశ్వరరావు తెలిపారు. గురువారం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, చంద్రయ్య కుటుంబాన్ని పరామర్శించి సానుభూతి వ్యక్తం చేస్తూ ధైర్యంగా ఉండాలని సూచిస్తూ మంత్రి సీతక్క డిసిసి అధ్యక్షులు పైడాకుల అశోక్ ఆదేశానుసారం 3000 రూపాయల నగదు అరకింట బియ్యం ఆర్థిక సహాయంగా అందించడం జరిగినది అన్నారు. చంద్రయ్య కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో!!మండల అధ్యక్షులు పాలడుగు వెంకట కృష్ణ , వార్డు నెంబర్ జంపాల చంద్రశేఖర్, సూరపనేని సాయికుమార్, డొంక ఎంకన్న, గోపిదాస్ ఏడుకొండలు అజ్మీర రాజు తదితరులు పాల్గొన్నారు.

## మల్లూరు ఆలయ అభివృద్ధిపై మాస్టర్ ప్లాన్ సిద్ధం చేయాలి

**భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించాలి. జిల్లా కలెక్టర్ దివాకర్**

మంగపేట మార్చి26, ప్రభాతవార్త.

మంగపేట మండలం లోని మల్లూరు శ్రీహేమాచల లక్ష్మీ న్రసింహ స్వామి ఆలయ అభివృద్ధిపై మాస్టర్ ప్లాన్ వెంటనే సిద్ధం చేయాలని, స్వామి వారి దర్శనం కోసం వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం మంగపేట మండలం మల్లూరు శ్రీ హేమాచల లక్ష్మీ న్ర నరసింహ స్వామి ఆలయాన్ని జిల్లా కలెక్టర్ దివాకర్ సందర్శించి అభివృద్ధి ఏర్పాట్లపై అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ శ్రీలక్ష్మీ న్ర నరసింహ స్వామి దేవస్థానానికి దర్శనం కోసం అనేకమంది భక్తులు వస్తుంటారని, వచ్చే భక్తుల సౌకర్యార్థం అన్ని రకాల వసతులు సౌలభ్యాలు ఆలయ అభివృద్ధి పై వెంటనే మాస్టర్ ప్లాన్ రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ప్రధాన ఆర్చి నిర్మాణం, రోడ్డు విస్తరణ, కళ్యాణ కట్ట, కళ్యాణ మండపం, పార్కింగ్ స్థలాల ఏర్పాటు, ఇతర ఆలయ అభివృద్ధి పనులపై త్వరితగతిన నివేదికలు రూపొందించాలని పేర్కొన్నారు. ఆచార సాంప్రదాయాలకు ఆటంకం కలగకుండా ఆలయ అభివృద్ధి చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ ఆర్కిటెక్ బృందం, దేవాదాయ శాఖ డి ఈ రమేష్ బాబు, తాసిల్దార్ తోట రవీందర్, ఆలయ ఈవో మహేష్, ఎంపీడీవో బద్రు నాయక్, ఆలయ అర్చకులు, సంబంధిత అధికారులు, దేవస్థానం మాజీ చైర్మన్లు సురేష్. సమ్మయ్య స్థానిక గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు



# సెయింట్ మేరీస్ పాఠశాలలో గ్రాడ్యుయేషన్ డే సంబరాలు

**హసన్ పర్తి, మార్చి 26, ప్రభాతవార్త.**

హసన్ పర్తి మండల కేంద్రంలో గల సెయింట్ మేరీస్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో గురువారం గ్రాడ్యుయేషన్ డే సంబరాలను ఘనంగా నిర్వహించుకున్నారు. సీనియర్ కిండర్ గార్డెన్ విద్యార్థినీ విద్యార్థులకు మెడల్స్ తో పాటు సర్టిఫికెట్లను పాఠశాల ప్రిన్సిపాల్ పాకాల తిరుమలేశ్వర్ రెడ్డి అందజేశాడు. గురువారం ఉదయం నుంచి కిండర్ గార్డెన్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులైన కీర్తన, విజితలు సీనియర్ కిండర్ గార్డెన్ విద్యార్థిని విద్యార్థులను చక్కగా ముస్తాబు చేసి పట్టాలు అందుకొనుటకు సిద్ధం చేశారు. రాబోయే విద్య సంవత్సరం నుంచి పట్టాలు పొందిన విద్యార్థుల విద్యా సంవత్సరం మొదలవుతుందని ప్రిన్సిపల్ తెలిపాడు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థుల తల్లిదండ్రులను ఆకట్టుకున్నాయి. ఈ వేడుకల్లో పాఠశాల డైరెక్టర్ ఎలుక రాజు సదానందం, పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులైన విజయ



రాణి, అంజద్, రవి నాయర్, సింధు, లత, లలిత రాజపుత్, అనురాధ, రజిని, కళ్యాణి, సంధ్యారాణి, సంధ్య, ప్రియాంక, శృతి, రాజేంద్రప్రసాద్, సంపత్, రాధిక, సునీత, పి ఈ టి సదానందం, శ్రీలత, తదితరులు పాల్గొన్నారు.

## మాట నిలబెట్టుకున్న ఓదెల శ్రీలత భాస్కర్

**నడికుడ, మార్చి 26(ప్రభత వార్త ):**

ఎన్నికల సమయంలో గెలిచేందుకు ఏవేవో చెబుతారు. అవి చేస్తాం.. ఇవి చేస్తాం.. అని హామీ ఇస్తారు. గెలిచి కుర్చీ ఎక్కాక హామీ గురించి అడిగితే సాకులు చెబుతారు. ఇదీ.. రాజకీయ నాయకులపై ప్రజలకున్న నిశ్చితాభిప్రాయం. చాలా మంది హామీలను విస్మరిస్తారు. అందుకే ఈ పరిస్థితి. కానీ 'నూటికో కోటికో ఒక్కరు' అన్నట్లుగా కొందరు మాటమీద నిలబడతారు. ఆరు నూరైనా.. చెప్పిన పని చేస్తారు. ఆ కోవలోని వ్యక్తి కౌకొండ గ్రామ సర్పంచ్ ఓదెల శ్రీలత భాస్కర్ బిఆర్ఎస్ పార్టీకి చెందిన ఆమె.. ఎన్నికల సమయంలో తాను గెలిస్తే గ్రామంలో ఉన్న నీటి సమస్యపై ప్రత్యేక దృష్టి పాత పైప్ లైన్ స్థానంలో నూతన పైప్ లైన్ నిర్మిస్తానని ఊరి ప్రజలకు హామీ ఇచ్చారు. బిఆర్ఎస్ అధికారంలో లేదు. అయినా ఆమె మాటలను గ్రామస్థులు నమ్మి గెలిపించారు. ఇచ్చిన మాట ప్రకారం..



సర్పంచ్ వీధిలైట్లు పారిశుద్ధ పనులు ప్రతి వార్డులో ఎలాంటి సమస్య తలెత్తకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టారు. నాలుగో వార్డులో 250 మీటర్ల పైప్ లైన్ పనులు ఆమె ప్రారంభించారు. సర్పంచ్ మాట పట్ల గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ ప్రజా ప్రతినిధులు బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు వార్డ్ మెంబర్లు కార్యకర్తలు కాలనీవాసులు పాల్గొన్నారు

## మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రం అందజేసిన బిజెపి నాయకులు

**పరకాల మార్చి 26 (ప్రభాత వార్త )**

పరకాల మున్సిపాలిటీ కమిషనర్.. మున్సిపాలిటీ చైర్మన్ ఇంటిపై చూపించిన మీ శ్రద్ధ, పరకాల పట్టణ ప్రజలపై కూడా చూపించాలని బీజేపీ నాయకులు అన్నారు. ఈ మేరకు గురువారం బిజెపి పరకాల పట్టణ శాఖ అధ్య క్షుడు గాజుల నిరంజన్ ఆధ్వర్యంలో పరకాల మున్సిపల్ కమిషనర్ కి వినతి పత్రం అందించారు. ఇటీవల పరకాల మున్సిపల్ చైర్మన్ వేల్లంపల్లి రోడ్డులో నూతనంగా నిర్మిస్తున్నతన సొంత నివాసానికి సిసి రోడ్డు, డ్రైనేజ్ ఆయన ఇంటి వరకే నిర్మించారని, సిసి రోడ్డు ప్రతిపాదన ఎక్కడ నుండి ఎక్కడకు చేశారని ప్రశ్నించారు. సైడ్ డ్రైనేజ్ దాన్ని మొదలు చివర పనులు ప్రారంభించకుండా నే అతని ఇంటి వరకు నిర్మించారని, పరకాల చైర్మన్ అయిన తర్వాత ప్రజల సమస్యలను పట్టించుకోకుండా తన ఇంటి చుట్టూ



డ్రైనేజీ కావచ్చు, సిసి రోడ్, డ్రైనేజీ ని ఆగమేఘాలపై నిర్మించడంపై విమర్శలు గుప్పించారు. అనేక ప్రాం తాల్లో సీసీ రోడ్లు నిర్మించాలని కోరారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శులు ఆర్పీ జయంత్ లాల్, దేవునూరి మేఘనాథ్, మాజీ చైర్మన్ రాజభద్రయ్య, మాజీ అధ్యక్షుడు మార్త భిక్షపతి, ఉపాధ్యక్షులు మిడిదొడ్డి నరేష్, పట్టణ ప్రధాన కార్యదర్శి పాలకుర్తి తిరుపతి, నాయకులు కుంటమల్ల గణేష్, వేముల ఆంజనేయులు, బీరం రాజిరెడ్డి, మహిళా నాయకురాళ్లు వేముల సదారాణి, సంగీత తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీరామనవమి వేడుకలు



**వర్ధన్నపేట/మార్చి 26 ప్రభాతవా**

వర్ధన్నపేట పట్టణం, మండలం వ్యాప్తంగా రామాలయాలు భక్తిపారవశ్యంతో పులకించిపోతున్నాయి. లోక కళ్యాణార్థం జరిగిన సీతారాముల కల్యాణ మహోత్సవాన్ని పురస్కరించుకుని వర్ధన్నపేట మండలంలోని అన్ని గ్రామాలలోని ఆలయాలు సర్వాంగ సుందరంగా ముస్తాబయ్యాయి. నేడు ఉదయం అభిజిత్ లగ్నంలో జరగనున్న కల్యాణ వేడుకల కోసం ఉత్సవ సమితి సభ్యులు భారీ ఏర్పాట్లు పూర్తి చేశారు.

**కన్నుల పండువగా ఆలయాల అలంకర**

ముందురోజే పట్టణం మండల కేంద్రంలోని పాటు ఇల్లంద, కట్ర్యాల, ఉప్పరపల్లి, కొత్తపల్లి,ల్యాబర్తి, వెంక ట్రావు పల్లి, దమ్మన్నపేట, దివిటిపల్లి, రామవరం తదితర గ్రామాలలోని రామాలయాలను రంగు రంగుల విద్యుత్ దీపాలు, పూల మాలలు మామిడి తోరణాలతో అలంకరించారు. ప్రతి గల్లీలోనూ రామ నామ స్మరణ మార్మోగుతోంది. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ సభ్యులు చలువ పందిళ్లు వేయించి, మంచినీటి సదుపాయాలను కల్పించారు. ఈ ఏడాది సీతారాముల కల్యాణాన్ని అత్యంత వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని ఉత్సవ సమితి సభ్యులు తెలిపారు. కల్యాణం అనంతరం భక్తులకు స్వామివారి ప్రసాదం , తీర్థ వితరణ ఉంటుందని నేడు మధ్యాహ్నం జరగనున్న ఆ సీతారాముల కల్యాణాన్ని తిలకించేందుకు భక్తులు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరుతున్నారు.




## అదిలాబాదు రీజియన్ కు బదిలీ అయిన వరంగల్ ఆర్ఎం డి. విజయభాను

**మార్చి 26, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :**



ఆర్టీసీ వరంగల్ రీజినల్ మేనేజర్ గా 2024 జూన్ లో నియమితులైన డి. విజయభాను ఆదిలాబాద్ రీజినల్ మేనేజర్ గా బదిలీ అయ్యారు. అదిలాబాద్ రీజినల్ మేనేజర్ గా పనిచేస్తున్న ఎస్. భవాని ప్రసాద్ వరంగల్ రీజినల్ మేనేజర్ గా బదిలీ అయ్యారు. గతంలో భవానీ ప్రసాద్ వరంగల్ డివియం గా కూడా పనిచేశారు. గురువారం సాయంత్రం బస్సు భవన్ ఎం.డి కార్యాలయం నుండి ఈ బదిలీ ఆర్డర్లు వెలుపడ్డాయి.

## పాన్ షాప్ లో చోరీ కేసు చేదించిన పోలీసులు

**ఆత్మకూర్, ప్రభాతవార్త మార్చి 26:**

ఆత్మకూర్ మండలం కొత్తగట్టు గ్రామంలోని కొత్తగట్టు క్రాస్‌లో జరిగిన



పాన్ షాప్ చోరీ కేసును పోలీసులు వేగంగా ఛేదించి నిందితుడిని అరెస్ట్ చేశారు. పాన్ షాప్ యజమాని బొల్లం వెంకటేష్ ఫిర్యాదు ప్రకారం, మార్చి 25 రాత్రి 8 గంటలకు దుకాణం మూసివేసి ఇంటికి వెళ్లగా, మార్చి 26 ఉదయం 7 గంటలకు తిరిగి వచ్చేసరికి దుకాణం తలుపు పగులగొట్టి నగదు రూ. 500తో పాటు రెండు గోల్డ్ ఫ్లేక్ సిగరెట్ బాక్సులను అపహరించుకుపోయినట్లు గుర్తించారు. ఈ మేరకు పోలీసులు తీవిళీ సెక్షన్లు 331(4), 305(బ) కింద కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. సీసీటీవీ ఫుటేజీని పరిశీలించిన ఎస్సై తిరుపతి, రాత్రి సమయంలో అనుమానాస్పదంగా సంచరిస్తున్న తిశి 20 గితీ 5975 నంబర్ గల ఆటోను గుర్తించారు. విశ్వసనీయ సమాచారం ఆధారంగా గూడెఫాడ్ సెంటర్ వద్ద ఆ ఆటోను ట్రేస్ చేసి, నిందితుడు ఎండీ ఇమ్రాన్ (26), జనపక గూడేలు, గీసుకొండ నివాసిని అదుపులోకి తీసుకున్నారు. విచారణలో నిందితుడు నేరాన్ని అంగీకరించగా, అతని వద్ద నుంచి రూ. 500 నగదు, రెండు గోల్డ్ ఫ్లేక్ సిగరెట్ బాక్సులు, ఒక మోటరోలా మొబైల్ ఫోన్ మరియు ఆటోను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. తదుపరి విచారణలో, నిందితుడు గతంలో కూడా మిల్స్ కాలనీ, గీస్గొండ, ఇంతేజార్‌గంజ్ పోలీస్ స్టేషన్ల పరిధిలో పలు చోరీ కేసుల్లో పాల్గొన్నట్లు వెల్లడైంది. నిందితుడిని పోలీస్ స్టేషన్‌కు తరలించి అరెస్ట్ కార్డు జారీ చేసి, అతని తల్లిదండ్రులకు సమాచారం అందించారు. అన్ని చట్టపరమైన ప్రక్రియలు పూర్తి చేసిన అనంతరం రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు

## గుండ్లసింగారంలో ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం

**ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 26 ప్రభాతవార్త**

:కేయూ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్–। అండ్ ॥ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రత్యేక శిబిరంలో భాగంగా గుండ్లసింగారం గ్రామంలో వివిధ సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎన్.రమణ మార్గదర్శకత్వంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డా.డి.శైలజ, డా.ఎం.సౌజన్య పర్యవేక్షణలో విద్యార్థులు పర్యావరణ పరిరక్షణ, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, నీటి సంరక్షణ, వృక్షారోపణ వంటి అంశాలపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ ద్వారా గ్రామ ప్రజల్లో పర్యావరణంపై అవగాహన పెంచారు. అదనంగా, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు గ్రామంలో ఆరోగ్యం పారిశుద్ధంపై సర్వేనిర్వహించి, ప్రజలతో మమేకమై వారి సమస్యలను తెలుసుకున్నారు. అలాగే అంగన్‌వాడీ కేంద్రాలు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను సందర్శించి, విద్యార్థులకు పరిశుభ్రత, ఆరోగ్యం, విద్య యొక్క ప్రాముఖ్యత గురించి వివరించారు. గ్రామ ప్రజలు ఎన్ఎస్ఎస్ బృందం చేసినసేవలను ప్రశంసించారు. ఈ కార్యక్రమాలు గ్రామంలో మంచి ప్రభావాన్ని చూపి ప్రజల్లో చైతన్యం కలిగించాయి. ఈ కార్యక్రమం ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు గ్రామప్రజల చురుకైన భాగస్వామ్యంతో విజయవంతంగా ముగిసింది.

# వర్ధన్నపేటలో మెప్మా ఆధ్వర్యంలో వైద్య శిబిరం

**పాల్గొన్న అడిషనల్ కలెక్టర్, మున్సిపల్ చైర్మన్**

**వర్ధన్నపేట/మార్చి 26 ప్రభాత వార్త**

వర్ధన్నపేట మున్సిపాలిటీలో మెప్మా ఆధ్వర్యంలో మహిళా సంఘాల సభ్యులకు, మున్సిపల్ శానిటేషన్ సిబ్బందికి ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా చేపట్టిన 99 రోజుల కార్యాచరణ ప్రణాళికను పురస్కరించుకుని ఈ కార్యక్రమం నిర్వహించిన మెప్మా. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పాలకుర్తి సారంగపాణి, వరంగల్ అడిషనల్ కలెక్టర్ వై.వి. గణేష్ ముఖ్య అతిథులుగా పాల్గొని మహిళా



సంఘాల మహిళలను ఉద్దేశించి మాట్లాడుతూ, పట్టణ ప్రగతిలో కీలక పాత్ర పోషిస్తున్న శానిటేషన్ సిబ్బంది మహిళా సంఘాల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలనే ఉద్దేశంతోనే ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశామని వారు తెలిపారు. శిబిరానికి వచ్చిన వారికి రక్త పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ ఇమ్మడి సుధీర్ కుమార్, వైస్ చైర్మన్ నేతావత్ శిభారాణి, పీహెచ్‌సీ వైద్యులు డాక్టర్ అరుణ్ చంద్ర, బానోతు జ్యోతి, నునవత్ కమిలి, మాలోతు దేవేందర్, చిలువేరు రమ, తిరుపల్లి వాణి, డి.ఎం.సి రేణుక, ఏ.డి.ఎం.సి వహీదా, మున్సిపల్ అధికారులు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, రిసోర్స్ పర్సన్లు శానిటేషన్ సిబ్బంది, మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# ఆకేరు ఇసుక పై అసెంబ్లీలో గళమెత్తిన ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు

**వర్ధన్నపేట, మార్చి 26 ప్రభాత వార్త**

వరంగల్ జిల్లా వర్ధన్నపేట నియోజకవర్గంలో ప్రవహించే ఆకేరు వాగు ఆ ప్రాంతానికి కేవలం జలవనరు మాత్రమే కాదు, వేలాది కుటుంబాలకు అది ఒక ఉపాధి కల్పన గా మారిందని. అయితే, ప్రస్తుతం రాష్ట్రంలో నెలకొన్న నిబంధనల చిక్కులు, పాలసీలో స్పష్టత లేకపోవడంతో సుమారు 5,000 కుటుంబాలు రోడ్డున పడ్డాయి. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు పేదల పక్షాన నిలబడి అసెంబ్లీ సాక్షి గా మాట్లాడిన అంశాలు.

**వాగులో ఇసుక లేదు పొలాల్లో మేట ఉంది**

ఆకేరు వాగులో సహజసిద్ధమైన నది ఇసుక లభ్యం కాదు. కానీ, వర్షాకాలంలో వాగు పొంగి ప్రవహించినప్పుడు సమీపంలోని పట్టా భూముల్లో (పొలాల్లో) మట్టితో కూడిన ఇసుక మేట వేస్తుంది. ఈ మట్టిని ఫిల్టర్ చేసి తీసే ఇసుక నాణ్యత తక్కువగా ఉంటుంది. దీనిని ప్రధాన స్లాబ్ నిర్మాణాలకు వాడరు. కేవలం టైల్స్ కింద వేయడానికి, బాత్రూమ్ల నిర్మాణానికి ఇతర చిన్న చిన్న పనులకు మాత్రమే ఉపయోగిస్తారని ఇది పూర్తిస్థాయి ఇసుక వ్యాపారం కాకపోయినా, స్థానిక నిర్మాణ రంగానికి చౌకగా దొరికే ప్రత్యామ్నాయమని అసెంబ్లీ సాక్షి గా వివరించారు.

**దళిత, గిరిజనుల జీవనోపాధి కేంద్రం ఆకేరు**

దళితులు, గిరిజనులు ఆకేరు వాగు పరిసరాల్లో లభ్యమయ్యే మట్టిని ఫిల్టర్ చేసి ఇసుకగా మార్చుతూ జీవనోపాధి పొందేవారు కానీ నేడు రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన ఇసుక పాలసి వారికి శాపంగా మారింది. మెజారిటీగా దళితులు, ఎస్టీలు బీసీ వర్గాలకు చెందిన ప్రజలు అనేక మంది అప్పులు చేసి, ఫైనాన్స్ ద్వారా ట్రాక్టర్లను కొనుగోలు చేశారు. ఇసుక తరలింపుపై ఆంక్షలు ఉండటంతో వారు ఈఎంఐలు కట్టలేక, ఉపాధి కోల్పోయి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఒక ట్రాక్టర్ ఇసుక అమ్మితే కేవలం రూ. 1,000 మాత్రమే లభిస్తుంది. ఇది ఒక భారీ వ్యాపారం కాదు, కేవలం రోజువారీ కూలీ లాంటి ఉపాధి.

**ఆకేరు వాగు ను గ్రామపంచాయతికి ఆదాయ వనరుగా మార్చాలి**

ఇసుక తరలింపుపై గ్రామపంచాయతీలకు నిర్ణీత రాయల్టీ కట్టేలా నిబంధనలు తీసుకురావాలి. దీనివల్ల పంచాయతీలకు ఆదాయం పెరుగుతుంది. రైతుల పట్టా భూములకు అనుమతిచ్చి సొంత భూముల్లో మేట వేసిన మట్టిని ఫిల్టర్ చేసుకునేందుకు వెసులుబాటు కల్పిస్తే అక్రమ ఇసుక రవాణాను అరికట్టి పేద కార్మికులకు ఉపాధిని కల్పించిన వారిమి అవుతామని అకేరు వాగుపై ఆధారపడి జీవిస్తున్న వారిని అక్రమ రవాణా కింద చూడకూడదని ఆయన కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి వివేక్ వెంకటస్వామి ఈ అంశంపై ప్రత్యేక దృష్టి తో వర్ధన్నపేట నియోజకవర్గం లోని ఐనవోలు, వర్ధన్నపేట, పర్వతగిరి మండలాల్లోని వేల కుటుంబాలకు భరోసా లభిస్తుందని.

**ఫైనాన్సు ,రోజు వారి గిరిగిరి చెల్లించే వారి ఇబ్బందులు**

ఉపాధి లేకపోవడంతో ప్రైవేట్ ఫైనాన్స్ లు కట్టలేక అప్పులు తీర్చడం ఎలాగో అర్థం కాక రోడ్లపై ధర్నాలు చేస్తున్న కార్మికుల ఆవేదనను అర్థం చేసుకుని, సమగ్రమైన ఇసుక పాలసీ ని తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎమ్మెల్యే నాగరాజు అసెంబ్లీ సాక్షి గా వివరించడంతో ఆకేరు పరివాహక ప్రజలు మా సమస్యలను పూర్తి స్థాయిలో పరిష్కరించేందుకు కృషి చేసిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు కి ఆకేరు పరివాహక ప్రజలు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

# దశ్రుతండాలో గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు

**హాజరైన కలెక్టర్ సత్యశారద**

**గీసుగొండ ప్రభాతవార్త**

మండల పరిధిలో దశ్రు తండా గ్రామ పంచాయతీ, మంగళ తండాలో 99 రోజుల ప్రగతి ప్రణాళిక లోభాగంగా గాలికుంటు వ్యాధి నివారణ కొరకు టీకాల కార్యక్రమము నిర్వహించారు .ఈ కార్యక్రమంనకు గ్రామ సర్పంచి కేలోతు. అమృత అధ్యక్షత వహించగా, జిల్లా కలెక్టర్ డా. సత్య శారద ముఖ్య అతిథిగా విచ్చేసి పాడి రైతులను ఉద్దేశించి గాలి కుంటు వ్యాధి వలన రైతులకు కలిగే నష్టాలు ,పాడి పశువులు వలన మానవాళికి కలిగే లాభాలను రైతులకు వివరించారు .జిల్లా పశు వైద్య ,పశు సంవర్ధక శాఖాధికారి డా. ఎం. బాలకృష్ణ ఈ కార్యక్రమంను ఉద్దేశించి వ్యాధి లక్షణాలు వాటి కి చికిత్స గురించి విపులంగా చెప్పారు. ఈ శిబిరంలో పాడి పశువులకు గాలి కుంటు వ్యాధి నిరోధక టీకాలు, లేగదూడలకు ,పెద్ద పశువులకు ఏలిక పాముల మందులు, రైతులకు 75!! సబ్సిడీ పై పశుగ్రాస విత్తనాలు పంపిణీ చేశారు. పశువులలో పాల ఉత్పత్తిని తగ్గించి, పాడి రైతులకు



ఆర్థికంగా చాలా నష్టం కలిగించే వ్యాధులలో గాలికుంటు వ్యాధి ముఖ్యమైనది. ఈ వ్యాధి వల్ల మరణాల శాతం తక్కువైనప్పటికీ పశువుల్లో ఉత్పాదకశక్తి ,సామర్థ్యం తగ్గుతుంది . ఎద్దులలో పని సామర్థ్యం తగ్గుతుంది. ఇది దేశవాళి పశువుల్లోకన్నా సంకరజాతి పశువుల్లో ఎక్కువగా సోకుతుంది. మార్చి, ఏప్రిల, ఆగస్టు, సెప్టెంబర్ మాసాలలో ఈ వ్యాధి ఎక్కువగా వస్తుంది. ఈ వ్యాధి వైరస్ వలన సంక్రమిస్తుంది. వ్యాధి సోకిన పశువుల మూత్రం, చొంగా, పాల ద్వారా వ్యాధి వ్యాప్తి చెందుతుంది. ఇది దీర్ఘకాలిక వ్యాధికానప్పటికీ వ్యాధి మొదలైతే అన్ని పశువులకు వ్యాప్తి చెందుతుంది. చిన్న పశువులలో మరణాల శాతం ఎక్కువ. పాడి పశువుల్లో పాల ఉత్పత్తి అకస్మాత్తుగా తగ్గుతుంది

**వ్యాధి నివారణ:**

వ్యాధిసోకిన పశువులను వేరుచేయాలి. పశువుల పాకలను క్రిమి సంహారక మందులతో, వాషింగ్ సోడాతో కడగాలి. వ్యాధి సోకిన పశువుల మలమూత్రాలను గడ్డితో కాల్చివేయాలి. చనిపోయిన పశువును సున్నపు గోతిలో పూడ్చాలి. వ్యాధిసోకిన పశువుల పాలను దూడలకు త్రాగించకూడదు. "వ్యాధి చికిత్స కన్నా నివారణ మిన్న "అన్న నానుడిని గుర్తు చేసుకుని ముందుగానే టీకాలు వేయించాలి. ఈ కార్యక్రమంలో గీసుగొండ పశు వైద్య అధికారి డా: .శ్రీకాంత్ రెడ్డి, కొమ్మాల పశు వైద్య అధికారి గైని శ్రీనివాస్, డా:. రాధిక, సిబ్బంది చిరంజీవి, సుమన్, చందు, జితేందర్, గోపాల మిత్రులు ఇస్మాయిల్, రమేష్, రైతు సోదరులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

**వరంగల్ వార్త**

# శ్రీ లక్ష్మీనరసింహస్వామి హుండీలు రెండవ దఫా లెక్కింపు

**గీసుగొండ ప్రభాతవార్త**



గీసుగొండ మండలం కొమ్మాల గ్రామములోని శ్రీ లక్ష్మీ ్మ నరసింహస్వామి జాతర ఘనంగా జరిగినది నేటి వరకు కూడా జరుగుచున్నది. వేలాది మంది భక్తులు లక్ష్మీ ్మ నరసింహ స్వామి దర్శనానికి విచ్చేసి, మొక్కులు చెల్లించుకుని, కానుకలు సమర్పించారు. సమర్పించిన కానుకల హుండీలు మార్చి 12న మొదటి దఫా లెక్కింపు చేయగా 21 లక్షల 22 వేల 410రూ: ఆదాయము వచ్చింది . అప్పటినుండి నేటి వరకు (మార్చి 25 ) జాతర అప్పటికంటే ఎక్కువగా జరిగిందని చెప్పవచ్చు. ఈరోజు మార్చి 26న రెండవ దఫా హుండీల లెక్కింపు జరిగింది. దేవస్థానములోని 14 హుండీలలో ఉన్న కానుకలను లెక్కించగా 14 లక్షల 49 వేల 156 రూ: ఆదాయము వచ్చింది. ఇది ఇలా ఉండగా వివిధ అర్పిత సేవా టికెట్ల ద్వారా, వేలముల ద్వారా, హుండీల ద్వారా మొత్తం మీద 42 లక్షల 14 వేల 410 రూపాయల ఆదాయము వచ్చింది. మొత్తం 2026 సంవత్సరం ఆదాయం 56 లక్షల 63 వేల 566రూ: ఆదాయం వచ్చింది. ఇది గత సంవత్సరం ఆదాయముతో పోల్చుకుంటే 1, 69 వేల 3 51 రూ: ఆదాయం అధికంగా వచ్చింది. ఈ హుండీ లెక్కింపు కార్యక్రమంలో దేవస్థాన వ్యవస్థాపక ధర్మకర్త, కార్యనిర్వాహణాధికారి, వరంగల్ డివిజన్ పరిశీలకులు, స్థానిక సర్పంచి, ఉత్సవ కమిటీ చైర్మన్, సభ్యులు ,దేవస్థాన అర్చకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఆల్ఫోర్స్ పాఠశాలలో వైభవంగా శ్రీరామనవమి వేడుకలు

**వర్ధన్నపేట/మార్చి 26 ప్రభాత వార్త**



వర్ధన్నపేట ఆల్ఫోర్స్ ఈ టెక్నో పాఠశాలలో శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని ముందస్తు వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల్లో నైతిక విలువలు, సంస్కృతి పట్ల అవగాహన కల్పించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం సాగింది. ఈ వేడుకలకు ఆల్ఫోర్స్ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ వి. నరేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదర్శవంతమైన జీవితాన్ని గడపడానికి రామాయణం ఒక గొప్ప మార్గం అని శ్రీరాముడు ఆదర్శ పుత్రుడిగా, భర్తగా, రాజుగా నిలిచారని.. సీతాదేవి సహనం, విధేయతకు ప్రతిరూపమని కొనియాడారు. ప్రతి విద్యార్థి రామాయణంలోని గొప్ప విలువలను తమ జీవితంలో అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు.

**ఆకట్టుకున్న సాంస్కృతిక ప్రదర్శనలు**

విద్యార్థులు ప్రదర్శించిన రామాయణ ఘట్టాలు వీక్షకులను ఎంతగానో అలరించాయి. సీతా కళ్యాణం, లవకుశల గీతాలు నాటక రూపంలో అద్భుతంగా ప్రదర్శించారు. చిన్నారుల నటన, సంభాషణలతో పిల్లల తల్లిదండ్రులు ప్రశంసలు కురుపించారు.

**చైతన్య ర్యాలీ**

అనంతరం రామాయణ సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడానికి వర్ధన్నపేట పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ధర్మం, నీతి, నిజాయితీతో జీవించాలి అనే నినాదాలతో విద్యార్థులు సమాజానికి విలువలతో కూడిన జీవన విధానంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# జిల్లాలో డిజిటల్ పాలన సమర్థవంతంగా అమలుచేయాలి

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**




జిల్లాలో డిజిటల్ పాలనను మరింత సమర్థమంతంగా అమలు చేసేందుకుగాను జిల్లాస్థాయి ఐటీ మానిటరింగ్ సెల్‌ను ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా పేర్కొన్నారు. గురువారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ఎన్ఐసీ హాల్లో ఏర్పాటు చేసిన జిల్లాస్థాయి ఐటీ మానిటరింగ్ సెల్‌ను అదనపు కలెక్టర్ బెన్షాలోమ్‌తో కలిసి జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ డిస్ట్రిక్ట్ లెవల్ ఐటీ మానిటరింగ్‌సెల్ జనగామ డిస్ట్రిక్ట్ పేరిట ప్రారంభమైన ఈ కేంద్రం ద్వారా వివిధ ప్రభుత్వ పథకాల అమలు, సేవల పంపిణీ, డేటా నిర్వహణలో పారదర్శకత, వేగం పెరుగుతాయని వెల్లడించారు. ఈ కేంద్రం ద్వారా ప్రభుత్వ శాఖల పనితీరు మెరుగుపడటంతో పాటు, ప్రజలకు అందించే సేవల నాణ్యత పెరుగుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు. అలాగే డిజిటల్ గవర్నెన్స్ ద్వారా సమయం, వనరుల వినియోగం మెరుగై పారదర్శక పరిపాలన సాధ్యమవుతుందన్నారు. సమర్థత, పారదర్శకత ద్వారా డిజిటల్ గవర్నెన్స్‌ను శక్తిమంతం చేయడం అనే లక్ష్యంతో ఈ ఐటీ మానిటరింగ్ సెల్ పనిచేస్తుందని తెలిపారు. అనంతరం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో ప్రజలకు వివిధ రకాలసేవలు అందించేందుకు ఏర్పాటు చేసిన టోల్‌ఫ్రీ సేవాకేంద్రాన్ని ప్రారంభించారు. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రజలకు అవసరమైన ముఖ్య సేవలు అంతరాయం లేకుండా అందించేందుకు జిల్లా పరిపాలన కీలక చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ప్రధానంగా గ్యాస్ సరఫరా, ఇసుక తరలింపు, తాగునీటి సమస్యలపై వెంటనే స్పందించేందుకు టోల్ ఫ్రీ నంబర్‌ను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు వెల్లడించారు. ప్రజలు ఎదుర్కొనే సమస్యలకు సంబంధించిన ఫిర్యాదులను స్వీకరించి, తక్షణ పరిష్కారం కోసం 1800 425 6605 టోల్ ఫ్రీ నంబర్‌ను ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఈటోల్ ఫ్రీ నంబర్ ద్వారా వచ్చిన ఫిర్యాదులను సంబంధిత శాఖలకు వెంటనే పంపించి, వేగంగా పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ ఫణి కుమార్, ఈడీఎం గౌతమ్, ఇతర సంబంధిత అధికారులు, ఐటీ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎండల నేపథ్యంలో జాగ్రత్తలు పాటించాలి

**- జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా**

**జనగామ టౌన్, మార్చి 26 ప్రభాతవార్త :**

వేసవి ఎండల నేపథ్యంలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా తెలిపారు. వాతావరణ మార్పులు ప్రజాఆరోగ్యం అనే అంశం మీద పోలీస్, వైద్యఆరోగ్యం, వ్యవసాయ, గ్రామీణభివృద్ధిశాఖ మున్సిపల్ కమిషనర్‌లు, పంచాయతీశాఖ తదితర శాఖలకు సంబందించిన అధికారులతో జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా జిల్లా స్థాయి సమన్వయ సమావేశాన్ని గురువారం మినీకాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించారు. వడదెబ్బకి ఎలాంటి నష్టాలు కలగకుండా శాఖల వారీగా వారి పరిధిలో తీసుకోనున్న యాక్షన్‌ప్లాన్‌ను కలెక్టర్ ముందుగా ఆయా అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రయివేట్, ప్రభుత్వ విద్యార్థులకు, గ్రామీణ ఉపాధి హామీ కూలీలకు, ఆశ వర్కర్‌లకు, ఓఆర్ఎస్ ప్యాకెట్‌లు అలాగే వడదెబ్బకి సంబందించిన మందులను పంపిణి చేయాలన్నారు. అన్నీ జీపీ, వార్డ్‌లలో, బస్‌స్టేషన్‌లలో, పోలీస్‌స్టేషన్, నిర్మాణాలు జరిగే ప్రాంతాలలో, లేబర్ అడ్డాల వద్ద కూలిపని చేసే కార్మికులకోసం చలివేంద్రం ఏర్పాటు చేయాలన్నారు. వడదెబ్బకు గురయ్యే అవకాశం ఉన్నవారిని అనగా చిన్న పిల్లలు, అధికరక్తపోటు, మధుమేహ వ్యాధి గ్రాస్తులను ఉందుగానే గుర్తించి వారికి తగు జాగ్రత్తలు తీసుకునేలా ఆరోగ్య కార్యకర్తల ద్వారా తెలియచేయాలనీ సూచించారు. అలాగే అన్ని ప్రభుత్వ, ప్రయివేట్ విద్యసంస్థలలో, అంగన్వాడీ కేంద్రాలలో ఓఆర్ఎస్ పాకెట్స్ అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. వడదెబ్బ బారిన పడకుండా




తీసుకోవలసిన చర్యలపై ప్రజలకు ఎప్పటికప్పుడు అవగాహన కలిగించాలని వివిధశాఖల అధికారులకు కలెక్టర్ తెలిపారు. తీవ్రమైన ఎండ, వడదెబ్బను ఎదుర్కొనేందుకు ప్రజలు చెయవలిసినవి, చేయకూడని జాగ్రత్తలను తెలిపే పోస్టర్, అలాగే వేసవిలో పశుసంరక్షణ కి సంబందించిన పోస్టర్‌లను ఈ సందర్భంగా కలెక్టర్, వివిధ శాఖల అధికారులతో కలిసి ఆవిష్కరించారు. సమావేశంలో డీసీపీ రాజమహేంద్ర నాయక్, అదనపు కలెక్టర్ బెన్‌షాలోమ్, ఏసీపీ పండరి చేతన్, జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి, డిఆర్డీఓ, జిల్లా వ్యవసాయ అధికారి, విద్యుత్‌శాఖ ఎస్ఈ, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# క్రీస్తుజ్యోతి కళాశాలలో టెక్నోజీల్-2026పోస్టర్ ఆవిష్కరణ

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**



జనగామ జిల్లా యశ్వంతాపూర్ గ్రామంలోని క్రీస్తుజ్యోతి ఇంజనీరింగ్ కళాశాలలో టెక్నోజీల్-2026 పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని కళాశాల డైరెక్టర్ రెవ. ఫాదర్ డి. విజయపాల్‌రెడ్డి కళాశాల ప్రిన్సిపాల్, కన్వీనర్‌తోపాటు అధ్యాపకుల ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఫాదర్ డి. విజయపాల్‌రెడ్డి మాట్లాడుతూ తమ కళాశాలలో జరుగనున్న టెక్నోజీల్-2026 ఈనెల 28, 30వ తేదీలలో అనేక సాంకేతిక సాంస్కృతిక కార్యక్రమాలను ప్రారంభంగా ఫ్లాష్‌మాబ్‌తో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతీ సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా టెక్నోజీల్-2026 సాంకేతిక, సాంస్కృతిక కార్యక్రమాలతో రూపుదిద్దుకుంటున్నదని, కళాశాలలోని అందరు విద్యార్థులు ఈ కార్యక్రమాలలో పాల్గొనేందుకు ఉత్సాహాన్ని కనబరుస్తున్నారని తెలిపారు. 30వ తేదీన నిర్వహించే మెగా ఈవెంట్‌లోని లైవ్‌మ్యూజిక్, ఫ్యాషన్ షో, ఇతర కళాశాలల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకర్షణీయంగా జరుగనున్నాయని కన్వీనర్ డాక్టర్ పి.యు అనిత, కోకన్వీనర్‌లు అమరేందర్, వంశీకృష్ణ తెలియచేశారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ విజయపాల్‌రెడ్డితోపాటు ప్రిన్సిపాల్ చంద్రశేఖర్‌రెడ్డి, కన్వీనర్ అనిత, కో కన్వీనర్లు అమరేందర్, వంశీకృష్ణ, కళాశాల విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారని తెలిపారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియకు సహకారం అందించాలి

**- జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా**

**జనగామ టౌన్, మార్చి 26 ప్రభాతవార్త :**



స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) మ్యాపింగ్ ప్రక్రియను విజయవంతంగా పూర్తిచేయ డానికి రాజకీయ పార్టీల ప్రతినిధులు పూర్తి సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. గురువారం ఎస్ఐఆర్ ప్రక్రియపె గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎస్ఐఆర్ మ్యాపింగ్ ప్రక్రియను పారదర్శకంగా, ఖచ్చితంగా పూర్తిచేయడానికి రాజకీయ పార్టీల ప్రతినిధులు బూత్ లెవెల్ ఏజెంట్ల జాబితాలను వెంటనే సమర్పించాలని సూచించారు. క్షేత్రస్థాయిలో బూత్ లెవెల్ అధికారులు మ్యాపింగ్ ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించేందుకు, రాజకీయ పార్టీల సహకారం ఎంతో అవసరమని పేర్కొన్నారు. త్వరలో నిర్వహించబోవు (ఎస్.ఐ.ఆర్) స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ గూర్చి ఎలక్షన్ సూపరింటెండెంట్ రాజకీయ పార్టీ ప్రతినిధులకు వివరించారు. ఇందులో భాగంగా బూత్ లెవెల్ ఆఫీసర్లు, జిల్లాలోని వారి పరిధిలోగల బూత్‌లలో ప్రతి ఇంటింటికి వస్తారని వారితో ఒక జత ఎన్యుమరేషన్ ఫారంని తీసుకువచ్చి ప్రతీఓటరు వివరాలు అడిగి తెలుసుకుని వాటిని తగు సమాచారంతో నింపి, ఒక ప్రతిని వారి వెంట తీసుకొని మరొక ప్రతిని ఓటరుకు అందజేస్తారన్నారు. ఈ సమావేశంలో ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ శ్రీధర్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## జనగామ వార్త



### పాఠశాలలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి



**తరిగొప్పుల, మార్చి 26 ప్రభాతవార్త :**

క్షేత్రస్థాయి ఆకస్మిక తనిఖీలలో భాగంగా తరిగొప్పుల మండలంలోని పిఎంశ్రీ ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలను జిసిడిఓ గౌసియా బేగం గురువారం సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణ, మరుగుదొడ్లను, విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం, నీటి సౌకర్యాలను పరిశీలించి, మధ్యాహ్నభోజన నిర్వాహకులకు వంటపాత్రలను పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. పాఠశాలలోని పలురికార్డులను పరిశీలించి ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్‌చార్జి హెచ్ఎం పాలెపు విజయ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు. ప్రధానోపాధ్యాయురాలు పాలెపు విజయ, ఉపాధ్యాయులు యూసఫ్ పాషా, అమర్నాథ్, పద్మ కవిత, శ్రీనివాస్ రవి శ్రీనివాస్ సిఆర్పి మహాలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

### సీసీరోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించిన సర్పంచ్



**నర్మెట, మార్చి 26 ప్రభాతవార్త :**

నర్మెటలో ఎస్సీకాలనీలో 7వ వార్డులో ఎన్ఆర్ఈజీఎస్ పథకంకింద 3లక్షలు మంజూరు కాగా, సిసిరోడ్డు పనులు, అలాగే 15ఫైనాన్స్ నిధులు ద్వారా 2లక్షలు మంజూరైన మురికి కాలువ నిర్మాణ పనులను గురువారం సర్పంచ్ గోపగోని శ్రీధర్‌గౌడ్ ప్రారంభించారు. ప్రజలకు మెరుగైనరోడ్లు రవాణా సౌకర్యం కల్పించడానికి చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కొలెపాక స్వామి, వార్డు సభ్యులు గుర్రాల పద్మ దయాకర్‌రెడ్డి, చెప్యాల మహీపాల్‌రెడ్డి, పాతూరి ప్రశాంత్ రెడ్డి, కొలెపాక యాదగిరి, పులి రేణుక, కొన్నే యాదలక్ష్మీ, నాయకులు చెప్యాలవిజయ్, గొట్టే రాజశేఖర్, కొలెపాక మల్లేశం, పోచయ్య కృష్ణ రజనీకాంత్, గడ్డం మల్లయ్య, పులి బాబు, చంటి తదితరులు పాల్గొన్నారు.

### మాజీసర్పంచ్ కుటుంబానికి ఝాన్సీరెడ్డి పరామర్శ

**దేవరుప్పుల, మార్చి 26 ప్రభాతవార్త :**



గొల్లపల్లి గ్రామానికి చెందిన మాజీసర్పంచ్, విశ్రాంత ఉపాధ్యాయులు ఆకవరం నర్సింహారెడ్డి అనారోగ్యంతో బుధవారం మరణించగా, విషయం తెలుసుకున్న పీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి గురువారం నర్సింహారెడ్డి స్వగృహానికి వెళ్లి ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఝాన్సీ రెడ్డి పరామర్శించి సానుభూతి వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తిలో పనిచేసిన నరసింహారెడ్డి ఎంతోమంది విద్యార్థులను తీర్చిదిద్దడమే కాకుండా, గ్రామ సర్పంచిగా గ్రామఅభివృద్ధి కోసం అనేక సేవలు చేశారని కొనియాడారు. గ్రామానికి ఆయన చేసిన సేవలను గ్రామ ప్రజలు మరిచిపోరని నరసింహారెడ్డి చిరస్మరణీయుడిగా ఉంటారన్నారు. ఈ కష్ట సమయంలో కాంగ్రెస్ పార్టీ నరసింహారెడ్డి కుటుంబానికి అండగా నిలబడుతుందన్నారు. కార్యక్రమంలో కాడబోయిన గణేష్, తోటకూరి పాండు, కృష్ణ, పాల్గొన్నారు.




# నర్సంపేట పట్టణాన్ని పారిశుద్ధ్య రహితంగా తీర్చిదిద్దుతాం

**నర్సంపేట,మార్చి 26,ప్రభాతవార్త**

ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహకారంతో నర్సంపేట పట్టణాన్ని పారిశుద్ధ్య రహితంగా తీర్చిదిద్దుతామని మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మీ రామానంద్ అన్నారు.గురువారం మున్సిపల్ యంత్రాంగంతో 24వ వార్డులో మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మీ రామానంద్ ,మున్సిపల్ కమిషనర్ కాటం భాస్కర్,స్థానిక వార్డు కౌన్సిలర్,నర్సంపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బత్తిని రాజేందర్ సందర్శించారు.24వ వార్డులో గౌరవ ఎమ్మెల్యే సహకారంతో జరుగుతున్న అభివృద్ధి పనులను,పారిశుధ్యం, మెరుగైన సిసి రోడ్లకై,మరియు డ్రైనేజీ వ్యవస్థను వారు



పరిశీలించారు.రానున్న వేసవికాలంలో నీటి ఎద్దడి లేకుండా చేస్తామని అవసరమున్న చోట నూతన బోర్లు వేసి మోటర్లు అమర్చుతామని ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చేస్తామని అన్నారు.అదేవిధంగా వార్డులోని జీడయ్య పల్లె ప్రాథమిక పాఠశాలను పరిశీలించారు.పాఠశాలకు అవసరమైన నిధులు కేటాయించి మెరుగైన వసతులు కల్పిస్తామని అన్నారు.ప్రతి వార్డును పారిశుద్ధ్య రహితంగా తీర్చిదిద్దుతామని,మున్సిపల్ అధికారులు మరియు మున్సిపల్ సిబ్బంది సమన్వయంతో పని చేయాలని ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులను త్వరగా పరిష్కరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో 17వ కౌన్సిలర్ అయూబ్ ఖాన్,కాంగ్రెస్ నాయకులు కొల్లూరి మధుకర్ ,కార్యకర్తలు,వార్డు ప్రజలు,మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కళాశాలల బంద్ జయప్రదం

**నర్సంపేట,మార్చి 26,ప్రభాతవార్త**

ఫీజు రియంబర్స్మెంట్,స్కాలర్షిప్లను విడుదల చేయాలని విద్యారంగానికి అధిక నిధులు కేటాయించాలని,బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ పెండింగ్ నిధులను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పిడిఎస్యు ఆధ్వర్యంలో గురువారం జరిగిన కళాశాలల బంద్ జయప్రదం నర్సంపేట డివిజన్ కేంద్రంలో ఉన్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల బందులో భాగంగా విద్యార్థులతో నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఉద్దేశించి పిడిఎస్యు జిల్లా అధ్యక్షులు గుర్రం అజయ్



మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే పెండింగ్లో ఉన్న ఫీజు రీయంబర్స్మెంట్ స్కాలర్షిప్ విడుదల చేస్తామని హామీ ఇచ్చింది. ప్రతి సంవత్సరం రెగ్యులర్గా రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ ఇస్తామని చెప్పింది.విద్యారంగానికి 15 నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చింది.ఆ మేరకు ఎన్నికల మేనిఫెస్టోలో కూడా చేర్చింది. అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు గడుస్తుంది అయినా నేటికి పెండింగ్లో ఉన్న ఫీజు రీయంబర్స్మెంట్ స్కాలర్షిప్ విడుదల చేయడం లేదు అన్నారు.దాదాపు పదివేల కోట్ల స్కాలర్షిప్ రియంబర్స్మెంట్ పేద విద్యార్థులకు ఇవ్వవలసి ఉంది.ఇప్పటివరకు పెట్టిన బడ్జెట్లలో విద్యారంగానికి అతి స్వల్ప నిధులు కేటాయించింది.ఇటీవలే మార్చి 20వ తారీఖున రాష్ట్ర ప్రభుత్వం పెట్టిన బడ్జెట్ లో కూడా కేవలం విద్యారంగానికి రాష్ట్ర బడ్జెట్లో 8.2 నిధులు మాత్రమే కేటాయించిందన్నారు.ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు చంద్రబోస్, ఉషా కిరణ్, సందీప్, శ్రీకాంత్, అనిల్, షఫీనా, పూజ,అభినయ,అఖిల,తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి సీతక్కను కలిసిన అంగన్వాడి యూనియన్ నాయకులు

**నర్సంపేట,మార్చి 26,ప్రభాతవార్త**

అంగన్వాడీ కేంద్రాలకు ఒక పూట నిర్వహణ కోసం జీవో వెంటనే విడుదల చేయాలని కోరుతూ మహిళా అభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖా మాత్యులు సీతక్కని హైదరాబాదులోని ప్రజా భవన్లో తెలంగాణ అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్( బిఆర్టియు) రాష్ట్ర అధ్యక్షురాలు నల్లా భారతి నేతృత్వంలో ప్రతినిధి బృందం కలిసి వినతి పత్రం అందించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోసం జాయింట్ మీటింగ్ పెడతామని,ఎలాంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని తెలిపి సానుకూలంగా స్పందించారు.ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు నల్ల భారతి మాట్లాడుతూ



అంగన్వాడి కేంద్రాలలో 5 సంవత్సరాలలోపు పిల్లలకు పూర్వ ప్రాథమిక విద్య అందిస్తున్నా మని, ప్రభుత్వ పాఠశాలవలె అంగన్వాడి కేంద్రాలకు కూడా ఒక పూట నిర్వహించుకో వడానికి జీవో జారీ చేయాలని మే నెలలో టిహెచ్ఆర్ ఇవ్వడానికి అనుమతి ఇచ్చి మే నెల మొత్తం సెలవులు ఇవ్వాలని కోరారు.2024-25 సంవత్సరంలో రిటైర్మెంట్ అయిన టీచర్స్ అండ్ హెల్పర్స్ కు రిటైర్మెంట్ బెనిఫిట్స్,పెన్షన్స్ సౌకర్యం వెంటనే చెల్లించాలి అని,ఖాళీగా ఉన్న అంగన్వాడీ టీచర్ అండ్ ఆయా పోస్టులను వెంట నే భర్తీ చేయాలని,రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ టీచర్స్ కి ఇచ్చిన మాట ప్రకారం 18 వేల వేతనం అమలు చేయాలని కోరారు.సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని మరోసారి విజ్ఞప్తి చేశారు.మంత్రిని కలిసిన అనంతరం మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ కార్యాలయంలో జెడి అడ్మిన్ అకేశ్వర్ రావు, జెడి మోతిని కలిసి సమస్యల గురించి చర్చించడం జరిగింది. మంత్రిని అధికారులను కలిసిన వారిలో యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.రమా తార, కోశాధికారి ఎం.వేదవతి, రాష్ట్ర నాయకులు ఎల్లమ్మ, రజిత,శిరీష ఉన్నారు.

## 29న రెండు జిల్లాల స్థాయి చెస్ పోటీలు

**నర్సంపేట,మార్చి 26,ప్రభాతవార్త**

కొత్తగూడెంలోని గీతాంజలి పబ్లిక్ స్కూల్ నందు ఈనెల 29వ తేదీన భద్రాద్రి కొత్తగూడెం,వరంగల్ జిల్లాల స్థాయి చెస్ పోటీలు నిర్వహించినట్లు గీతాంజలి స్కూల్ చైర్మన్ డా.వేముల పల్లి సుబ్బారావు తెలిపారు.ఈ పోటీల్లో గెలుపొందిన విజేతలకు 30 ట్రోఫీలను పాటు ప్రతి ఒక్క క్రీడాకార్డుకి మెడల్స్,సర్టిఫి



కెట్స్ అందజేయు న ్ ై ట ు ్ల తెలిపారు.ఇందులో 15 బాలికలకు 15 బాలురకు,అందులో అండర్ 15 అండర్ 12 అండర్ 9 విభాగంలో వారికి బహుమతులను అందజేస్తారు.ఈ పోటీలు స్విస్ లీగ్ పద్ధతిలో జరుగుతాయని ఇంటర్నేషనల్ చెస్ ప్లేయర్ సిహెచ్ గోపికృష్ణ గారు తెలిపారు. 9440162749, 9182225496 చేరవాణి నెంబర్లకు ఫోన్ చేసి తమ పేర్లను నమోదు చేసుకోవాల్సిందిగా డైరెక్టర్ ప్రవీణ్ కుమార్ తెలిపారు.ఈ పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులకు మధ్యాహ్నం భోజనం కల్పిస్తామని తెలిపారు. ఈ పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులు తమ ఓన్ చెస్ బోర్డ్స్ ను తమ వెంట తీసుకురాగలరని ఆదివారం ఉదయం 9 గంటల లోపు గీతాంజలి పబ్లిక్ స్కూల్ గౌతమ్ నగర్ కొత్తగూడెం రావాల్సిందిగా కోరారు. ఈ పోటీలలో ఓడిపోయిన గెలిచిన ప్రతి ఒక్కరు 5 రౌండ్లు ఆడవలసిందిగా చెస్ కోచ్ సిహెచ్.బిశ్వజిత్ కృష్ణ తెలిపారు.

## మాదన్నపేట రోడ్డు అభివృద్ధికి మహర్దశ

**నర్సంపేట,మార్చి 26,ప్రభాతవార్త**

ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి చొరవతో మాదన్నపేట రోడ్డు అభివృద్ధికి మహర్దశ వచ్చిందని మాదన్నపేట రోడ్డు వెడల్పు పనులను పరిశీలించిన మున్సిపల్ చైర్పర్సన్ పెండెం శ్రీలక్ష్మీరామానంద్ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి చొరవతో మాదన్నపేట రోడ్డు అభివృద్ధికి మార్గం సుగమమైంది అన్నారు.అతి త్వరలో రోడ్డు వెడల్పు పనులను పూర్తి చేసి మాదన్నపేట చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు రవాణా ఇబ్బందులు లేకుండా చేస్తామని,ముఖ్యంగా వర్షాకాలంలో ఎదురయ్యే బురద,గుంతల సమస్య నుండి విముక్తి కలిగిస్తామని అన్నారు.నర్సంపేట పట్టణ అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని తెలిపారు.వారి వెంట మున్సిపల్ కౌన్సిలర్స్ సలావుద్దీన్ అయూబ్ ఖాన్,శ్రీరామోజు



రోజా రాణి,మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ చేనేత ఐక్య వేదిక మీడియా రాష్ట్ర సెక్రటరీగా లింగమూర్తి

**నర్సంపేట,మార్చి 26,ప్రభాతవార్త**



తెలంగాణ చేనేత ఐక్య వేదిక మీడియా రాష్ట్ర సెక్రటరీగా నర్సంపేటకు చెందిన రాంపెల్లి లింగమూర్తి నియమితులయ్యారు.ఈ మేరకు హైదరాబాద్లో నిర్వహించిన కార్యక్రమంలో ఐక్య వేదిక అధ్యక్షుడు రాపోలు వీరమోహన్, ప్రధాన కార్యదర్శి మేడం రామకృష్ణ, కోశాధికారి రఘు చేతుల మీదుగా నియామక ఉత్తర్వులు అందుకున్నారు. ఈ సందర్భంగా రాపోలు వీరమోహన్ లింగమూర్తికి శుభాకాంక్షలు తెలిపారు.పద్మశాలీల శ్రేయస్సు కోసం కృషి చేయాలని కోరారు. అనంతరం లింగమూర్తి మాట్లాడుతూ తనకు బాధ్యతలు అప్పగించిన ఐక్య వేదిక పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు. మీడియా రాష్ట్ర సెక్రటరీగా బాధ్యతలు స్వీకరించిన లింగమూర్తి తనపై ఉంచిన నమ్మకం బాధ్యతను,నిబద్ధతను మరింత పెంచిందని లింగమూర్తి అన్నారు.పద్మశాలీల అభ్యున్నతికి పాటుపడతానని పేర్కొన్నారు.

## క్యాంపస్ ప్లేస్మెంట్ డ్రైవ్లో సత్తా చాటిన బాలాజీ కళాశాల విద్యార్థినిలు



**నర్సంపేట,మార్చి 26,ప్రభాతవార్త**

నర్సంపేట బాలాజీ మహిళా డిగ్రీ కళాశాలలో మార్చి 25న ఫ్లక్స్కాన్ అండ్ టిసిఎస్ టాటా ఎలక్ట్రానిక్స్ సంయుక్తంగా నిర్వహించిన క్యాంపస్ ప్లేస్మెంట్ డ్రైవ్లో కళాశాల వివిధ గ్రూపుల్లో ఫైనల్ ఇయర్ చదువుతున్న 70 మంది విద్యార్థినిలు తమ ప్రతిభా పాటవాలతో వివిధ రౌండ్స్ లో సత్తా చాటి ఉద్యోగాలను పొందారని కళాశాల ప్రిన్సిపల్ మోర్తాల రామరాజు గారు తెలిపారు. ఉద్యోగాలు పొందిన విద్యార్థులను అభినందించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ బాలాజీ మహిళా డిగ్రీ కళాశాలలో గత కొన్ని సంవత్సరాలుగా డిగ్రీ విద్యతోపాటు విద్యార్థులకు ఉద్యోగం పొందడానికి కావలసిన నైపుణ్యాల కోసం ప్రత్యేక క్లాసులు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.వివిధ కంపెనీలను సంప్రదించి కళాశాలకు రప్పించి ఉద్యోగ కల్పనలో విశేషంగా కృషి చేస్తున్న కళాశాల ప్లేస్మెంట్ విభాగాన్ని ఆయన కొనియాడారు.కళాశాల చేస్తున్న ఈ కృషికి పూర్తిస్థాయిలో మద్దతుగా ఉంటున్న తల్లిదండ్రులకు ప్రిన్సిపల్ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## రెస్టారెంట్లు,బార్లను తనిఖీ చేసిన పోలీసులు

**నర్సంపేట,మార్చి 26,ప్రభాతవార్త**



నర్సంపేట పోలీస్ మరియు సివిల్ సప్లైస్ వారి ఆధ్వర్యంలో నర్సంపేట లోని రెస్టారెంట్లు,బార్ అండ్ రెస్టారెంట్లు, హోటల్లలో తనిఖీలు నిర్వహించారు.ఇట్టి తనిఖీల్లో డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లను కమర్షియల్గా వినియోగిస్తున్న వారిని పట్టుకొని అట్టి సిలిండర్లను స్వాధీన పరచుకున్నారు.ఈ తనిఖీల్లో నర్సంపేట ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, ఎస్ఐ లు రవి కుమార్, అరుణ్, సివిల్ సప్లైస్ డి.టీ సంధ్యా రాణి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఇంట్లో వినియోగించాల్సిన గ్యాస్ సిలిండర్లను కమర్షియల్గా వినియోగిస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.

# పలిమెల ఖిచేయూతఖిలో అక్రమాల జాతర అర్హుల కళ్ళలో కన్నీరు

**అనర్హుల జేబుల్లోకి సర్కారు సొమ్ము..!**

**ప్రభుత్వ ఆదాయానికి భారీ గండి...**

**అర్హుల ఆవేదన.. అంతులేని నిరీక్షణ....**

**అధికారుల మోనం..!**

**క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టేనా..**

**పలిమెల, మార్చి 26, ప్రభాత వార్త**



ప్రభుత్వం పేదరిక నిర్మూలన కోసం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఖిచేయూతఖి పెన్షన్ల పథకం పలిమెల మండలంలో లక్ష్యం తప్పుతోంది. క్షేత్రస్థాయిలో సాగుతున్న ఖిబోగస్ఖి పెన్షన్ల దందా అసలైన అర్హుల నోటికాడ కూడును లాగేస్తోంది. ఒకవైపు అనర్హులు అడ్డదారిలో పెన్షన్లు పొందుతుంటే, మరోవైపు అన్ని అర్హతలు ఉండి కూడా గత పదేళ్ళు గా పెన్షన్ రాక పేదలు కార్యాలయాల చుట్టూ కాళ్లరిగేలా తిరుగుతున్నారు.

**ప్రభుత్వ ఆదాయానికి భారీ గండి...**

బోగస్ పెన్షన్ల వల్ల ప్రభుత్వ ఖజానాకు భారీగా నష్టం వాటిల్లుతోంది. మండలంలో అనర్హులైన వారు, ఇతర ప్రాంతాల్లో నివసించే వారు, ఆర్థికంగా స్థిరపడిన వారు కూడా రాజకీయ అండదండలతో లేదా అధికారుల పర్యవేక్షణ లోపంతో పెన్షన్లు పొందుతున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. నెలకు లక్షలాది రూపాయల ప్రజా ధనం తప్పుడు వ్యక్తుల చేతుల్లోకి వెళ్తోంది. ఈ అక్రమ పెన్షన్ల వల్ల ప్రభుత్వంపై అనవసర ఆర్థిక భారం పడి, ఇతర సంక్షేమ పథకాలకు నిధుల కొరత ఏర్పడే ప్రమాదం ఉంది.

**అర్హుల ఆవేదన.. అంతులేని నిరీక్షణ.....**

నిజమైన పేదలు, వృద్ధులు, వితంతువులు పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకుని ఏళ్లు గడుస్తున్నా ఫలితం ఉండటం లేదు. పెన్షన్ రాక, అధికారులను అడిగితే ఖిసర్వర్ సమస్యఖి లేదా ఖివెరిఫికేషన్ అవుతోందిఖి అనే పొడిపొడి సమాధానాలతో బాధితులు కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. ఈ పెన్షన్ డబ్బే ఆధారంగా బతికే ఎంతో మంది నిరుపేద కుటుంబాలు ప్రస్తుతం మందులకు, పూట గడవడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయి. “అనర్హులకు అప్పనంగా ఇస్తుంటే, మాకు మాత్రం మొండి చేయి చూపిస్తున్నారు“ అని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**అధికారుల మోనం.. క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టేనా?....**

స్థానిక అధికారులు బోగస్ పెన్షన్ల పై ప్రత్యేక దృష్టి పెట్టడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. క్షేత్రస్థాయిలో సరైన విచారణ చేపడితే వాస్తవాలు వెలుగులోకి వస్తాయని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అధికారులు వెంటనే స్పందించి మండలవ్యాప్తంగా పెన్షన్ల జాబితాను రీవెరిఫికేషన్ చేయాలి. బోగస్ కార్డులను వెంటనే రద్దు చేసి, వెయిటింగ్ లిస్టులో ఉన్న అసలైన అర్హులకు తక్షణమే పెన్షన్ అందేలా చర్యలు తీసుకోవాలి. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టక తప్పదని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# ప్రభుత్వాలు మారిన మారని సింగరేణి కార్మికుల బ్రతుకులు

**ఏ ఐ ఎఫ్ టి యు రాష్ట్ర నాయకులు చంద్రగిరి శంకర్**

**భూపాలపల్లిరూరల్, మార్చి 26, ప్రభాతవార్త**



ప్రభుత్వాలు మారిన సింగరేణి కార్మికుల బ్రతుకులు మారడం లేదని, ఇన్కమ్ టాక్స్ పేరుతో కార్మికుడిని నిలువు దోపిడి చేస్తున్నారని ఏఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు చంద్రగిరి శంకర్ అన్నారు. చంద్రగిరి శంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ దేశానికి వెలుగులు పంచే సింగరేణి ... ఎన్ని ప్రభుత్వాలు మారినా కార్మికులకు జీవితాల్లో మాత్రం వెలుగులు నింపడం లేదని అన్నారు. ఇన్కమ్ టాక్స్ పేరుతో కార్మికులు సంవత్సర వేతనంలో నాలుగు నెలల వేతనం మొత్తం కూడా ఇన్కమ్ టాక్స్ రూపంలో కట్టడం జరుగుతుందని, సింగరేణి సంస్థ గత రెండు సంవత్సరాల నుండి సిఎంపిఎఫ్ చిట్టిలను కూడా ఇవ్వడం మానేసిందని, దీనివల్ల కార్మికుల గరిష్ట వేతనం నుండి ఎంత మొత్తంలో ఇన్కమ్ టాక్స్ మిగతా టాక్స్ లకు చెల్లిస్తున్నామో తెలియడం లేదంటూ ఆవేదన వ్యక్తం చేశారు. గత కెసిఆర్ ప్రభుత్వం అసెంబ్లీ లో ఇన్కమ్ టాక్స్ రద్దు పై బిల్లు ప్రవేశపెట్టి ఆమోదించి కేంద్రానికి పంపించిన ఇంతవరకు కేంద్ర ప్రభుత్వం దానిపై చర్యలు తీసుకోలేదని అన్నారు. ఎక్కడ వేసినా గొంగడి అక్కడే ఉన్న చందం గా ఉన్నదని, ఇకనైనా కేంద్ర బీజేపీ, రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వాలు స్పందించి ఇన్కమ్ టాక్స్ రద్దుకై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

# సోనియాగాంధీ కోలుకోవాలని సాయిబాబా ఆలయంలో పూజలు

**మహబూబాబాద్ టౌన్, మార్చి26, ప్రభాతవార్త:**



జాతీయ కాంగ్రెస్ పార్టీ అధినేత సోనియాగాంధీ ఇటీవల అస్వస్థతకు గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నేపథ్యంలో గురువారం టీపీసీసీ ఎస్టీ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ గుగులోతు వెంకట్‌నాయక్ పట్టణంలోని సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో సోనియాగాంధీ పాత్ర ఆమోఘమైందని, రాష్ట్ర ప్రజలు సోనియాగాంధీ పట్ల కృతజ్ఞతా అభిమానాలతో ఉన్నారని అన్నారు. సోనియాగాంధీ వెంటనే కోలుకొని దేశ క్రియాశీల రాజకీయాల్లో తనదైన పాత్ర పోషించాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం.డి అరుణ్, తేజావత్ శంకర్‌నాయక్, ఎస్.కె గఫూర్, రాంబాబు, వెంకన్న, శివ, శ్రీహరిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కోదండ సీతారాముల కళ్యాణోత్సవానికి భక్తులు తరలిరావాలి

**-ఆలయ అర్చకులు సుదర్శన చార్యులు**

**బయ్యారం, మార్చి26, ప్రభాతవార్త:**



బయ్యారం మండలకేంద్రంలో ప్రసిద్ధిగాంచిన శ్రీకోదండ సీతారామచంద్రస్వామి ఆలయంలో లోకకళ్యాణార్థం నేడు జరిగే సీతారాముల వారి కళ్యాణ ఉత్సవానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆలయ కమిటీ, అర్చకులు సుదర్శన చార్యులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉదయం పది గంటలకు ఎదుర్కోళ్లు, 12గంటల 5నిమిషాలకు శుభముహూర్తంలో శ్రీ కోదండ సీతారామచంద్ర స్వామి కళ్యాణోత్సవం, మధ్యాహ్నం 12.45 కోదండరామ ఫంక్షన్ హాల్లో అన్నప్రసాదం వితరణ కార్యక్రమం జరుగుతాయని ఆలయ కమిటీ తెలిపారు. ప్రతి సంవత్సరం శ్రీరామనవమి పండుగ జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందని, ఈ వేడుకలను చుట్టప్రక్కల గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకుంటారని సుదర్శన చార్యులు తెలిపారు.

# సీసీ రోడ్డు పనులు ప్రారంభం

**చిన్నగూడూరు, మార్చి26, ప్రభాతవార్త:**

చిన్నగూడూరు మండలకేంద్రంలోని యాదవ బజార్‌లో సీసీ రోడ్డు పనులను గురువారం సర్పంచ్ బత్తెం రమేష్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు గంగాధరి అనిల్, సుమన్, శేఖర్, గాడిపల్లి శ్రీను, యాకన్న, పాషా, శ్రీను, లోకేష్, సురేష్ గ్రామస్థులు పాల్గొన్నారు.



# జయశంకర్ వార్త

**భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు**

# మెగా హెల్త్ క్యాంప్

**మొగుళ్లపల్లి, మార్చి26, ప్రభాత వార్త:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా తేదీ 28 మార్చి శనివారం రోజున మండల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావడానికి గాను శనివారం రోజున ఉదయం 9.00 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు మల్టీ స్పెషాలిటీ మెగా హెల్త్ వైద్య శిబిరం నిర్వహించన్నుట్లు వైద్యాధికారిణి డాక్టర్ నాగరాణి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిబిరంలో డెంటల్, ఆప్తలిమిక్, ఆర్థోపెడిక్, జనరల్ మెడిసినన్, పీడియాట్రిక్, గైనక్ సంబంధిత వైద్య నిపుణులు వస్తారని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

# బహిరంగ సభను విజయవంతం చేయాలి

**భూపాలపల్లి రూరల్, మార్చి 26, ప్రభాతవార్త**



భూపాలపల్లి పట్టణంలో ఈ నెల 28 న నిర్వహించనున్న భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం సెంట్రల్ జాయింట్ సెక్రెటరీ రత్నం అవినాష్ కోరారు. భూపాలపల్లి పట్టణంలోని టీబీజీకేఎస్ కార్యాలయంలో గురువారం సాయంత్రం పోస్టర్ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి కార్మికుల సంక్షేమం, హక్కుల పరిరక్షణ కోసం తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఆధ్వర్యంలో భూపాలపల్లి పట్టణంలో భారీ బహిరంగ సభను నిర్వహించడం జరుగుతుందని ఈ సభకు టిఆర్ఎస్, టీబీజీకే ఎస్ కు చెందిన అగ్ర నాయకులు హాజరవుతున్నందున కార్మికులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యను హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు అన్నాడి మల్లారెడ్డి, వెంకటరాజ్యం, వంశీ, కాగితపు సురేష్, కిషన్, లక్ష్మణ్, కిరణ్, సంతోష్ చర్చలు పాల్గొన్నారు.

# అవార్డ్ గ్రహీతకు సన్మానం

**భూపాలపల్లి రూరల్, మార్చి 26, ప్రభాతవార్త**

ఘనపురం మండలం చెల్పూర్ శ్రీ వినాయక శ్రీనివాస వెల్ఫేర్ సొసైటీ బస్టాండ్ ఆధ్వర్యంలో జాతీయ అవార్డు గ్రహీత ను సన్మానించారు. వ్యవస్థాపక అధ్యక్షులు అయిత రమేష్ అధ్యక్షులు పుట్టపాక కిరణ్, ఘనపురం సబ్ ఇన్స్పెక్టర్ అశోక్ తదితరులు బస్టాండ్ సొసైటీ ఉపాధ్యక్షులు దుంప. నర్సయ్య కు కొండా లక్ష్మణ్ బాపూజీ జాతీయ సేవా రత్న అవార్డు వచ్చిన సందర్భంగా ఘనంగా సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు మూదురుకొల్ల రమేష్, ఎడ్ల శ్రీనివాస్ ,ముప్పిడోజు శ్రీనివాస్ , చక్రపు వెంకటేశ్వర్లు, వర్కింగ్ ప్రెసిడెంట్ ఆవుల శంకర్‌క్యాషియర్ పాత రవీందర్, సహాయ కార్య దర్శులు హైగ్రీవ చారి , పట్టెం బద్రయ్య ప్రచార కార్యదర్శి కునారపు రఘు పాల్గొన్నారు..



# కొత్తపేటలో ప్రాణాలు తీస్తున్న గుడుంబా

**-అమ్మకాలపై ప్రశ్నించిన విలేకరిపై దాడికి యత్నం**

**-గ్రామాల్లో పెరుగుతున్న గుడుంబా దుకాణాలు**

**-అధికారుల పర్యవేక్షణ కరువు**

**బయ్యారం, మార్చి26, ప్రభాతవార్త:**

పల్లెల్లో గుడుంబా గుప్పుమంటోంది. మారుమూల గ్రామాలు, గిరిజన తండాల్లో గుట్టుచప్పుడు కాకుండా సారా తయారుచేస్తున్నారు. అబ్కారీ అధికారుల పర్యవేక్షణ కొరవడటంతో పల్లెల్లో నాటు సారా ఏరులై పారుతుంది. బయ్యారం మండలం కొత్తపేట పంచాయతీలో గుడుంబా అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి. గుడుంబా అమ్మకాలు చెయ్యొదంటూ ప్రశ్నించిన విలేఖరిపై దాడి చేయడానికి ప్రయత్నించిన గుడుంబా వ్యాపారులు. కొత్తపేట గ్రామంలో చిన్నచిన్న దుకాణాల్లో నాటు సారాయి అమ్మకాలను



కొందరు తమ ప్రవృత్తిగా కొనసాగిస్తున్నారు. పూరి గుడిసెల్లో బట్టీలను పెట్టి దొంగచాటుగా సారాయిని కాస్తుంటారు. సారాయిని ప్లాస్టిక్ ప్యాకెట్‌లో నింపి గ్రామ సరిహద్దుల్లో ఇటుక బట్టీల కూలీలకు విక్రయాలు సాగిస్తున్నారు.

**-మద్యం అధిక ధరలతో..**

మద్యం ధరలు అధికంగా ఉండడంతో పేదలు గుడుంబా వైపు మొగ్గుచూపుతున్నారు. ఒక్కోసారి ప్యాకెట్ తక్కువ ధరలకే లభించడంతో ధరలు అధికంగా ఉన్నా మద్యాన్ని కొనలేక కూలీ పనులు చేసుకునే వారు సారాయికి బానిసలవుతున్నారు. తక్కువ ధరలకు దొరుకుతుందని హానికర పదార్థాలతో తయారుచేస్తున్న విషయం గమనించక నాటు సారాను త్రాగుతూ పేద ప్రజలు తమ ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు.

**-ముందు కిరాణం.. వెనుక సారాయి అమ్మకాలు:**

మండలంలో మారుమూల అటవీ ప్రాంత గ్రామాల్లోని కిరాణ దుకాణాలు మత్తును ఎక్కించే కేంద్రాలుగా మారుతున్నాయి. ముందు కిరాణం వస్తువులు విక్రయిస్తుండగా వెనుక గుడుంబా, మద్యం విక్రయిస్తున్నారు. 180ఎం.ఎల్ గుడుంబా బాటిల్ రూ.30చొప్పున లభిస్తుండడంతో వృద్ధులు, యువకులు సైతం దీనికి అలవాటు పడుతున్నారు. తక్కువ ధరకు దొరుకుతుండడంతో ఎక్కువగా త్రాగుతున్నారు. కొత్తపేట, నామలపాడు ప్రాంతాల్లో ఉపాధి కోసం ఇతర రాష్ట్రాల నుండి వలస వచ్చిన కార్మికులు సైతం దీనికి బానిసలుగా మారుతున్నారు.

**-దాడులకు దూరంగా ఎక్సైజ్ అధికారులు:**

గుడుంబా నిర్మూలనకు జిల్లా పోలీసు యంత్రాంగం ఎక్కడిక్కడ కట్టడి చేస్తున్నప్పటికీ నిత్యం తనిఖీ చేయాల్సిన ఎక్సైజ్ శాఖ అధికారులు మాత్రం దాడులకు దూరంగా ఉంటున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి.

మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

## జిల్లా కలెక్టర్‌ను కలసిన నియోజకవర్గ నాయకులు

**బయ్యారం, మార్చి26, ప్రభాతవార్త:**



ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యే కోరం కనకయ్య సతీమణి కోరం లక్ష్మి, కొత్తపేట సర్పంచ్ భూక్య ప్రవీణ్‌నాయక్, ఇల్లందు మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబుతో కలసి మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ స్నేహశబరీష్‌ను గురువారం మర్యాదపూర్వకంగా కలసి శాలువాతో ఘనంగా సత్కరించినట్లు కొత్తపేట సర్పంచ్ ప్రవీణ్‌నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా బయ్యారం, గార్ల మండలంలోని పలు ప్రజా సమస్యల పరిష్కారం కోసం వారంతా కలెక్టర్‌ను కలసినట్లు తెలిపారు.

## ఆశాలకు ఉద్యోగ భద్రత కల్పించాలి

**చిన్నగూడూరు, మార్చి26, ప్రభాతవార్త:**



ఆశా వర్కర్లకు కనీస వేతన చట్టాన్ని అమలు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని సిఐటియు జిల్లా నాయకులు గునిగంటి మోహన్ డిమాండ్ చేశారు. గురువారం మండలకేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి సంబందిత వినతిపత్రాన్ని అందజేసి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆశా వర్కర్లు గత 16రోజుల నుండి సమ్మె చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడంలేదన్నారు. ఆశాలకు పెన్షన్ సౌకర్యం కల్పించాలన్నారు. మూడు నెలల నుండి వేతనాలు లేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం మండల కేంద్రంలో ర్యాలీగా వెళ్లి ఇంచార్జ్ ఎంపీడీవోకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు అనసూర్య, ఉపేంద్ర, పద్మ, సరోజ, కల్పన తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు శాంతిభద్రతలకు సహకరించాలి

**-చిన్నగూడూరు ఎస్సై ప్రవీణ్‌కుమార్**

**చిన్నగూడూరు, మార్చి26, ప్రభాతవార్త:**



మండలంలోని అన్ని గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి ప్రజలు శాంతి భద్రతలకు సహకరించాలని చిన్నగూడూరు ఎస్సై ప్రవీణ్‌కుమార్ అన్నారు. గురువారం మండలకేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సదస్సులో ఎస్సై మాట్లాడుతూ ప్రతి గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటుతో పాటు నిఘా నియంత్రణ కోసం గ్రామస్థుల సహకారంతో సర్పంచ్‌లు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, అదే విధంగా ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలని, యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఇంచార్జ ఎంపీడీవో రజిని, కాంగ్రెస్ మండలపార్టీ అధ్యక్షుడు మారబోయిన వెంకటేశ్వర్లు, సర్పంచ్‌లు కమలాకర్, రమేష్, ఆయుబ్‌పాషా, ఆయా గ్రామాల కార్యదర్శులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## హుస్సేన్‌నాయక్‌కు పరామర్శ

**మహబూబాబాద్ అగ్రికల్చర్, మార్చి26, ప్రభాతవార్త:**



జాతీయ ఎస్టీ కమిషన్‌సభ్యులు జాటోతు హుస్సేన్‌నాయక్ తండ్రి లచ్చ నాయక్ ఇటీవల మరణించగా గురువారం జరిగిన దశదినకర్మంలో బంజరా వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు వి ఎన్ నాయక్, కార్పోరేటర్ రవినాయక్, రాజునాయక్, శ్రావణ్‌కుమార్‌లు పాల్గొని లచ్చునాయక్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం హుస్సేన్‌నాయక్‌ను పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. వారి వెంట పల్లవి, అనసూర్య, జగరాంనాయక్, గబ్బర్‌సింగ్, బిక్షపతి, రాజేష్, రాజేందర్‌లు ఉన్నారు.

## సాయిబాబా ఆలయంలో మహాఅన్నదానం

**మహబూబాబాద్ టౌన్, మార్చి26, ప్రభాతవార్త:**

మహబూబాబాద్ మున్సిపాలిటి పరిధిలోని స్థానిక సాయిబాబా ఆలయంలో గురువారం మహాఅన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ జ్యోతిరమేష్, 19వ వార్డు కౌన్సిలర్ చిదిరాల అరుణజ్ఞానేశ్వర్‌ను, 34వ వార్డు గుండా రాజశేఖర్ లను అన్నదాన కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా శాలువాతో సత్కరించారు. అన్నదాన కమిటీ ఆధ్వర్యంలో వెయ్యిమందికి అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కుంచాలపు నారాయణమూర్తి, కర్లపాటి కృష్ణారావు, ప్రేమ్‌చంద్‌వ్యాస్, శ్రీరంగం కృష్ణమూర్తి, పుల్లకాండ వేణుగోపాల్‌రావు, వెంకటేశ్వర్లు, కామేశ్వరరావు, జనార్ధన్, మహేందర్, నర్సింహారావు, జనార్ధన్‌లు పాల్గొన్నారు.



## యువతి అదృశ్యంపై కేసు నమోదు

**గార్ల, మార్చి26, ప్రభాతవార్త:**



మండలంలోని అంజనాపురం గ్రామంలో యువతి అదృశ్యంపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై సాయికుమార్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని కిష్టాపురం గ్రామ పంచాయతీకి చెందిన గంగావత్ హన్మంతు కుమార్తె గంగావత్ భాగ్యశ్రీ ఖమ్మంలోని ఒ కళాశాలలో డిగ్రీ చివరి సంవత్సరం చదువుతుంది. ఈ నెల 25న కుమార్తెను ఇంటి వద్ద ఉంచి కుటుంబ సభ్యులు వ్యవసాయ పని ముగించుకొని తిరిగి ఇంటికి వచ్చే సరికి కనిపించలేదు. రాత్రి సమయం వరకు చూసి బందువులకు ఫోన్ చేయగా ఎవరు కూడా తెలియదని చెప్పడంతో తన కుమార్తెను గుగులోతు చరణ్ అనే వ్యక్తి తీసుకెళ్లినట్లుగా అనుమానంగా ఉందని హన్మంతు పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## రైల్వేలైన్ కింద తీసుకున్న భూములకు నష్టపరిహారం చెల్లించాలి

**గార్ల, మార్చి26, ప్రభాతవార్త:**

గార్ల మండలంలోని మద్దివంచ రెవెన్యూ పరిధిలో 116,117 సర్వే నెంబర్ గల భూముల్లో మూడవ రైల్వే లైన్ కింద తీసుకున్న భూములకు తక్షణమే నష్ట పరిహారం ఇవ్వాలని ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి దేవేందర్ కోరారు. గురువారం సంబందిత వినతిపత్రాన్ని ఆర్డీవోకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్దివంచ గ్రామంలో తాతల, తండ్రుల నుండి సాగుచేసుకున్న భూములకు గత రెండు సంవత్సరాల క్రితం మండల రెవెన్యూ అధికారులు నోటీసులు ఇచ్చి మూడవ రైల్వేలైన్ కోసం భూములను ఇస్తే నష్టపరిహారం చెల్లిస్తామని రైతుల నుండి సంతకాలు తీసుకొని ఇప్పటి వరకు నష్టపరిహారం చెల్లించలేదన్నారు. తక్షణమే జిల్లా కలెక్టర్ చొరవ తీసుకొని రైతులకు నష్టపరిహారం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో గౌని మల్లేశం, శ్రీరాములు, బిక్షం, బాబు, మంగయ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



# డ్రగ్స్ ఫ్రీ గ్రామంగా చిన్ననాగారం..

## పాలకవర్గం ఏకగ్రీవ తీర్మానం

## గంజాయి రహిత గ్రామంగా తీర్చిదిద్దుతాం: సర్పంచ్ చెడుపాక సుజాత

*ఇనుగుర్తి, మార్చి 26, ప్రభాతవార్త:*

యువత భవిష్యత్తును కాపాడటమే లక్ష్యంగా ఇనుగుర్తి మండలంలోని చిన్ననాగారం గ్రామపంచాయతీ సామాజిక బాధ్యతలో సరికొత్త అధ్యాయాన్ని లిఖించింది. రోజురోజుకూ విస్తరిస్తూ యువత ప్రాణాలతో చెలగాట మాడుతున్న గంజాయి, డ్రగ్స్ వంటి మహమ్మారులను తమ గ్రామం దరిచేరనీయబోమని పాలకవర్గం ఏకగ్రీవంగా తీర్మానించింది. సర్పంచ్ చెడపాక సుజాత యాకయ్య అధ్యక్షతన గురువారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో పాలకమండలి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. స్థానిక ఎస్సై కరుణాకర్ ముఖ్య అతిథిగా హాజరైన ఈ సమావేశంలో యువత భవిష్యత్తు, గ్రామ భద్రత కోసం పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. గ్రామంలో ఎవరైనా గంజాయి లేదా డ్రగ్స్ విక్రయించినా, సేవించినా కఠిన చర్యలు తీసుకునేలా పోలీసులకు పూర్తి సహకారం అందించాలని తీర్మానించారు. ప్రమాదాల నివారణకు గ్రామస్తులంతా విధిగా ద్విచక్ర వాహనదారులు హెల్మెట్లు, కారు ప్రయాణికులు సీట్ బెల్టులు ధరించేలా అవగాహన కల్పించారు. దీనిపై గ్రామస్తులందరితో ప్రతిజ్ఞ చేయించారు. దొంగతనాలు, అవాంఛనీయ ఘటనలు జరగకుండా గ్రామ భద్రత కోసం ప్రధాన కూడళ్లలో త్వరలోనే సొంత ఖర్చులతో/పంచాయతీ నిధులతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సతీష్, పంచాయతీ కార్యదర్శి అనిల్ కుమార్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ స్ఫూర్తిదాయక నిర్ణయానికి బాధ్యులయ్యారు. ఆదర్శంగా నిలిచిన చిన్ననాగారం: ఎస్సై కరుణాకర్ "మత్తు పదార్థాల నిర్మూలన కేవలం పోలీసుల వల్లే సాధ్యం కాదని, ప్రజల భాగస్వామ్యం కూడా అవసరమని తెలిపారు. చిన్ననాగారం గ్రామపంచాయతీ తీసుకున్న ఈ నిర్ణయం ఇతర గ్రామాలకు ఆదర్శప్రాయం" అని కొనియాడారు. యువతను కాపాడు కుంటాం: సర్పంచ్ చెడుపాక సుజాత యాకప్పిల్లల ప్రవర్తనపై తల్లిదండ్రులు నిరంతరం నిఘా ఉంచాలని సర్పంచ్ సుజాత యాకయ్య సూచించారు. గ్రామస్తులందరి సహకారంతో చిన్ననాగారాన్ని ఆదర్శ, వ్యసన రహిత గ్రామంగా తీర్చిదిద్దుతామని స్పష్టం చేశారు.



## మృతుడి కుటుంబానికి అండగా ఉంటాం

## మున్సిపల్ చైర్మన్ తూనం శ్రావణ్ కుమార్

*తొర్రూరు మార్చి 26 ప్రభాతవార్త*

చేపల వేటకు వెళ్లి ప్రమాదవశాత్తు వల చిక్కుకొని మృతి చెందిన మత్స్య కార్మికుడు కుటుంబాన్ని ఆదుకుంటామని మున్సిపల్ చైర్మన్ తూనం శ్రావణ్ కుమార్ అన్నారు. పట్టణానికి చెందిన మత్స్య కార్మికుడు అలువాల మురళి గురువారం తొర్రూరు పెద్ద చెరువులో చేపల వేటకు వెళ్లి వల చిక్కుకొని మృతిచెందగా పట్టణ పార్టీ అధ్యక్షులు సోమ రాజశేఖర్, స్థానిక నాయకులతో కలిసి భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా చైర్మన్ శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ తొర్రూరు పెద్ద చెరువులో చేపల వేటకు వెళ్లి వలలో చిక్కుకొని ప్రమాదవశాత్తు మురళి మృతి చెందడం బాధాకరమన్నారు. పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, టిపిసిసి ఉపాధ్యక్షురాలు హనుమాన్ల ఝాన్సీ రెడ్డి సహకారంతో బాధిత కుటుంబాన్ని ఆదుకుంటామని తెలిపారు. మత్స్య శాఖ నుంచి పరిహారం అందేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో 10వ వార్డు కౌన్సిలర్ ముద్దసాని సురేష్, మాజీ వైస్ చైర్మన్ జీనుగ సురేందర్ రెడ్డి, నాయకులు తాళ్లపల్లి బిక్షం గౌడ్, వెలుగు మహేశ్వరి, చిదురాల రవి, జంజిరాల మనోహర్, తూర్పాటి రాంబాబు, చంటి తదితరులు పాల్గొన్నారు.



## లోక్ అదాలత్ ద్వారా పెండింగ్ కేసులు పరిష్కారం

## జూనియర్ సివిల్ కోర్టు తొర్రూర్ జడ్జి ది రాజ్ కుమార్

*నరసింహుల పేట మార్చి 26 ప్రభాతవార్త..*

లోక్ అదాలత్ ద్వారా పెండింగ్లో ఉన్న కేసులన్నింటికీ పరిష్కారానికి ఎంతో తోడ్పడుతుందని జూనియర్ తొర్రూర్ సివిల్ కోర్టు జడ్జి ది రాజ్ కుమార్ అన్నారు. గురువారం మండలంలోని వంతడపల గ్రామంలో న్యాయ సేవా సంస్థ తొర్రూర్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మొబైల్ లోక్ అదాలత్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై అనంతరం జడ్జి మాట్లాడుతూ గ్రామాలలో ఎన్నో సంవత్సరాల నుండి పేరుకపోయిన కోర్టు కేసులను ఇలాంటి లోక్ అదాలత్ ద్వారా ఇరు వర్గాల రాజీ ద్వారా కేసులను పరిష్కరించబడుతుందని ఇలాంటి పెండింగ్ కేసులు ఈనెల 28 వరకు పరిష్కరించబడతాయని దీనిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఏపీపీ రేవతి దేవి ఏజీపీ లింగాల శ్రీనివాస్ ఎస్సై సురేష్ బార్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ జి రామకృష్ణ జనరల్ సెక్రెటరీ అశోక్ నాగరాజు కోర్టు కానిస్టేబుల్స్ సత్యనారాయణ తిరుమలేష్ తదితరులు పాల్గొన్నారు.



## సర్పంచులతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యం

## ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

*తొర్రూరు మార్చి 26 ప్రభాత వార్త*

సర్పంచులతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అభిప్రాయపడ్డారు. మండలంలోని పెద్ద మంగ్య తండా సర్పంచ్ జాటోతు రామ్ లాల్ గురువారం పాలకుర్తిలోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో ఎమ్మెల్యే యశస్విరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...గ్రామాల అభివృద్ధి ప్రజా ప్రభుత్వ లక్ష్యమని, సర్పంచులు గ్రామాల్లో మౌలిక సౌకర్యాల కల్పనకు కృషి చేయాలని కోరారు. ప్రభుత్వం అందించే నిధులతోపాటు దాతల సహకారంతో గ్రామాలు , తండాలను అభివృద్ధి చేసుకోవాలని కోరారు. గ్రామ ప్రథమ పౌరులు ప్రజలకు అందుబాటులో ఉండి వారి క్షేత్రస్థాయి సమస్యలు పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ అనుమాండ్ల తిరుపతిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోతు హామ్యా నాయక్, కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# తొర్రూరు వార్త

## గోవులను సంరక్షించుకోవాలి....

*తొర్రూరు మార్చి 26 ప్రభాతవార్త*

ప్రతి ఒక్కరూ గోవులను సంరక్షించు కోవాలని తొర్రూరు మున్సిపల్ చైర్మన్ తూనం శ్రావణ్ కుమార్ అన్నారు గురువారం శ్రీ వేణుగోపాలస్వామి ఆలయ గోశాల కమిటీ ఆధ్వర్యంలో చైర్మన్ ను ఘనంగా



సన్మానించారు ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ గోవుల సంరక్షణ కోసం ప్రతి ఒకరు కృషి చేయాలని గోశాలకు తమ వంతు సహకారం ఉంటుందని తెలిపారు ఈ కార్యక్రమంలో గోశాల అధ్యక్షులు దారం కుమారస్వామి కార్య నిర్వహణ అధ్యక్షులు కర్ర అశోక్ రెడ్డి కార్యదర్శి కోశాధికారి కృష్ణమూర్తి, కోశాధికారి సాంబశివ కల్లూరి నాగేంద్ర చారి భాస్కర్ రెడ్డి లక్ష్మయ్య కిషోర్ దయాకర్ తదితరులు పాల్గొన్నారు

## విద్యుత్ కార్మికులను కన్వర్షన్ చేయాలి

*తొర్రూరు మార్చి 26 ప్రభాతవార్త*

విద్యుత్ సంస్థల్లో పనిచేస్తున్న కార్మికులకు విద్యార్హతలను బట్టి కన్వర్షన్ చేయాలని టీఎస్ ఎన్పీడీసీఎల్ కంపెనీ చైర్మన్ ధరావత్ సికిందర్ డిమాండ్ చేశారు. విద్యుత్ ఆర్టిజన్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో గురువారం డివిజన్ కేంద్రంలోని విద్యుత్ శాఖ కార్యాలయం ఎదుట ఆర్టిజన్, ఆన్ మ్యాన్, స్పాట్ బిల్లర్స్, పీస్ రేట్ కార్మికులు మహా ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సికిందర్ మాట్లాడుతూ ట్రాన్స్కో, జెన్కో, డిస్కంలలో దాదాపు 20 వేల మంది ఆర్టిజన్స్ ఏడేళ్లుగా పని చేస్తున్నారని,



అంతకుముందు ఈ కార్మికులందరూ 20 ఏళ్లు కాంట్రాక్టు పద్ధతిలోనే విద్యుత్ సంస్థల్లో పని చేశారని గుర్తు చేశారు. అన్ మ్యాన్ కార్మికులను రెగ్యులర్ చేయాలని, జీవో నెంబర్ 11 ప్రకారం కనీస వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. కాబట్టి కార్మికుల విద్యార్హతల ఆధారంగా జేఎల్ఎం, జూనియర్ అసిస్టెంట్, సబ్ ఇంజినీర్, ఆఫీస్ సబార్డినేట్ గా కన్వర్షన్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తొర్రూరు డివిజన్ చైర్మన్ పసుపులేటి మధు, కన్వీనర్ బంధారపు శ్రీనివాస్, కో చైర్మన్ పి నాగరాజు, కో కన్వీనర్ రమేష్, జి. హరిప్రసాద్, ప్రకాష్, మంద వీరన్న, శ్రీను, వెంకన్న, ఎల్ల గౌడ్, జ్యోతి, సంధ్య, రవీందర్, రవికాంత్, పుల్లయ్య, హరీష్ పాల్గొన్నారు.

## సీతరాముల వారి పెళ్లికి ముస్తాబైన మందిరాలు

*కామేపల్లి, మార్చి 26 ప్రభాతవార్త:*

లోక కళ్యాణార్థం జరిగే జగదభిరాముడు వివాహాన్ని కామేపల్లి మండలంలో శుక్ర వారం గ్రామ గ్రామాన, వాడవాడల్లో వైభవంగా నిర్వహించేందుకు దేవాల యాలను ఉత్సవ కమిటీలు, గ్రామ పెద్దలు గురువారం ముస్తాబు చేశారు. ప్రత్యేక మండపాలను సిద్ధం చేశారు. మండల కేంద్రమైన కామేపల్లి లోని గురు మందిరం, షిరిడి సాయిబాబా మందిరం, హరిజన, గిరిజన కాలనీలలో సీతారాము ల కమిటీ ఆధ్వర్యంలోను గోపాలపురం క మ్యూనిటీ హాల్ ప్రాంగణంలో హనుమాన్ దేవాలయం, రామకృష్ణాపురంలోని శ్రీ సువర్చల సహిత అభయాంజనేయ స్వామి దేవాలయంలో వివిధ గిరిజన కాలనీలలో అంగరంగ వైభవంగా కళ్యాణాన్ని జరిపేం దుకు ముస్తాబు చేశారు. మహా అన్నదా నం చేసేందుకు సైతం వారు ఏర్పాట్లను పూర్తి చేయడం జరిగింది

## పూడికతీత మట్టితో కుంట పూడ్చివేత..

వరంగల్ సిటి మార్చి 26 ప్రభాతవార్త

వరంగల్ భద్రకాళి చెరువులో తీస్తున్న పూడికతీత మట్టితో అమ్మవారిపేటలోని ఓ కుంటను పూడ్చడానికి అధికారులు నడుం బిగించారు. భద్రకాళి చెరువు రెండో విడత పనులు దాదాపు రూ.16కోట్ల వ్యయంతో ఇటీవల పునః ప్రారంభమైన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా భద్రకాళి చెరువులో పూడిక మట్టిని తీసేందుకు దాదాపు 40 లారీ లతో పనులు చేస్తున్నారు. ఆ పూడిక మట్టిని ప్రభుత్వ భూములలోకి తరలించాలని అధికారులు నిర్ణయించారు. దానిలో భాగంగా కాంట్రాక్ట్ సంస్థ భద్రకాళి చెరువులో పూడిక తీసిన మట్టిని టిప్పర్లలో తరలించి



అమ్మవారి పేటలోని ఓ కుంటను పూడ్చుతోంది. ప్రతిరోజూ దాదాపు 150 టిప్పర్ల మట్టిని కుంట లో పోస్తున్నారు. దీంతో ఆ కుంట కనుమరుగై అందుబాటులోకి వచ్చే అవకాశముంది. కాగా అమ్మవారిపేట గ్రామంలోని సర్వేనెంబర్ 246, 247లోని కుంట భాగంలో ఉన్న దాదాపు 50 ఎకరాల ప్రభుత్వ భూములను కొన్ని దశబ్దాల క్రితం ఆ గ్రామస్తులకు అప్పటి ప్రభుత్వం పట్టాలు ఇచ్చినట్లు తెలుస్తోంది. కొన్నేండ్లు సాగు చేశాక కాలక్రమేణా ఆ భూముల్లో నుంచి కొంతమంది మట్టిని తీసుకెళ్లడంతో కుంట ఏర్పడినట్లు స్థానికులు చెబుతున్నారు. ఈ క్రమంలో ఆ కుంటలో స్థానికులు కొంత కాలంగా చేపల పెంపకం చేస్తున్నట్లు సమాచారం. ప్రస్తుతం ఆ కుంట ను మట్టితో నింపుతుండటంతో ఆ భూమి ఎవరికి చెందుతుందనేది వేచి చూడాల్సిందే. కాగా గతేడాది కురిసిన భారీ వర్షాలకు ఆ కుంటకు ఎగువ ప్రాంతంలోని దామెర చెరువు నీరు ఆ కుంటలోకి చేరి కుంట పూర్తి గా నిండిదని చెపుతున్నారు.

## విధి నిర్వహణలో అంకితభావంఘన సన్మానం.

### పంచాయతీ కార్యదర్శులకు సన్మానం.

గీసుగొండ ప్రభాతవార్త.

గీసుగొండ మండల పరిషత్ కార్యాలయంలో విధులు నిర్వర్తించి, డిప్యుటేషన్‌పై వివిధ మండలాలకు వెళ్లిన పంచాయతీ కార్యదర్శులను గీసుకొండ మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ వెన్న.కృష్ణవేణి మాట్లాడుతూ మండల అభివృద్ధిలో పంచాయతీ కార్యదర్శుల పాత్ర కీలకమని, వారు అందించిన సేవలు మరువలేనివని కొనియాడారు. తహసీల్దార్ ఎం.డి.



రియాజుద్దీన్ మాట్లాడుతూ, క్షేత్రస్థాయిలో ప్రజలకు ప్రభుత్వ ఫలాలను చేరవేయడంలో కార్యదర్శులు నిరంతరం శ్రమించారని పేర్కొన్నారు. ఎంపీఓ పాక శ్రీనివాస్ మాట్లాడుతూ, విధి నిర్వహణలో వారు చూపిన అంకితభావం తోటి ఉద్యోగులకు స్ఫూర్తిదాయకమని, భవిష్యత్తులో వారు వెళ్లే చోట కూడా ఇలాగే ఉత్తమ సేవలు అందించాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో సూపర్ డెంట్ కమలాకర్, ఎపిఒ చంద్ర కాంత్, మండల పరిషత్ సిబ్బంది షాజహాన్, రవీందర్ రెడ్డి,, ఇతర పంచాయతీ కార్యదర్శులు, కంప్యూటర్ ఆపరేటర్లు పాల్గొన్నారు.

## లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి.

### ఎస్ఐ తిరుపతి.

బయ్యారం, ప్రభాత వార్త,

మార్చి 26. ఈ నెల 28న జరగనున్న లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని ఎస్ఐ తిరుపతి తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ బయ్యారం మండల పరిధిలో పెండింగ్‌లో ఉన్న కేసుల పరిష్కారానికి ఒక మంచి అవకాశం లభించిందని, ఈ నెల 28వ తేదీన నిర్వహించనున్న లోక్ అదాలత్ కార్యక్రమంలో భాగంగా రాజీ పడదగ్గ కేసులను త్వరితగతిన పరిష్కరించుకోవాలని ఎస్ఐ తిరుపతి కోరారు. కోర్టుల చుట్టూ తిరిగే శ్రమ తగ్గించుకోవడానికి లోక్ అదాలత్ ఉత్తమ మార్గమని ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న సమస్యలకు ఈ వేదిక ద్వారా తక్షణ పరిష్కారం లభిస్తుందన్నారు. కేసుల భారం నుండి విముక్తి పొంది ప్రశాంతమైన జీవితాన్ని గడపాలని వారు కోరారు.

## మరియపురం "ఆదర్శ గ్రామ పంచాయతీ" క్షేత్ర పర్యటన .

### "కాకతీయ కళాశాల రాజనీతి శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో"

గీసుగొండ ప్రభాతవార్త .

గీసుగొండ మండలం లోని"మరియపురం " ఆదర్శ గ్రామపంచాయతీ ని కాకతీయ కళాశాల పొలిటికల్ సైన్స్ విభాగము విద్యార్థు లు సందర్శించారు..గ్రామపంచాయతీ సర్పంచ్ అర్పిత తిరుమల రెడ్డి , విద్యార్థులతో మాట్లాడుతూ మా గ్రామము ఉత్తమ గ్రామ పంచాయతీగా




ఎదగడానికి ప్రజలు ఎంతో కృషి చేశారని జాతీయ స్థాయిలో నిర్మల్ గ్రామ పురస్కార్ తో సహా, పచ్చదనంపరిశుభ్రత, ప్లాస్టిక్ రహిత వాతావర్నణ, మంచినీటి సౌకర్యం, మొదలగు అంశాలలో జిల్లా స్థాయి, రాష్ట్ర స్థాయి, జాతీయ స్థాయి అవార్డులు సాధించామని అన్నారు. గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యుడు దిలీప్ మాట్లాడుతూ ప్రస్తుత "లక్ష్యం" మా గ్రామం"ప్రపంచ స్థాయి" " గ్లోబల్ విలేజ్ " ( ప్రపంచ గ్రామం ") గా ఉన్నతిని సాధించడమే. మా గ్రామఅభివృద్ధికి ప్రపంచ స్థాయిలో స్థిరపడ్డ విద్యావంతులతో కలిసి పనిచేస్తున్నామని అన్నారు. ఉపసర్పంచ్ బిట్ల శివ ప్రసాద్, వార్డు సభ్యుడు దశరథ్ ప్రజల సహకారం తో గ్రామ అభివృద్ధి కొరకు ఎంతైనా కృషి చేస్తామన్నారు. రాజనీతి శాస్త్ర విభాగ అధిపతి డా:. బి. కవిత మాట్లాడుతూ ప్రజాస్వామ్య వికేంద్రీకరణ లో భాగంగా గ్రామపంచాయతీ, గ్రామ సభ, సర్పంచ్ పదవి చాలా కీలకమైనవి అని విద్యార్థులు ప్రజా పాలనలో అవగాహన కలిగి ఉండాలి అన్నారు.,ప్రొఫెసర్ శ్రీదేవి , రవికుమార్, రాజేందర్ గ్రామపంచాయతీ పనితీరును అభినందించారు. విద్యార్థులు గ్రామ ప్రజలతో గ్రామం గురుంచి, అభి వృద్ధి పథకాల అమలు గురించి సర్వే నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వీరితో పాటు గ్రామ ప్రజలు ఇతరులు పాల్గొన్నారు.




## మొక్కజొన్న పంటకు బోనస్ అందించాలి

గంగారం మార్చి 26,ప్రభాతవార్త

తెలంగాణ వ్యాప్తంగా లక్షలాది ఎకరాలలో రైతాంగం సాగు చేస్తున్న మొక్కజొన్న పంటకి బోనస్ ఇవ్వాలని అఖిలభారత ఐక్య రైతు సంఘం మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు పునెం ప్రభాకర్ అన్నారు, గురువారం గంగారం తహసీల్దార్ కార్యాలయం లో ఆర్ ఐ, శ్రీనివాసు కు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ రాష్ట్రంలో రైతాంగం పండించిన అన్ని రకాల పంటలకు బోనస్ ఇస్తానని రాష్ట్ర ముఖ్యమంత్రి



ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలని అందులో భాగంగా మొక్కజొన్న రైతులకు క్వింటాల్ కు 500 బోనస్ వెంటనే అందించాలని అన్నారు. మార్కెట్ ద్వారా కొనుగోలు జరిపి క్వింటాకి, 24 వందలు ధర అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రైవేటు కొనుగోలుదారులు కింటాకు 1600 మాత్రమే చెల్లించుకొనడం వల్ల రైతులు పెద్ద ఎత్తున నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విదేశాల నుండి మొక్కజొన్నలు దిగుమతి చేసుకోవడానికి భారత ప్రభుత్వం ఎలాంటి టాక్స్ లేకుండా అనుమతినివ్వడం సరికాదని దానిని వెంటనే ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతాంగానికి ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో అఖిల భారత మహబూబాబాద్ డివిజన్ ప్రధాన కార్యదర్శి ఈక బిక్షం పిడిఎస్యు జిల్లా నాయకులు లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక డంపుల పై స్పందించని అధికారులు

### కాంగ్రెస్ నాయకుల కనుసన్నల్లో అక్రమ నిల్వలు

### అధికారుల అండదండలతో ఆకాశాన్నంటుతున్న ధరలు

### సామాన్యుడి సొంతింటి కల భారంగా మారుతున్న వైనం.

వర్ధన్నపేట/మార్చి 26 ప్రభాత వార్త

వర్ధన్నపేట నియోజకవర్గంలో నిన్నటి వరకు ఆకేరు వాగుపై లేనిపోని విమర్శలు చేసిన నాయకులే, నేడు గోదావరి ఇసుకను కుప్పలు కుప్పలుగా పోస్తూ అక్రమ వ్యాపారానికి తెరలేపారు. అధికార పార్టీకి చెందిన ముఖ్య నేతల కనుసన్నల్లోనే ఈ దందా సాగుతుండటంతో, అడ్డుకోవాల్సిన యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోంది.

అధికారుల అండదండలతో గోదావరి ఇసుకను కట్ర్యాల శివారు ప్రాంతాలల్లో నిల్వ చేసి విక్రయాలు చేస్తున్నారు. పర్మిషన్లు లేకున్నా పోలీస్, రెవెన్యూ, మైనింగ్ శాఖల అధికారులు ఈ అక్రమ నిల్వలను చూసీచూడనట్లు వదిలేస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అధికార పార్టీ నేతల నుంచి అందుతున్న అమ్యామ్యాల వల్లే అధికారులు మౌనం వహిస్తున్నారని స్థానికులు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. ఫిర్యాదులు చేసినా క్షేత్రస్థాయిలో చర్యలు శూన్యమని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**రెట్టింపైన ఇసుక ధరలు**

గతంలో స్థానిక ఇసుక సుమారు 3,000 రూపాయలకు లభించేది. కానీ నేడు పరిస్థితి తలకిందులైంది. అక్రమ రవాణాదారుల దెబ్బకు

3 టన్నుల ఇసుక ధర నేడు 6,000 రూపాయలు దాటుతోంది.

సామాన్యులు, మధ్యతరగతి ప్రజలు ఇసుక కొనలేక నిర్మాణ పనులను నిలిపివేస్తున్నారు.

ఇందిరమ్మ ఇళ్లకు తప్పని తిప్పలు

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలకు ఈ ఇసుక కొరత పెనుశాపంగా మారింది. సొంత స్థలాల్లో ఇళ్లు నిర్మించుకోవాలనుకునే నిరుపేదలకు ఇసుక దొరకకపోవడం, ఒకవేళ దొరికినా ధరలు భారంగా ఉండటంతో నిర్మాణాలు పునాది ,గోడ దశలోనే ఆగిపోతున్నాయి. అధికార పార్టీ నేతలేమో డంపులు పెట్టి సొమ్ము చేసుకుంటుంటే, లబ్ధిదారులు మాత్రం ఇసుక కోసం అగచాట్లు పడుతున్నారు.

అధికార పార్టీ నేతల అక్రమ డంపులపై తక్షణమే విచారణ జరిపించి నిబంధనలకు విరుద్ధంగా ఇసుకను నిల్వ చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు, సామాన్యులకు అందుబాటు ధరలో ఇసుక దొరికేలా చూడాలని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు వేడుకుంటున్నారు.



# ఏక పత్నివ్రతుడు శ్రీరాముడు

**-శ్రీ విష్ణువు 7వ అవతారమే శ్రీరామ అవతారం**

**-నేడు ఘనంగా శ్రీరామనవమి కళ్యాణం వేడుకలు**



**మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:**


శ్రీ విష్ణువు ఏడవ అవతారంగా శ్రీరామ అవతారంలో ఏక పత్నివ్రతునిగా విరాజిల్లాడు. నాటి త్రేతాయుగంలో దశరథుడు, కౌసల్య దంపతులకు అయోధ్యలో శ్రీరాముడు జన్మించిన చైత్ర శుద్ధ నవమి రోజు నుండే సీతారాముల కళ్యాణం నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. శ్రీరాముడు పద్నాలుగా సంవత్సరాలు అరణ్యవాసం చేసిన తర్వాత సీతాసమేతంగా అయోధ్యలో పట్టాభిషక్తుడైయ్యాడు. అలనాటి కాలంలో ఆదర్శపురుషునిగా వెలుగొంది సత్యవాక్ పరిపాలన చేసిన శ్రీరాముని జన్మదినాన్ని జరుపుకోవడం వలన శాంతి, ధర్మమార్గంలో నడిచే స్ఫూర్తి కలుగుతుందని భక్తుల ప్రగాఢ విశ్వాసం. హిందువుల ప్రధాన పర్వదినం అయిన శ్రీరాముని కళ్యాణంలో ముఖ్యంగా భక్తులు ఉపవాసం ఉండి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తూ రామాయణాన్ని పఠిస్తారు. కళ్యాణ పూజలో బెల్లం పానకం, వడపప్పును రామునికి నైవేద్యంగా అందిస్తారు. తెలంగాణలో ప్రసిద్ధి చెందిన భద్రాచలంలో శ్రీరాముల వారి కళ్యాణం నేడు అంత్యంత వైభవోపేతంగా నిర్వహించనున్నారు.

**-మానుకోటలో ఘనంగా ఏర్పాట్లు:**

శ్రీరామ నవమిని పురస్కరించుకొని జిల్లా కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో రాముని కళ్యాణం సందర్భంగా ఏర్పాట్లను ఘనంగా చేశారు. జిల్లా కేంద్రంలోని రామాలయాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించి ఆలయ పరిసరాల్లో కళ్యాణానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఆటంకాలు కలుగకుండా ఏర్పాట్లు పూర్తి చేశారు. జిల్లా కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో శ్రీరాముని కళ్యాణం సందర్భంగా నూతన వదూవరులు పీటల మీద కూర్చొని అర్చకుల వేద మంత్రాల నడుమ కళ్యాణాన్ని నిర్వహిస్తారు. అనంతరం ఉత్సవ విగ్రహాలను వాహనాల్లో గ్రామ పురవీదుల గుండా వైభవోపేతంగా ఊరేగిస్తారు.

# బాధితుని నమ్మకము వమ్ము కాకూడదు

**పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్**



**సంగెం ప్రభాతవార్త**

బాధితుని నమ్మకము, వమ్ముకాకుండా సత్వరమే బాధితులకు న్యాయం అందించాలని వరంగల్ పోలీస్ కమీషనర్, సన్ ప్రతి, సింగ్ అన్నారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని సంగెం మండల, పోలీస్ స్టేషన్‌ను, గురువారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఈస్ట్‌జోన్ డిసిపి అంకిత్ కుమార్, సి.పి. రాంగోపాల్, ఎస్.ఐ వంశీ కృష్ణాలు పుష్పా గుచ్చాలతో కమిషనర్‌కు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం కమిషనర్ స్టేషన్ ఆవరణ చుట్టూ పరి పరిసరాలను పరిశీలించారు. తమకు చిరకాల గుర్తింపుగా ఉండే, మామిడి పండ్ల మొక్కను, నాటి తన పోలీస్ సిబ్బందితో ఆనందాన్ని పంచుకున్నారు. స్టేషన్‌లో పెట్రోలింగ్ సిబ్బంది పనితీరు, రికార్డుల నిర్వహణతో పాటు పెండింగ్ కేసులు వంటి పలు అంశాల రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు. స్టేషన్ పరిధిలోని గల గ్రామాల్లోని జనజీవన విదానాన్ని స్థానికంగా జరుగుతన్న నేరాలు, రౌడీషీటర్లు, అనుమానితుల కదలికలపై, ఆరా తీశారు. ఆయా గ్రామాల వారిగా, నేరాల చిట్టాలను ఎస్.ఐ. వంశీ కృష్ణ కమిషనర్‌కు సంక్షిప్తంగా వివరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మట్లాడుతూ. .స్టేషన్‌కు వచ్చే బాధితుని పట్ల గౌరవంగా నడుచుకోవాలని వారు ఇచ్చే ఫిర్యాదులను గౌరవంగా స్వీయభావంతో స్వీకరించాలని సూచించారు. నేరస్థుల పట్ల కఠిన వైఖరి అవలంభిస్తూ బాధితుడు ఇచ్చే ఫిర్యాదులపై తక్షణమే స్పందించి విధి నిర్వహణలో పారదర్శకంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమములో ఈస్ట్ జోన్ డిసిపి అంకిత్ కుమార్, పర్వతగిరి. సి.పి. రాజ గోపాల్, ఎస్.ఐ. వంశీకృష్ణా, ఏ, ఎస్.పి. స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# కాటారంలో భారీ ఉచిత మెగా వైద్య శిబిరం

**150 మందికి పైగా వైద్య పరీక్షలు**



**కాటారం, మార్చి 26, ప్రభాతవార్త**

ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల పాలనలో భాగంగా, కాటారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం భారీ ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో సుమారు 150 మందికి పైగా రోగులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా స్థానిక వైద్యాధికారిణి డాక్టర్ ఎం. మోనిక మాట్లాడుతూ.. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని అన్ని రకాల స్పెషలిస్ట్ వైద్యులతో ఈ శిబిరం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గైనకాలజిస్ట్ డాక్టర్ సంధ్య స్త్రీలకు సంబంధించిన వ్యాధులపై పరీక్షలు నిర్వహించి అవగాహన కల్పించగా, దంత వైద్యులు డాక్టర్ శ్రీనాథ్, ఆర్థోపెడిక్ డాక్టర్ భరత్, జనరల్ మెడిసిన్ డాక్టర్ శ్రేయ, ఆప్తాల్మిక్ డాక్టర్ సుష్మ తమ విభాగాల్లో రోగులకు పరీక్షలు చేసి తగు సూచనలు చేశారు.శిబిరంలో భాగంగా రక్త పరీక్షలు, కంటి పరీక్షలు, ఎక్స్‌రేలు తీసి రోగులకు ఉచితంగా మందులు అందజేశారు. ముఖ్యంగా మహిళలు, పిల్లలు, వృద్ధులు ఈ అవకాశాన్ని పెద్ద సంఖ్యలో వినియోగించుకున్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్లు సరళ, పద్మావతి, స్టాఫ్ నర్స్ కృపావరం, ఫార్మసిస్ట్ రష్యా, ల్యాబ్ టెక్నీషియన్లు, ఆశా కార్యకర్తలు రాజేశ్వరి, పద్మ, రుక్సానా మరియు ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## మార్చి 29న 6వ తరగతి ప్రవేశపరీక్ష

**బయ్యారం,మార్చి26,ప్రభాతవార్త:**



బయ్యారం మండలపరిధిలోని నామలపాడు ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్లో 6వ తరగతిలో ప్రవేశ పరీక్ష మార్చి 29న ఆదివారం జరుగుతుందని ప్రిన్సిపల్ అశోక్‌కుమార్ గురువారం తెలిపారు. ఈ ప్రవేశ పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు హాల్‌టికెట్స్‌ను వెబ్‌సైట్‌లో పొందవచ్చని తెలిపారు. పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు వెబ్‌సైట్‌లో హాల్‌టికెట్స్ ముందుగానే ప్రింట్ తీసుకొని పరీక్ష కేంద్రాలకు హాజరవాలని విద్యార్థులకు సూచించారు.

## మార్చి 29న ఏకలవ్య ప్రవేశపరీక్ష

**మహబూబాబాద్ టౌన్,మార్చి26,ప్రభాతవార్త:**



మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలపరిధిలోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్లో 6వ తరగతిలో ప్రవేశ పరీక్ష మార్చి 29న ఆదివారం జరుగుతుందని ప్రిన్సిపల్ రమేష్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ప్రవేశ పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు హాల్‌టికెట్స్‌ను వెబ్‌సైట్‌లో పొందవచ్చని, హాల్‌టికెట్‌ను ప్రింట్ తీసుకొని పరీక్ష కేంద్రానికి హాజరు కావాలని విద్యార్థులకు ప్రిన్సిపల్ రమేష్‌కుమార్ సూచించారు.

## మహిళా ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థినికి బెల్‌లో ఉద్యోగం

**ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 26 ప్రభాతవార్త :**



సిద్దిపేట జిల్లా, ధోలమిట్ట మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన కొడం రేణుక ప్రతిభతో మరోసారి తన సత్తా చాటింది. కాకతీయ యూనివర్సిటీ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగంలో 2021-25 విద్యా సంవత్సరానికి బి.టెక్ పూర్తి చేసిన రేణుక భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ (బెల్)లో ప్రొబేషనరీ ఇంజనీర్‌గా ఉద్యోగం సాధించింది. తండ్రి వ్యవసాయ కూలీ, తల్లి కుట్టు యంత్రంతో కుటుంబాన్ని పోషిస్తుంటారు. సాధారణ కుటుంబంలో జన్మించిన రేణుక ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటూ చదువులో ప్రతిభ కనబరిచింది. కుటుంబ పరిస్థితులను గమనించి ఏదైనా మంచి ఉద్యోగం సాధించాలనే సంకల్పంతో కష్టపడి చదివింది. మొదటి ప్రయత్నంలో బెల్ సంస్థ నిర్వహించిన పరీక్షల్లో ఇంటర్వ్యూ వరకు వెళ్లినప్పటికీ ఉద్యోగం సాధించలేకపోయింది. అయినప్పటికీ వెనుకడుగు వేయకుండా రెండో ప్రయత్నంలో అన్ని దశలను విజయవంతంగా పూర్తి చేసి ప్రొబేషనరీ ఇంజనీర్‌గా ఎంపికైంది. ఈ ఉద్యోగంతో నెలకు సుమారు రూ.40వేల నుండి రూ.1లక్ష వరకు వేతనం పొందనుంది. అంతే కాకుండా జాతీయ స్థాయి పరీక్షలైన గేట్-2025, గేట్-2026లో కూడా అర్హత సాధించడం ఆమె ప్రతిభకు నిదర్శనం. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. బిక్షాలు, అకడమిక్ కోఆర్డినేటర్లు వేణుగోపాల్ రెడ్డి, అర్చన, అధ్యాపకులు స్వప్న, వాణిశ్రీ, వైష్ణవి, దీప్తిలు రేణుకను అభినందించారు.

## కేయూ సైన్స్‌విభాగంలో పీహెచ్‌డీ ప్రవేశాలకోసం నోటిఫికేషన్ విడుదల

**ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 26 ప్రభాతవార్త :**

కాకతీయ యూనివర్శిటీలోని సైన్స్ విభాగంలో పీహెచ్‌డీలో ప్రవేశాలకోసం నోటిఫికేషన్ విడుదల చేసినట్లు ఫ్యాకల్టీ ఆఫ్ సైన్సెస్ డీన్ ప్రొ.జి.హన్మంతు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా ఖాళీల వివరాలు వెల్లడించారు. బయోకెమిస్ట్రీలో -3, బయెటెక్నాలజీలో-4, బాటని -4, కెమిస్ట్రీ-4, కంప్యూటర్‌సైన్స్-5, జియాలజీ-1, మ్యాథమెటిక్స్ -9, మైక్రోబయాలజి-6, ఫిజిక్స్-6, జువాలజీ-13 ఖాళీలు ఉన్నాయని తెలిపారు. కాగా, దరఖాస్తులకు చివరి తేదీ ఏప్రిల్ 10వ తేదీ అని, మరిన్ని వివరాలకు వెబ్‌సైట్‌ను చూడాలని పేర్కొన్నారు.

# విద్యార్థులు పాఠశాల స్థాయి నుండే విజ్ఞానాన్ని పెంచుకోవాలి

## -జిల్లా కలెక్టర్ సత్యశారద

చెన్నారావుపేట, మార్చి 26, ప్రభాతవార్త

విద్యార్థులు పాఠశాల స్థాయి నుండే విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని జిల్లా కలెక్టర్ సత్యశారద అన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మండలంలోని ఉప్పరపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలను గురువారం సందర్శించారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన పఠనాలయం గదని ప్రారంభించారు.





ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులకు ఈ రీడింగ్ రూమ్‌లు ఎంతగానో దోహద పడుతాయన్నారు. వరితో పాటు నిరుద్యోగులకు సామాన్య ప్రజలకు వార్త పత్రికలు, పోటీ పరీక్షల మెటీరియల్ అందుబాటులో ఉంటుందన్నారు. ప్రతిభను చాటుకునేందుకు ఇవి ఉపయోగపడుతాయన్నారు. అలాగే ప్రభుత్వ పథకాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రజల కోసం గ్రామ పంచాయతీలు, కమ్యూనిటీ హాల్స్, పాఠశాలల్లో రీడింగ్ రూమ్స్ ఉంటాయన్నారు. కాగా ఉప్పరపల్లి ఉన్న పాఠశాల వివిధ రంగాల్లో ముందుండటం పట్ల సంతోషం వ్యక్తం చేసి హెచ్ఎం ఉపాధ్యాయుల కృషిని అభినందించారు. క్రాఫ్ట్ టీచర్ ఇందిర రూపొందించిన వివిధ రకాల వస్తులను పరిశీలించి అభినందించారు. గ్రామ సర్పంచ్ చిలపాక అనిత, మొగిళి అధ్యక్షత వహించగా పాఠశాల హెచ్ఎం జయ సమన్వయ కర్తగా వ్యవహరించారు. ఇందులో అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి, నర్సంపేట మార్కెట్ కమిటి చైర్మన్ పాలాయి శ్రీనివాస్, గ్రంథాలయ కార్యదర్శి అలువేలు, డీఎంఅండ్‌హెచ్‌వో సాంబశివరావు, మండల స్పెషల్ ఆఫీసర్ డా. బాలకృష్ణ, తహసీల్దార్ అబీద్‌అలీ, ఇంచార్జి ఎంపిడివో ఆయాష పర్వీన్, ఎంఈవో పాపమ్మ, ఉపసర్పంచ్ అన్వేష్ తదితరులు పాల్గొన్నారు.

**-ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సందర్శన....**

కాగా జిల్లా కలెక్టర్ చెన్నారావుపేటలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించారు. రికార్డులు రిజిస్టర్లు పరిశీలించారు. ఆసుపత్రి నిర్వహణ ఎలా చేస్తున్నారు. ఆరోగ్య కార్యక్రమాల అమలు తీరుపై ఆరా తీశారు. అలాగే ఆసుపత్రిలోని ఔషధ నిల్వలు, రోగులకు సంబంధించిన ఇతర వివరాలను పరిశీలించారు. వేసవి కాలం వచ్చినందున వడదెబ్బ నివారణపై



ప్రజలకు సలహాలు సూచనలు ఇవ్వాలని ఆదేశించారు. అలాగే సిబ్బంది పనితీరు మెరుగువరుచుకొని పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు. వైద్య సేవలకు ఎలాంటి ఆటంకం లేకుండా చూడాలని వారిని హెచ్చరించారు. ఇందులో జిల్లా వైద్యాధికారి డా. సాంబశివరావు, స్థానిక వైద్యాధికారి డా. సరోజ, సీహెచ్‌వో భద్రయ్య, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# "సర్" పై అవగాహన సదస్సు



కొడకండ్ల, మార్చి 26 ప్రభాతవార్త :

కొడకండ్ల మండలకేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ వెంకటేష్ ఆధ్వర్యంలో గురువారం ఏప్రిల్ 1 నుండి మండలంలో ప్రారంభం కానున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌పై మండలంలోని బీఎల్వోలకు మాస్టర్ ట్రైనర్ అందె సుధాకర్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొడకండ్ల మండలంలోని అన్ని గ్రామాల్లో బూత్ లెవెల్ ఆఫీసర్లు ఇంటింటికి తిరిగి ఓట్ల ప్రక్షాళన కార్యక్రమం చేపట్టాల్సి ఉంటుందని సూచించారు. ఎన్యుమరేషన్ ఫాంలో ఓటరుకు సంబంధించిన వివరాలను ఏ విధంగా సేకరించాలో తెలిపారు. ప్రభుత్వం ప్రతిపాదించిన డాక్యుమెంట్లలో ఏదోఒకటి ఖచ్చితంగా తీసుకోవాలని బీఎల్వోలకు ఆయన వివరించారు. అదేవిధంగా వారి అనుమానాలు నివృత్తి చేశారు.

# ధర్మకంచ జడ్పీహెచ్ఎస్ లైబ్రరీకి బీరువా వితరణ



జనగామ టౌన్, మార్చి 26 ప్రభాతవార్త :

జనగామ జిల్లాకేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ ధర్మకంచలో చదువుకున్న టెన్త్ 1999-2000 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు గురువారం పాఠశాలలోని లైబ్రరీకి బీరువాను అందజేశారు. ఈ సందర్భంగా హెచ్ఎం కనకయ్య మాట్లాడుతూ చదువుకున్న పాఠశాలకు లైబ్రరీ బీరువా అందజేయడం హర్షణీయమన్నారు. తోటి విద్యార్థులకు స్ఫూర్తిగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కనకయ్య, ఉపాధ్యాయులు భూపతి, అనిత, శ్రీనివాస్, లక్ష్మీ, చంద్రకళ, ఉమాదేవి, శేషుకుమార్, లింగం, విజయ్, నిర్మల, లలిత, ఆంజనేయులు, పూర్వ విద్యార్థులు గాదరి సుధాకర్, నల్లా రవీందర్, యామసాని గోపి, చింతకింది విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# తీయని పలకరింపు"తో మానవతా సందేశం

## శ్రీ సరస్వతి పాఠశాల విద్యార్థుల ఆదర్శ ఫీల్డ్ ట్రిప్

నకిరేకల్, ప్రభాతవార్త .మార్చి 26:

నకిరేకల్ పట్టణంలోని శ్రీ సరస్వతి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ తొమ్మిదో తరగతి విద్యార్థులు తమ తెలుగు పాఠ్యాంశంలో ఉన్న ఇల్లిందల సరస్వతి దేవి "తీయని పలకరింపు" పాఠ్యాన్ని ఆచరణలో అనుభవిస్తూ ఒక ప్రత్యేక ఫీల్డ్ ట్రిప్ నిర్వహించారు౹ ఈ పాఠ్యాంశంలో వృద్ధుడు గంగాధర్ రావు కుటుంబ ఆదరణ లేక వృద్ధాశ్రమాన్ని ఆశ్రయించాల్సిన పరిస్థితి వివరించబడుతుంది౹ ఈ నేపథ్యాన్ని గ్రహించిన విద్యార్థులు వృద్ధులను వృద్ధాశ్రమాలకు




పంపకుండా, వారిని ప్రేమతో ఆదరించాల్సిన అవసరాన్ని తెలుసుకున్నారు౹ ఈ సందేశాన్ని ఆచరణలో చూపిస్తూ విద్యార్థులు నకిరేకల్ పట్టణంలోని తాటికల్ లయన్స్ ట్రస్ట్ వృద్ధాశ్రమాన్ని సందర్శించారు౹ ఈ సందర్భంగా సరస్వతి పాఠశాల వారి సహకారంతో నకిరేకల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వృద్ధులకు బ్రెడ్, పండ్లు పంపిణీ చేసి, వారిని "అమ్మమ్మ", "తాతయ్య" అని ఆప్యాయంగా పలకరించారు౹ విద్యార్థుల ప్రేమాభిమానాలకు ఆకర్షితులైన వృద్ధులు వారిని తమ మనవళ్లు, మనవరాళ్లుగా భావించి ఆశీర్వదించారు౹ ఈ ఫీల్డ్ ట్రిప్ విద్యార్థుల్లో మానవతా విలువలను పెంపొందించడంలో పాఠ్యాంశాన్ని జీవనంతో అనుసంధానం చేయడంలో కీలకపాత్ర పోషించింది ఈ కార్యక్రమం పాఠశాల కరస్పాండెంట్ మారుపాక నర్సయ్య ఆధ్వర్యంలో జరిగింది౹ తెలుగు ఉపాధ్యాయుడు తండు అనిల్ కుమార్ , ఏవో సురేష్ సహకారంతో కార్యక్రమం విజయవంతమైంది౹ ఈ కార్యక్రమంలో నకిరేకల్ లయన్స్ క్లబ్ అధ్యక్షుడు రేపాల సతీష్ పాల్గొన్నారు

# ఏసీపీ తీరుపై మానవహక్కుల కమీషన్‌కు ఫిర్యాదు

చెన్నారావుపేట, మార్చి 26, ప్రభాతవార్త



నర్సంపేట ఏసీపీ తీరుపై మండలంలోని జల్లి గ్రామానికి చెందిన ముదిరాజ్ సంఘం జిల్లా యూత్ అధ్యక్షుల కాట కుమారస్వామి మానవ హక్కుల కమీషన్‌ను ఆశ్రయించారు. గ్రామంలో జరిగిన ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు విషయంలో పోలీసు అధికారులు వ్యవహరించిన పలు అనుమానాలకు తావిస్తుందని అతను మానవ హక్కుల కమీషన్‌కు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. పోలీస్‌స్టేషన్ వద్ద జరిగిన ఆందోళనలో జల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపిపి పాల్గొన్నట్లు పత్రికల్లో కాని ఎల్రక్టానిక్ మీడియాలో కాని ఎక్కడ కనిపించలేదన్నారు. అలాంటిది పోలీసు అధికారులు అశోక్‌పై ఏ వన్ వ్యక్తిగా నమోదు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. దీనిపై పోలీస్‌స్టేషన్ పరిధిలో ఉన్నటువంటి సీసీ పొటేజిలను పరిశీలించాలన్నారు. నిస్పక్షపాతంగా వ్యవహరించాల్సిన పోలీసులు ఇలా అధికార పార్టీ వారికి అండగా ఉండటం మంచిది కాదన్నారు. వాస్తవ విషయాలు తెలుసుకోకుండానే పోలీసు యంత్రాంగం నిబంధనలు ఉల్లంఘిస్తుందన్నారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ చేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నాడు.

# ఇచ్చిన హామీలను పూర్తి చేయడంలో కాంగ్రెస్ విఫలం

నార్కెట్ పల్లి ప్రభాతవార్త మార్చి 26

ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలు, హామీలు అంటూ ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ ఇప్పటివరకు ఇచ్చిన హామీలను పూర్తి చేయలేకపోయిందని నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య అన్నారు. గురువారం నార్కెట్పల్లి పట్టణ కేంద్రంలోని ఆయన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రస్తుత బడ్జెట్ సమావేశాలు గత సంవత్సరం లాగానే ఉన్నాయని ఎటువంటి మార్పులు చేర్పులు లేవని, కేవలం అంకెల గారడీ గానే మారిందని అన్నారు. రైతులను రాజులుగా చేస్తామని ప్రగల్భాలు పలికిన ముఖ్యమంత్రి ప్రస్తుత బడ్జెట్లో నల్లగొండ జిల్లాకు, తెలంగాణ రాష్ట్రానికి సంబంధించినటువంటి ఇరిగేషన్ ప్రాజెక్టులకు ఎక్కువగా కేటాయింపులు చేయకపోవడం దురదృష్టకరమని అన్నారు. ఇరిగేషన్ శాఖ మంత్రి



నల్లగొండ జిల్లా వాసి అయినప్పటికీ నల్లగొండ జిల్లాకు నిధులు కేటాయించలేదని, బ్రాహ్మణ వెల్లంల, ఐటిపాముల దిండి శ్రీశైలం సొరంగం వంటి పనులు ఎక్కడికక్కడే నిలిచిపోయాయని దీనివల్ల సాగునీరు, త్రాగునీరు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కెసిఆర్ హయాంలో ప్రారంభించిన టువంటి ఇరిగేషన్ ప్రాజెక్టులకు నిధులు కేటాయించారు కానీ ప్రస్తుత బడ్జెట్లో ఎటువంటి నిధులు కేటాయించకపోవడంతో ఎక్కడి పనులు అక్కడే నిలిచిపోతాయని ఆయన అన్నారు. ఎన్నికల సమయంలో మహిళలకు అభయహస్తం రైతులకు రుణమాఫీ, రైతు భరోసా, పెన్షన్లు, పేదవారికి పింఛన్లు, సన్న బియ్యం కి బోనస్, ధాన్యానికి మద్దతు ధర ఇస్తామని వాగ్దానాలు ఇచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వానికి రాబోయే ఎన్నికలలో ప్రజలు బుద్ధి చెప్తారని అన్నారు. కెసిఆర్ పాలనలోనే సుభిక్షంగా ఉన్నామని భావన ప్రజలకు కలిగిందని, వచ్చే ఎన్నికల్లో ప్రజలు తప్పక బుద్ధి చెప్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రస్తుతం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో నిధుల కేటాయింపులు కేవలం మసిపూసి మారేడు కాయ చేసినటువంటి భావనను కల్పిస్తున్నాయని, ప్రజలు వీటన్నిటిని గమనిస్తున్నారు, ఇప్పటికైనా ముఖ్యమంత్రి ప్రజాపాలనపై దృష్టి సారించాలి కానీ అంకెల గారడీ మానుకుని ప్రజా అభివృద్ధిపై దృష్టి పెడితే బాగుంటుందని అన్నారు. ఈ సమావేశంలో మండల పార్టీ అధ్యక్షుడు బైరెడ్డి కరుణాకర్ రెడ్డి , కొండూరు శంకర్, దోసపాటి విష్ణుమూర్తి, వాజిద్ అలీ, కర్నాటి ఉపేందర్, తరాల బలరాం, వెంకటేశ్వర్లు, నరసింహ, సురేందర్ రెడ్డి, బలరాం, సైదులు, ఆంజనేయులు, సాయి, చిక్కుల యాదగిరి పాల్గొన్నారు.